ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల
ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ
పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో
ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM ఖమ్మం : fb.com/vaartha Digital

Published from Khammam, Hyderabad, Vijayawada, Visakhapatnam, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Nellore, Nalgonda, Tadepalligudem, Srikakulam

16-5-2025 శుక్రవారం సంపుటి: 31 సంచిక: 104 పేజీలు: 8+16 వెల: 6.50

గాలి జనార్దన్‌రెడ్డికి మళ్లీ చుక్కెదురు 3
భయంతోనే కులగణనకు మోడీ సై: రాహుల్ గాంధీ 5

బిల్లుల ఆమోదంలో గవర్నర్లకు గడువుపై సుప్రీం తీర్పును ప్రశ్నించిన రాష్ట్రపతి ముర్ము

రాజ్యాంగంలోని 142 అధికరణం కింద సంపూర్ణాధికారం ఎవరిది?

కొత్త సిజెఐ జస్టిస్ గవాయ్ త్వరలోనే దీనిపై రాజ్యాంగ ధర్మాసనం ఏర్పాటు చేసే అవకాశం

# ఎవరు సుప్రీం?



రాష్ట్రపతి, గవర్నర్లకు కోర్టులు గడువును నిర్దేశించగలవా?

**న్యూఢిల్లీ, మే 15:** శాసనసభలు ఒకటికి రెండుసార్లు ఆమోదించిన బిల్లులు గవర్నర్లు ఆమోదం తెలపకుండా కాలయాపనచేయడం, రాష్ట్రపతి పరిశీలనలో ఉన్నవీ తీవ్రజాప్యానికి గురికావడంపై సుప్రీంకోర్టు ఇటీవల సంచలన నిర్ణయం తీసుకుంది. గతంలో ఎన్నడూలేని విధంగా ఈ అంశంలో గవర్నర్‌తోపాటు రాష్ట్రపతికీ గడువు విధించింది. దీనిపై ప్రథమ పౌరురాలు అయిన ద్రౌపది ముర్ము స్పందించారు. సుప్రీంకోర్టుతీర్పు ఎలా ఇచ్చిందని ముర్ము ప్రశ్నించినట్లు సమాచారం. రాజ్యాంగంలోని 143 అధికరణం కింద ఉన్న ప్రత్యేక అధికారాలను వినియోగించుకుని సుప్రీంకోర్టు తీర్పుపై రాష్ట్రపతి పలు ప్రశ్నలు సంధించారు. ఈ ప్రశ్నలపై న్యాయస్థానం తమ అభిప్రాయాలను తెలియజేయాలని అడిగినట్లుతెలుస్తోంది. ఈ అంశంపై స్పందించేందుకు భారత ప్రధాన న్యాయమూర్తిగా నూతనంగా బాధ్యతలుచేపట్టిన జస్టిస్ బిఆర్‌గవాయి త్వరలోనే రాజ్యాంగ ధర్మాసనం ఏర్పాటుచేసే అవకాశం ఉన్నట్లు సమాచారం. రాజ్యాంగంలో రాష్ట్రపతి లేదా గవర్నర్ అధికారాలను142వ అధికరణం కింద సుప్రీంకోర్టు తన సొంత అధికారాలతో ఎలా భర్తీచేస్తుంది. సుప్రీంకోర్టుకు ఉన్న ప్లీనరీ అధికారాలను రాష్ట్రాలు కేంద్రానికి వ్యతిరేకంగా దుర్వినియోగం చేస్తున్నాయా? రాష్ట్రపతి, గవర్నర్‌లకు కోర్టులు గడువు ఎలా నిర్దేశిస్తాయి. రాజ్యాంగంలోని 200వ అధికరణం కింద బిల్లును సమర్పించినపుడు గవర్నర్‌ముందున్న రాజ్యాంగపరమైన ఎంపికలు ఏమిటి? >>2



గురువారం కాళేశ్వరం వద్ద సరస్వతి నదికి హారతి ఇస్తున్న సీఎం రేవంత్. చిత్రంలో మంత్రులు పొంగులేటి, పొన్నం ప్రభాకర్, కొండా సురేఖ తదితరులు

# 'సరస్వతి'కి పుష్కరశోభ

## ప్రారంభించిన స్వామి మాధవానంద సరస్వతి

### పుణ్యస్నానాలాచరించిన సిఎం రేవంత్, మంత్రులు

**ప్రభాతవార్త, జయశంకర్ భూపాలపల్లి బ్యూరో:** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహదేవపూర్ మండలంలోని కాళేశ్వరంలో గల అంతర్వాహిణీ సంగమ సరస్వతి నది వద్ద ఉదయం 5:44నిమిషాలకు శ్రీశ్రీశ్రీ మాధవానంద సరస్వతి చేతుల మీదుగా పుష్కర స్నానం ప్రారంభమైంది. వేకువజామునే రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు దంపతులు, జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్‌శర్మ, భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు, హైకోర్టు >>2

# వింటారా.. జైలుకెళ్తారా?



కంచ గచ్చిబౌలి భూముల్లో అడవుల పరిరక్షణపై 'సుప్రీం' హెచ్చరిక

నష్టం పూడ్చకపోతే సిఎస్ సహా కార్యదర్శులపై చర్యలు తప్పవన్న కోర్టు

జులై 23లోగా అక్కడ పర్యావరణాన్ని పునరుద్ధరించాలి

అసలు అనుమతులు ఉన్నాయా? అని ప్రభుత్వానికి ప్రశ్న

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,మే15:** కంచ గచ్చిబౌలి భూముల కేసులో దేశ అత్యున్నత న్యాయస్థానం సుప్రీం కోర్టు కీలక వ్యాఖ్యలు చేసింది. దీనిపై గురువారం విచారణ జరిపిన ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బి.ఆర్ గవాయ్,జస్టిస్ అగస్టిన్ జార్జ్‌లతో కూడిన ధర్మాసనం కంచ గచ్చిబౌలి భూముల్లో అడవులను పునరుద్దరించాలని మరో మారు స్పష్టం చేసింది. పర్యావరణ పరిరక్షణకు చర్యలు తీసుకోకపోతే సీఎస్‌తో సహా కార్యదర్శులు జైలుకు వెళ్లాల్సిందేనని సీజేఐ జస్టిస్ బీఆర్ గవాయ్ స్పష్టం చేశారు. పర్యావరణానికి జరిగిన నష్టాన్ని పూడ్చే చర్యలు చేపట్టాల్సిందేనని రాష్ట్ర ప్రభుత్వాన్ని ధర్మాసనం ఆదేశించింది. పర్యావరణ అనుమతులు తీసుకున్నారా? లేదా? స్పష్టం చేయాలని, లాంగ్ వీకెండ్ చూసి ఎందుకు చెట్ల తొలగింపు పనులు చేపట్టారని మరోసారి ధర్మాసనం ప్రశ్నించింది. నష్టాన్ని పూడ్చేందుకు తీసుకునే చర్యలు స్పష్టంగా చెప్పాలని ఆదేశించింది. కేంద్ర సాధికార సంస్థ నివేదికపై కౌంటర్ దాఖలుకు సమయం కావాలని తెలంగాణ ప్రభుత్వం సుప్రీంకోర్టును కోరింది. దీంతో జులై 23వ తేదీలోపు గతంలో ఉన్నట్లుగా అక్కడ పర్యావరణాన్ని పునరుద్ధరించాలని సుప్రీం ధర్మాసనం పేర్కొంటూ తదుపరి విచారణ జులై 23వ తేదీకి వాయిదావేసింది. ఈ సందర్భంగా విజిల్ బోయర్స్,విద్యార్థులపై తెలంగాణ ప్రభుత్వం దాఖలు చేసిన కేసులను కొట్టివేయాలని అప్లికేషన్ దాఖలు చేసినట్లుగా న్యాయవాదులు తెలపగా సుప్రీంకోర్టు త్రోసిపుచ్చింది. ఆ విషయంలో ప్రత్యేకంగా మరో పిటీషన్‌ను దాఖలు చేయాలని, ఈ కేసుతో కలిపి విచారించడం కుదరదని ధర్మాసనం స్పష్టం చేసింది. గత విచారణ సందర్భంగా పర్యావరణ వన్యప్రాణుల రక్షణకు ఎలాంటి చర్యలు తీసుకుంటారో చెబుతూ.. నాలుగు వారాల్లోగా అఫిడవిట్ దాఖలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వానికి సుప్రీంకోర్టు ఆదేశించింది. అప్పటివరకు యధాస్థితి కొనసాగించాలని పేర్కొంది. ఈలోగా ఒక్కచెట్టు కూడా నరకడానికి ఒప్పుకోమని >>2

సిఎం రేవంత్ తప్పు ఒప్పు కోవాలి -కెటిఆర్ 2



హైదరాబాద్, ముంబయిలో

# భారీగా ఇడి సోదాలు

## రూ.32 కోట్ల ఆస్తులు స్వాధీనం

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, మే 15:** ముంబైకి చెందిన వసాయి విరార్ మున్సిపల్ కార్పొరేషన్ (వీవీఎంసీ) పరిధిలో వెలుగుచూసిన భారీ కుంభకోణంపై ఈడీ దర్యాప్తును ముమ్మరం చేసింది. ఈ కేసు దర్యాప్తులో భాగంగా గురువారం అధికారులు కీలక ముందడుగు వేశారు. ముంబై, హైదరాబాద్ నగరాలతో పాటు మొత్తం 13 ప్రాంతాల్లో ఏకకాలంలో విస్తృత సోదాలు నిర్వహించారు. ఈ దాడుల్లో భారీ మొత్తంలో నగదు, బంగారం, వజ్రాలను స్వాధీనం చేసుకున్నట్లు ఈడీ ప్రకటించింది. సుమారు రూ.9.04 కోట్ల నగదుతో పాటు, రూ.23.25 కోట్ల విలువ చేసే బంగారం, వజ్రాలు లభ్యమైనట్లు అధికారులు వెల్లడించారు. ఈ ఆస్తుల మొత్తం విలువ రూ.32 కోట్లకు పైగా ఉంటుందని అంచనా. ముంబైలోని మిరా భయాందర్ కమిషనరేట్ పరిధిలో ఈ అక్రమాలపై పలు కేసులు నమోదయ్యాయి. వీటి ఆధారంగా >>2

రేపటి తిరంగా ర్యాలీకి

# అంతా తరలిరండి

భారత్ పోరాటం పాకిస్థాన్ ఆర్మీపై కాదు.. ఉగ్రవాదులపైనే

## సైనికుల త్యాగాలను అభినందిద్దాం: కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి



గురువారం హైదరాబాద్‌లో జాతీయజెండాతో కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి

**హైదరాబాద్, మే 15 ప్రభాతవార్త:** భారతదేశ పోరాటం పాకిస్తాన్ ఆర్మీపై కాదు, కేవలం ఉగ్రవాదులపై మాత్రమేనని కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి అన్నారు. గురువారం బిజెపి రాష్ట్ర కార్యాలయంలో జరిగిన మహిళా మోర్చా సమావేశంలో కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి మాట్లాడుతూ ఉగ్ర మూకలను మట్టిలో కలిపేస్తామన్నదే మా లక్ష్యమని ప్రధాని మోడీ ప్రకటించారన్నారు. ఆపరేషన్ సిందూర్ ఇంకా పూర్తికాలేదని, పాకిస్తాన్ ఉగ్రవాద చర్యలను ప్రోత్సహించినా, భారతసౌభ్రాతృత్వాన్ని దెబ్బ తీసే ప్రయత్నం చేసినా ఊరుకునే ప్రసక్తేలేదని స్పష్టం చేశారు. మే 17న హైదరాబాద్ ట్యాంక్‌బండ్‌లో నిర్వహించే తిరంగా ర్యాలీలో ప్రతి ఒక్కరూ రాజకీయాలకు అతీతంగా పాల్గొనాలంటూ పిలుపునిచ్చారు. దేశ రక్షణ కోసం పోరాడుతున్న భారత సైనికులకు మద్దతుగా నిలబడేందుకు, వారి త్యాగాలకు అభినందనగా ఈ ర్యాలీని విజయవంతం చేయాలన్నారు. భార్యల కళ్లముందే భర్తలను హతమార్చినప్పుడు వారి భరించలేని బాధను చూశాం. అందుకే పాక్‌కు గట్టి సమాధానం ఇవ్వడం >>2

# ఏవీ ఫీజు బకాయిలు?



## సంక్షోభంలో చిక్కుకొన్న వేలాది కాలేజీలు

### ఇచ్చిన హామీని రాష్ట్రప్రభుత్వం అమలు చేయాలి

### సిఎం రేవంత్‌కు రాసిన లేఖలో కేంద్ర మంత్రి బండి సంజయ్

**హైదరాబాద్, మే 15 ప్రభాతవార్త:** రాష్ట్రంలో ఉన్న విద్యార్థులకు ఫీజు రీయంబర్స్‌మెంట్ పథకం అమలు విషయంలో ప్రభుత్వం అనుసరిస్తున్న నిర్లక్ష్య ధోరణి కారణంగా లక్షలాది మంది పేద విద్యార్థుల భవిష్యత్తు ప్రమాదంలో పడిందని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్‌కుమార్ అన్నారు. తక్షణమే ఫీజు రీయంబర్స్‌మెంట్ బకాయిలను చెల్లించాలని, ప్రభుత్వం ఇచ్చిన హామీని అమలు చేయాలని కోరుతూ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి గురువారం లేఖ రాసారు. ఇంటర్మీడియట్, డిగ్రీ, ఇంజనీరింగ్, నర్సింగ్ సహా వేలాది కాలేజీలు పూర్తిగా సంక్షోభంలో కూరుకుపోయాయని, గత బిఆర్‌ఎస్ ప్రభుత్వంతోపాటు ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం ఫీజు రీయంబర్స్ మెంట్ బకాయిలు సకాలంలో చెల్లించకుండా అనేక ఇబ్బందులకు గురి చేస్తున్నారన్నారు. గతనాలుగేళ్లుగా ఫీజురీయంబర్స్‌మెంట్ బకాయిలను చెల్లించకపోవడంతో దాదాపు 8 వేల కోట్ల రూపాయలు బకాయిలుగా పేరుకుపోయాయన్నారు. ఫీజు రీయంబర్స్ మెంట్ బకాయిలు చెల్లించకపోవడంతో ప్రైవేట్‌కళాశాలల యాజమాన్యాలు దిక్కుతోచని స్థితిలో పడిపోయాయన్నారు. అధ్యాపకులకు, సిబ్బందికి జీతభత్యాలు, మెయింటెనెన్స్ ఛార్జీలు కూడా చెల్లించలేక అవస్థలు పడుతున్నారని, అప్పుల పాలయ్యారని అన్నారు. ఫీజు రీయంబర్స్ మెంట్ బకాయిలు రాక, చేసిన అప్పులు తీర్చలేక ఇప్పటికే అనేక కళాశాలలు మూతపడ్డాయంటూ లేఖలో పేర్కొన్నారు. ఫీజు చెల్లించకపోతే సర్టిఫికెట్లు ఇచ్చేది లేదని ప్రైవేట్ కాలేజీ యాజమాన్యాలు తెగేసి చెబుతుండటంతో విద్యార్థులు అటు ఉద్యోగానికి దరఖాస్తు చేసుకోలేక, ఇటు ఉన్నత విద్యను అభ్యసించే అవకాశం లేక తీవ్రమైన ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. ఈ విషయాన్ని ఇప్పటికే అనేక రూపాల్లో గత ప్రభుత్వ పెద్దలతోపాటు మీ దృష్టికి కూడా తీసుకురావడం జరిగిందన్నారు. ప్రతి పేదవాడు కార్పొరేట్ స్థాయిలో ఉన్నత విద్యను అభ్యసించడానికి ఫీజు రీయంబర్స్ మెంట్ ప్రవేశపెట్టిందే కాంగ్రెస్ పార్టీ అని, అవి రకరకాల కారణాలవల్ల వేల కోట్ల రూపాయలు మొండి బకాయిలుగా పేరుకుపోయాయని, ఈ బకాయిలను వన్ టైం సెటిల్ మెంట్ (ఓటీఎస్) కింద సెటిల్ చేసే బాధ్యతను మంత్రి శ్రీధర్ బాబుకు అప్పగిస్తున్నా అన్నారు. ఇకపై ఈ విద్యా సంవత్సరం నుండే విద్యార్థులకు చెల్లించే ఫీజు రీయంబర్స్ మెంట్ బకాయిలను ఆన్ టైంలోనే (నిర్ణీత వ్యవధిలో) చెల్లిస్తానని మాట ఇస్తున్నా, ఈ మేరకు ఇక్కడి నుండే ఆర్థిక శాఖకు ఆదేశాలిస్తున్నా అని గత ఏడాది >>2

## భారత్‌లో ఐ ఫోన్ల తయారీ వద్దన్నా..

టీమ్ కుక్‌కు నేనే సూచించా..

అమెరికా అధ్యక్షుడు ట్రంప్ 5

యాదాద్రిలో 'మిస్'ల

# భక్తి పరవశం

స్వామి వారికి ప్రత్యేక పూజలు చేసిన అందాల పోటీల అతివలు



గురువారం యాదాద్రి నారసింహుని దర్శనానికి విచ్చేసిన మిస్ వరల్డ్ పోటీల భామలు

**యాదగిరిగుట్ట మే 15 ప్రభాతవార్త:** ప్రముఖ పుణ్యక్షేత్రం యాదాద్రి లక్ష్మీ నరసింహస్వామి వారిని దర్శిం చుకున్న ప్రపంచ సుందరిమణులు మిస్ వరల్డ్-2025 పోటీదారులు గురువారం యాదాద్రి శ్రీ లక్ష్మీ నరసింహ స్వామివారి ఆలయానికి చేరుకొని సందడి చేశారు సుందరీమణులు ముందుగా కొండపైన అఖండదీపం వద్దకు చేరుకొని అఖండ దీపం వెలిగించారు అనంతరం తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాల ప్రకారం కోలాటాలు భరతనాట్యలతో స్వాగతం పలకగా తూర్పు >>2



# ఆర్ అండ్ బిలో కదలని 'బిల్లు' రోడ్ల కాంట్రాక్టర్ల గుండెకు 'చిల్లు'!

## రూ.3 వేల కోట్లకు చేరిన బకాయిలు

### ఎక్కడికక్కడే స్తంభించిన నిర్మాణాలు

### టెండరు వేసినా మొదలు కాని మరమ్మతులు

**హైదరాబాద్, మే15,ప్రభాతవార్త:** రాష్ట్రంలో ఆర్‌అండ్‌బి కాంట్రాక్టర్లకు అప్పులు పుట్టని పరిస్థితి నెలకొంది. అప్పులు పేరుకుపోవడంతో అనిశ్చితితో కాంట్రాక్టర్ల గుండెలు ఆగిపోతున్నాయి. గత సంవత్సర కాలంగా కాంట్రాక్టర్లకు చెల్లించాల్సి రూ. 3వేల కోట్ల రూపాయలు చెల్లించకుండా ప్రభుత్వ బకాయిపెట్టింది. పెద్ద కాంట్రాక్టర్లకు రెండువేలకోట్లకు పైగా రూపాయలు, రోడ్ల మరమ్మతులు నిర్వహణ చేసే చిన్న కాంట్రాక్టర్లకు సుమారు వెయ్యికోట్ల రూపాయలు పెండింగ్ బిల్లులు మంజూరు చేయకపోవడంతో కాంట్రాక్టర్ల ఆర్థిక పరిస్థితి నానాటికి తీసికట్టు నాగం బొట్టులా తయారైంది. కాంట్రాక్టు ఏజన్సీలో పనిచేసే లక్షలాది కార్మికులకు, ఉద్యోగులకు వేతనాలు ఇవ్వని పరిస్థితి నెలకొంది. రోడ్లు, బ్రిడ్జిలు, భవన నిర్మాణాలకు మెటీరియల్ >>2

# ఎవరు సుప్రీం?

>> 201 అధికకరణం కింద రాష్ట్రపతి, 200కింద గవర్నర్ రాజ్యాంగ విచక్షణాధికారం ఉపయోగించడం న్యాయబద్దమేనా అని ప్రశ్నలువేసారు. తమిళనాడు శాసనసభ ఆమోదించిన పది బిల్లులను ఆరాష్ట్ర గవర్నర్ ఆర్ఎన్‌రవి ఆమోదించకుండా తనవద్దే ఉంచుకోవడం సరికాదని ఈ ఏడాది ఏప్రిల్‌లో సుప్రీంకోర్టు స్పష్టంచేసింది. దీనికి సంబంధించి 415 పేజీల తీర్పు వెలువరించింది. రాష్ట్రాలు పంపే బిల్లులను రాష్ట్రపతి, గవర్నర్ గరిష్టంగామూడు నెలల్లోగా ఆమోదించడమో లేక తిప్పి పంపించడమో చేయాలని నిర్దేశించింది. బిల్లులను రాష్ట్రప్రభుత్వానికి వెనక్కి పంపిస్తున్నట్లయితే అందుకు గల కారణాలనూ జతచేయాలని తెలిపింది. ఈ తీర్పు తర్వాత కూడా గవర్నర్లు బిల్లులపై జాప్యంచేస్తుంటే సర్వోన్నత న్యాయస్థానాన్ని నేరుగా ఆశ్రయించవచ్చని గవర్నర్ల నిష్క్రియాపరత్వంపై న్యాయసమీక్ష పరిధిలోకి వస్తుందని తెలిపింది. రాజ్యాంగంలోని 142వ అధికరణంద్వారా అటువంటి సంపూర్ణ అధికారాలు సుప్రీంకోర్టు ఉందని జస్టిస్ జెబి పారీధవాలా, జస్టిస్ ఆర్ మహాదేవన్‌లతోకూడిన ధర్మాసనం తేల్చిచెప్పింది.

# భారీగా ఇడి సోదాలు

>> ఈడీ మరో కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టింది. ప్రభుత్వ, ప్రైవేటు స్థలాలను ఆక్రమించి, నిబంధనలకు విరుద్ధంగా 2009 సంవత్సరం నుంచి అక్రమ నిర్మాణాలకు అనుమతులు మంజూరు చేసినట్లు ఈడీ గుర్తించింది. ఈ కుంభకోణంలో సీతారాం గుప్తా, అరుణ్ గుప్తా కీలక నిందితులుగా ఉన్నట్లు ఈడీ పేర్కొంది. కొందరు అవినీతి అధికారులతో వీరు కుమ్మక్కై, ప్రభుత్వ స్థలాల్లో కూడా చట్టవిరుద్ధంగా నిర్మాణాలు చేపట్టి, అమాయక ప్రజలకు విక్రయించినట్లు ప్రాథమిక దర్యాప్తులో తేలిందని అధికారులు తెలిపారు. ఈ దర్యాప్తులో భాగంగానే వీఎంసీ టౌన్‌ప్లానింగ్ విభాగపు డిప్యూటీ డైరెక్టర్ వైఎస్ రెడ్డి నివాసంలో కూడా ఈడీ అధికారులు సోదాలు నిర్వహించారు. నిందితుల ఇళ్ల నుంచి పెద్ద ఎత్తున నగదు, బంగారు ఆభరణాలు స్వాధీనం చేసుకున్నట్లు ఈడీ తమ ప్రకటనలో స్పష్టం చేసింది.

## వారం - వర్జ్యం

తేది : 16-05-2025, శుక్రవారం
శ్రీ విశ్వావసు నామ సంవత్సరం,
వైశాఖ మాసం, ఉత్తరాయణం,
వసంత ఋతువు, కృష్ణ పక్షం
చవితి తె.5.13
మూల సా.4.05
వర్జ్యం రా.2.19-తె.4.01
దు.8.12-9.04, 2) మ.12.30-మ.1.22
శుభసమయం : ఉ.9.15-9.45, సా.7.00-8.00
రాహుకాలం - ఉ.10.30-12.00

## వార్తాఫలం

**మేషం:** కొత్త, కార్యక్రమాలకు శ్రీకారం చుట్టి సకాలంలో పూర్తి చేస్తారు. ఉద్యోగులకు పదోన్నతులు పొందుతారు.

**వృషభం:** కుటుంబసభ్యులు సహాయ సహకారాలు అందిస్తారు. విందు, వినోదాలలో చురుకుగా పాల్గొంటారు.

**మిథునం:**ఆర్థిక పరిస్థితి అంతంత మాత్రంగా వుంటుంది. పెట్టుబడులలో తొందరపాటు వద్దు. శ్రమ పెరుగుతుంది.

**కర్కాటకం :**పనులలో జాప్యం జరిగినా నిదానంగా పూర్తి చేస్తారు. ప్రయాణాలలో తొందరపాటు వద్దు.

**సింహం:**పనులలో ఆటంకాలతో ఎదురై చికాకులు పెడతాయి. అనుకోని ఖర్చులు పెరుగుతాయి. మానసిక ఆందోళన.

**కన్య :**చిన్ననాటి మిత్రులను కలిసి ఆనందంగా గడుపుతారు. దూర ప్రాంతాల నుండి విలువైన సమాచారంఅందుకుంటారు.

**తుల :** తండ్రి నుండి ఆస్తిలాభం పొందుతారు. బాకీలు వసూలవుతాయి. సేవా కార్యక్రమాలలో చురుకుగా పాల్గొంటారు.

**వృశ్చికం:**కుటుంబసభ్యులలో ఏర్పడిన వివాదాలు పరిష్కరించుకుంటారు. కష్టపడ్డా ఫలితం ఉండదు.

**ధనుస్సు:** ఆదాయం తగ్గుతుంది. ఉద్యోగా లలో స్వల్ప మార్పులు వుంటాయి. దూర ప్రాంతాల నుండి వచ్చిన సమాచారం ఊరట కలిగిస్తుంది.

**మకరం:**ఆర్థిక పరిస్థితి మెరుగుపడుతుంది. నూతన వ్యక్తులు పరిచయమై కొత్త కార్యక్రమాలకు శ్రీకారం చుడతారు.

**కుంభం:** వ్యవహారాలలో ఆటంకాలు ఎదురైనా అధిగమిస్తారు. ఆదాయానికి మించి ఖర్చులు పెరుగుతాయి.

**మీనం :** భూ వివాదాలు తీరి నూతన ఒప్పందాలు కుదురుతాయి. ఉద్యోగాలలో స్థానమార్పులు వుంటాయి.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్



గురువారంశ్రీనగర్‌లోని బాదామి బాగ్ కాంట్‌ను సందర్శించి అక్కడి జవాన్లతో కరచాలనం చేస్తున్న రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్

# పాక్ అణ్వాయుధాలు భద్రమేనా?

## కాశ్మీర్ పర్యటనలో రాజ్‌నాథ్‌సింగ్

**శ్రీనగర్, మే 15:** అత్యంత బాధ్యతా రాహిత్యంగా ఉండే దుష్టదేశం వద్ద ఉన్న అణ్వాయుధాలు భద్రంగా ఉన్నాయా అని కేంద్ర రక్షణమంత్రి రాజ్‌నాథ్‌సింగ్ ప్రపంచాన్ని ప్రశ్నించారు. అంతర్జాతీయ అణుశక్తి సంస్థ పాక్‌నుంచి అణ్వాయుధాలను తీసుకుని పర్యవేక్షించాలని ఆయన కోరారు. ఆయన నేడు జమ్ముకాశ్మీర్‌లో పర్యటిస్తున్నారు. ఆయనకు ఆర్మీచీఫ్ ఉపేంద్ర ద్వివేది స్వాగతం పలికారు. ఉగ్రశిబిరాలు ఎక్కడ ఉన్నా నాశనంచేస్తామని చెప్పారు. టెర్రరిస్టులతోపోరాడి ప్రాణత్యాగాలుచేసిన జవాన్లకు శిరస్సు వంచి నివాళులర్పిస్తున్నట్లు పేర్కొన్నారు. ఆపరేషన్ సింధూర్ అనేది కేవలం ఒకపేరు మాత్రమే కాదని, అదొక కమిట్‌మెంట్ అని పేర్కొన్నారు. భారత్‌పై ఉగ్రదాడి జరిగితే దానిని యుద్ధచర్యగానే పరిగణిస్తామన్నారు. మనదళాలు అద్భుతంగా పోరాడుతున్నాయని పేర్కొన్నారు. ఇంతటి ప్రతికూల పరిస్థితుల్లో కూడా వారిమధ్య ఉన్నందుకు గర్వంగా ఉందని పేర్కొన్నారు. పహల్గాం ఉగ్రదాడి మృతులకు ఆయన నివాళులర్పించారు. ఇక ఈ పర్యటనలోభాగంగా పాకిస్థాన్ షెల్లింగ్‌లో దెబ్బతిన్నప్రాంతాలను ఆయన సందర్శించారు. చినార్‌కోర్ ప్రధాన కార్యాలయం సందర్శించి ఆర్మీ వయుసేన సిబ్బందితో మాట్లాడారు. ఆపరేషన్ సిందూర్ తర్వాత రక్షణమంత్రి జమ్ముకాశ్మీర్‌లోపర్యటించడం ఇదే తొలిసారి.

# అంతా తరలిరండి

>> జరిగిందన్నారు. తిరంగా ర్యాలీని విజయవంతం చేయడానికి మహిళా మోర్చా ఆధ్వర్యంలో స్వయం సహాయక బృందాలు, ఎన్‌జిఓలు, అన్ని వర్గాల ప్రజలు చైతన్యవంతంగా పాల్గొనేలా పనిచేయాలన్నారు. గతంలో దేశంలో యూపిఏ హయాంలో ఉగ్రవాద కార్యకలాపాలు అనేకంగా జరిగాయన్నారు. హైదరాబాద్‌లోని గోకుల్ చాట్, లుంబినీ పార్కు, దిల్‌సుఖ్‌నగర్ వంటి మూడు ప్రాంతాల్లో బాంబు పేలుళ్ల చోటుచేసుకున్నాయన్నారు. బిజెపి కార్పొరేటర్ నందరాజ్ గౌడ్‌ను పాకిస్తాన్‌కు చెందిన ఐఎస్ఐ ఏజెంట్లు హత్య చేశారని, సైదాబాద్ చౌరస్తాలో ఆర్ఎస్ఎస్ కార్యకర్త దేవేందర్‌ను, యాకత్‌పురాలో యువ మోర్చా కార్యకర్త బాలరాజు యాదవ్‌ను హత్య చేశారన్నారు. పార్లమెంటుపై దాడి జరిగిందని, విమానాలను హైజాక్ చేశారన్నారు. దేశవ్యాప్తంగా అలాంటి అనేక ఉగ్రవాద ఘటనలు చోటుచేసుకున్నాయాన్నరు. జమ్మూ కశ్మీర్‌లో పాకిస్తాన్ ఉద్దేశపూర్వకంగా నిర్వహించిన ఉగ్రవాద కార్యకలాపాల వల్ల 46,000 మంది ప్రాణాలు కోల్పోయారని అన్నారు. అప్పుడు సంఘటనలు జరిగినప్పుడు కేవలం సంతాపాలు ప్రకటించి మరిచిపోతుండేవారు. కానీ, గత 10 సంవత్సరాలుగా ప్రధాని నరేంద్ర మోడీ నాయకత్వంలో భారత సైన్యం పాకిస్తాన్ ఉగ్రస్థావరాలను ధ్వంసం చేసి, ఐఎస్ఐ నెట్‌వర్క్‌ను అంతం చేసి నూతన అధ్యాయానికి నాంది పలికారన్నారు. భారత్‌పై దాడి చేస్తే మేము కేవలం క్యాండిల్ లైట్స్ వెలిగించం, బ్రహ్మోస్ ప్రయోగిస్తాం అనే ధైర్యాన్ని కనబర్చారన్నారు. మోడీ నాయకత్వంలో 140 కోట్ల ప్రజల మద్దతుతో భారత్ చేపట్టిన సర్జికల్ స్ట్రైక్స్, ఎయిర్ స్ట్రైక్స్, ఆపరేషన్ సిందూర్ విజయవంతమయ్యాయన్నారు.

# వింటారా.. జెలుకెళ్తారా?

>> స్పష్టం చేసింది. గత విచారణ సందర్భంగా వందల ఎకరాలను ఎలా పునరుద్ధరణ చేస్తారో చెప్పాలంది. ఈ క్రమంలో గత విచారణ సందర్భంగా కంచ గచ్చిబౌలి భూముల గురించి సుప్రీం కోర్టుకు సీఈసీ మధ్యంతర నివేదికను అందజేసింది. కాగా సీజేఐగా జస్టిస్ గవాయ్ బాధ్యతలు చేపట్టిన తర్వాత తొలి కేసు ఇదే. విచారణ ప్రారంభంలోనే వివరాలను పరిశీలించిన సీజేఐ తెలంగాణ ప్రభుత్వంపై ఘాటు వ్యాఖ్యలు చేశారు. ఇష్టానుసారంగా బుల్డోజర్లతో చెట్లు తొలగించేందుకు వినియోగించారని, ఇదంతా ముందస్తు పథకం ప్రకారమే చేసినట్టుగా ఉందని ఆగ్రహం వ్యక్తం చేశారు. పర్యావరణ అనుమతులు తీసుకున్నారా.. లేదా అన్నది స్పష్టం చేయాలన్నారు. జరిగిన నష్టాన్ని పూడ్చేందుకు తీసుకునే చర్యలను స్పష్టంగా చెప్పాలని జస్టిస్ గవాయ్ అన్నారు. కాగా కంచ గచ్చిబౌలి భూముల్లో ప్రస్తుతం ఎలాంటి పనులు జరగడం లేదని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తరపున సీనియర్ న్యాయవాది అభిషేక్ సింఘ్వీ న్యాయస్థానానికి తెలిపారు. అమైకస్ క్యూరీగా పరమేశ్వరన్ వ్యవహరించారు. హెచ్‌సీయూలో 120 ఎకరాల్లో చెట్ల కూల్చివేత విధ్వంసంపై సుప్రీం కోర్టు తెలంగాణ ప్రభుత్వాన్ని మే 15 వరకు పూర్తి నివేదిక సమర్పించాలని ఆదేశించిన విషయం తెలిసిందే. ఈ క్రమంలోనే తాజాగా కోర్టు విచారణ జరిపింది. హెచ్‌సీయూలో విధ్వంసానికి సంబంధించిన వివరాలన్నింటిని పరిశీలించడానికి ఏప్రిల్ 10న సెంట్రల్ ఎంపవర్డ్ కమిటీ హెచ్‌సీయూ ప్రాంతాన్నిపరిశీలించింది. అక్కడి విద్యార్థి సంఘాల నాయకుల అభిప్రాయాలు, అన్ని ప్రభుత్వ శాఖల అధికారులు, రాజకీయ నాయకుల ఒపీనియన్స్ సైతం సేకరించింది. కాగా, అక్కడ జరిగింది విధ్వంసమే.. చెట్లు, జంతువులకు తీవ్ర నష్టం వాటిల్లిందని నివేదికను ఏప్రిల్ 15న కమిటీ సుప్రీం కోర్టుకు సమర్పించింది. అదే రోజు ప్రభుత్వం సైతం నివేదిక ఇవ్వాలని సుప్రీం కోర్టు కోరింది. ఇదే సమయంలో మీరు హెచ్‌సీయూ అడవుల్లో కూల్చిన చెట్లను ఎలా పునరుద్ధరిస్తారో చెప్పాలని కోర్టు ప్రశ్నించింది.

# ఏవీ ఫీజు బకాయిలు?

>> జెఎన్‌టియూలో జరిగిన ఇంజనీరింగ్ కళాశాలల యాజమాన్యాల సమావేశంలో మీరు ఇచ్చిన హామీని గుర్తు చేస్తున్నా అన్నారు. ఇటీవల జరిగిన అసెంబ్లీ సమావేశాల్లోనూ ఫీజు రీయంబర్స్ మెంట్ బకాయిలను 12 భాగాలుగా విభజించి 12 నెలలపాటు చెల్లిస్తాం. హామీ ఇచ్చి నెలలు దాటినా నేటికీ ఫీజు రీయంబర్స్ మెంట్ బకాయిలను చెల్లించనేలేదన్నారు. ఫీజు రీయంబర్స్ మెంట్ బకాయిలు చెల్లిస్తామంటూ టోకెన్లు ఇచ్చి కూడా మొండిచేయి చూపడం బాధాకరం. ముఖ్యమంత్రి హోదాలో మీరు ఇచ్చిన హామీని అమలు చేయకపోవడం అత్యంత దురదృష్టకరమన్నారు. ఇకనైనా విద్యార్థుల భవిష్యత్తు, యాజమాన్యాల మనుగడను దృష్టిలో ఉంచుకుని తక్షణమే ఫీజు రీయంబర్స్ మెంట్ బకాయిలు చెల్లించాలని కోరుతున్నామని, లేనిపక్షంలో జరగబోయే పరిణామాలకు రాష్ట్ర ప్రభుత్వమే బాధ్యత వహించాల్సి ఉంటుందని లేఖలో పేర్కొన్నారు.

# 'మిస్'ల భక్తి పరవశం

>> రాజగోపురం వరకు చేరుకున్నారు. అనంతరం తూర్పు రాజగోపురం ప్రక్కన ఏర్పాటుచేసిన స్టేజిపై నిలబడి స్వామివారి బంగారు గోపురాన్ని తిలకిస్తూ ఫోటోలు దిగారు .అనంతరం తూర్పు రాజాపురం ద్వారా ఆలయంలోనికి ప్రవేశించి స్వామివారి బంగారు రాజ గోపురాన్ని దర్శించుకున్నారు త్రితల రాజగోపురం గుండా ఆలయంలోకి ప్రవేశించి క్షేత్రపాలకు ఆంజనేయస్వామి వారిని దర్శించుకున్నారు .నేరుగా ఆలయ ముఖ ముండపంలోని స్వామివారి ధ్వజస్తంభం వద్దకు చేరుకొని ఒక్కొక్కరుగా ధ్వజస్తంభానికి నమస్కరించు కున్నారు అనంతరం స్వామివారి గర్భాలయంలో స్వయంభు లక్ష్మీ నరసింహ స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు అమ్మవారిని దర్శించుకున్నారు అనంతరం ఆలయ ముఖ మండపం లో ఆలయ అర్చకులు వేద ఆశీర్వచనం నిర్వహించారు. ఆలయ ప్రధాన అర్చకులు నల్లందిగల్ లక్ష్మీనరసింహాచార్యులు ఆశీర్వచనం చేశారు. ఆలయ అనువంశిక ధర్మకర్త నరసింహామూర్తి. డిఇఓ భాస్కరాచార్యులు. ఎఇఓ రఘు ఏఈఓ రమేష్ చేతుల మీదుగా స్వామివారి జ్ఞాపికలు స్వామివారి ప్రసాదాలను అందజేశారు. అనంతరం ఆలయ మాడవీధులు తిరిగి చూస్తూ ఆలయ మాడవీధులలో కృష్ణ శిలలతో ఏర్పాటుచేసిన కళాకృతులను పరిశీలిస్తూ చూశారు భరతనాట్య కళాకారులు ఆలయ మాడవీధులలో వివిధ కళాబంగిమలలో నిలబడి ఉండగా సుందరిమణులు కళాకారులతో ఆలయ ప్రాకారాల్లో ఫోటోలు దిగారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ విప్ ఆలేరు నియోజకవర్గ శాసనసభ్యులు బీర్ల ఐలయ్య పాల్గొన్నారు. యాదాద్రి భువనగిరి జిల్లా అడిషనల్ కలెక్టర్ వీరారెడ్డి. జిల్లా యంత్రాంగం ఆలయ డిఈఓ భాస్కరాచార్యులు ఏఈవోలు ఆలయ సిబ్బంది పాల్గొన్నారు

**పోచంపల్లిలో 'మిస్'ల విహారం**


**ప్రభాతవార్త -భువనగిరి:** పోచంపల్లి ఇక్కత్ చేనేత చీరెల ఖ్యాతిని మరోసారి ప్రపంచానికి చాటి చెప్పేలా అందాల భామల పర్యటన కొనసాగింది. గురువారం యాదాద్రి భువనగిరి జిల్లా పరిధిలోని భూదాన్‌పోచంపల్లి పట్టణ కేంద్రంలోని టూరిజం పార్కును ఒక బృందం, యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీనర్సింహాస్వామి దివ్య క్షేత్రంను మరో బృందం అందాల భామలు కోలాట నృత్య ప్రదర్శనల నడుమ కొనసాగాయి. భూదాన్‌పోచంపల్లిలో చేనేత ఇక్కత్ వస్త్రాలతో సుందరీమనులు సందడీ చేశారు. కిన్నెర జమ్మిడి వాయించి ముద్దుగుమ్మలు నృత్య ప్రదర్శన చేశారు. హాంపీ థియేటర్‌లో ఏర్పాటు చేసిన ప్రత్యేక ఏర్పాట్లు ఆకర్శినీయంగా నిలిచాయి. టూరిజం పార్కులో ఏర్పాటు చేసిన చేనేత స్టాల్ ప్రత్యేక ఆకర్శినీయంగా నిలిచింది. స్టాల్స్ లో పోచంపల్లి ఇక్కత్ వస్త్రాలు, సిరిసిల్ల గోల్లభామ, నారాయణపేట వస్త్రాలను తిలకించారు. చేనేత మర మగ్గాలు, మగ్గాలపై నేస్తున్న ఇక్కత్ చీరెల తయారీలను పరిశీలించి తాము సైతం చీరెలు నేస్తామంటూ మాగ్గాలపై కూర్చుని కాసేపు చీరె నేసిన సుందరీమనులు ఫిదా అయ్యారు. అందాల భామలకు జిల్లా కలెక్టర్ ఎం.హన్మంతరావు, స్థానిక ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్‌రెడ్డితో పాటు టూరిజం శాఖ అధికారులు, జిల్లా అధికార యంత్రాంగం అపూర్వ స్వాగతం పలికి సుందరీమణుల పర్యటన విజయవంతం అయ్యేందుకు ఏర్పాట్లు చేపట్టారు. ఎక్కడా ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా పోలీసు ఉన్నతాధికారులు పటిష్ట భద్రతా చర్యలు చేపట్టారు.



పోచంపల్లిలో గురువారం చేనేత కార్మికుల రాట్నం వడుకుతున్న మిస్‌వరల్డ్ పోటీ భామలు

# కాంట్రాక్టర్ల గుండెకు 'చిల్లు'!

>> సరఫరాచేసిన వారిని తప్పించుకొని తిరుగాల్సిన దుస్థితి కాంట్రాక్లర్లు ఏర్పడింది. ప్రత్యక్షంగా పరోక్షంగా లక్షల కుటుంబాలు పెండింగ్ బిల్లుల కారణంగా ఇబ్బందులు పడుతున్నారు. ఆర్థిక ఒత్తిడి తట్టుకోలే 45ఏళ్ళ కాంట్రాక్టర్ ప్రవీణ్ ఇటీవలె మృతి చెందారు. ఆదిలాబాద్ జిల్లాలో ప్రభుత్వ అభివృద్ధికి దోహదపడి, అప్పులు చెల్లించలేక మృతిచెందాడు. వందల కోట్ల బిల్లులు పెండింగ్‌లో ఉండటంతో అవి ఎప్పుడు వస్తాయో,రావో తెలియని అనిశ్చితికి ప్రవీణ్ గుండె ఆగిపోయిందని సహచర కాంట్రాక్టర్లు ఆరోపిస్తున్నారు. ప్రభుత్వం నుంచి బిల్లు రాకపోవడంతో కాంట్రాక్టర్లు బయట చెల్లించుకోవాల్సిన చెల్లింపులు ఆగిపోయి వారిపై తీవ్ర ఒత్తిడి పెరుగుతోన్నది. కష్టాలు తరుముతుండటంతో కాయకష్టం చేసే కార్మికుల వలే కాంట్రాక్టర్లు సచివాలయంలో ఆందోళనలు నిరసనలు చేపట్టారు. అంతేకాదు రాష్ట్రంలో నూతన రోడ్ల నిర్మాణం,బ్రిడ్జిల నిర్మాణం కూడా నిలిచిపోయాయి. పెద్ద కాంట్రాక్టర్లకు సిఆర్ఎఫ్ పద్దుకింద రూ.380కోట్లు, నాన్‌ప్లాన్‌కింద 781కోట్లు,ప్లాన్ కింద రూ.358కోట్లు, ఎఫ్‌డిఆర్ బిల్డింగ్ సుమారు రూ.700కోట్లు మొత్తంగా రెండువేలకోట్లకుపైగా బిల్లులు గత సంత్సరం కాలంగా పెండింగ్ ఉండటంతో కాంట్రాక్టర్ల ఆరోగ్యంపై కూడా ప్రభావం చూపుతోంది. తెలంగాణలో బిఆర్ఎస్ హయాం ముగిసేనాటికి కాంట్రాక్టర్లతో ఒప్పొందం కుదుర్చుకుదుర్చుకున్న 10వేల కోట్ల విలువైన పనులు పురోగతిలో ఉండగా, సంవత్సరంన్నర క్రితం కొత్తగా ఏర్పాటైన కాంగ్రెస్ హయాంలో రూ.8700 కోట్ల పనులు కొత్తగా అగ్రిమెంట్ జరిగింది. మొత్తంగా తెలంగాణలో ప్రస్తుతం 18700కోట్ల పనులు జరుగుతుంటే గత బడ్జెట్‌లో ఆర్‌అండ్‌బి కి రూ.5935కోట్లు కేటాయింపులు చేయగా అందులో వర్క్ కాంపోనెంట్ పద్దుకింద రూ.4935కోట్లు మాత్రమే ఉద్దేశించబడ్డాయి. మార్చినెల నాటికి రూ.16200కోట్లు బిల్లులు చెల్లించాల్సి ఉంది. బకాయిపడ్డ కాంట్రాక్టర్లకు వర్క్‌కాంపోనెంట్ కింద కేటాయించిన 4935 కోట్ల రూపాయలు ఒకవేళ ప్రభుత్వం చెల్లించినా మరో12వేల కోట్ల రూపాయలు లోటు ఉంటుంది. మరోవైపు రోడ్లు,బిల్డింగ్ మరమ్మతులు వంటి చిన్నచిన్న పనులు చేసే చిన్న కాంట్రాక్టర్లకు కూడా మరో వెయ్యికోట్ల రూపాయల బిల్లులు పెండింగ్‌లో ఉన్నాయి. దీనితో వర్షాకాలంలో దెబ్బతిన్న రోడ్ల బ్రిడ్జిలు కూడా మరమ్మతు చేయడానికి కాంట్రాక్టర్లు ముందుకు రావడంలేదు. 1690 .26 కిమి రోడ్ల మరమ్మతు కోసం పలుమార్లు టెండర్ పిలిచినా కాంట్రాక్టర్లు షెడ్యూల్స్‌దాఖలు చేయడానికి సహసం చేయడంలేదు. జిల్లాకు సుమారు ఏడు నుంచి 8కోట్ల మరమ్మతులు పనులు చేయడానికి చిరు కాంట్రాక్టర్లు ముందుకు రాకపోవడం లేదు.ఇప్పటికే బకాయిలు వారిని ఆర్థికంగా కుంగదీశాయి. మర్మమ్మతులను జిల్లాకు ఒక ప్యాకేజిగా చేసి పెద్ద కాంట్రాక్టర్లలతో ఒప్పందం చేసుకోవాలని కూడా ప్రభుత్వం చేసే ప్రయత్నాలు ఫలించడంలేదు.మరమ్మతు పనులు ప్యాకేజిలుగా నిర్ధేశించి టెండర్ ప్రకటన వేసినా స్పందన రావడంలేదు. తెలంగాణలో వానాకాలం రోడ్లు బ్రిడ్జిల కోసం మరమ్మతు కోసం రూ.203కోట్లు అంచనా వ్యయం గా గుర్తించారు. బిటి నవీకరణ కోసం 817.98కోట్ల రూపాయలు వ్యయం చేయాల్సి ఉంటుంది.హైబ్రీడ్ యాన్యుటి మోడల్ కింద రూ.2500కోట్లు కింద ఖర్చు చేయాల్సిన ఉన్నప్పటికి బ్యాంకుల నుంచి 50శాతం ఋణంతీసుకొని ఇస్తామని తెలిపినా బడా కాంట్రాక్టర్లు బిల్లు రాక ఇబ్బంది పడటం ఎందుకని ముందుకు రావడంలేదు. తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు అయిన నాటి నుంచి గత పదేళ్ళుగా అగ్రిమెంట్లు పెద్ద మొత్తంలో జరిగినా సంవత్సరానికి రెండువేల కోట్లు మించి కాంట్రాక్టర్లకు చెల్లింపులు జగలేదు. ఆర్‌అండ్‌బి కాంట్రాక్టర్లే పంచాయతీరాజ్‌లో కూడా పనులు చేస్తూ ఉంటారు. అక్కడ కూడా సుమారు పదివలే కోట్ల రూపాయల ఎ పనులు వివిధ దశల్లో ఉన్నాయి.అంతేకాదు బకాయిలు కూడా గత సంవత్సరకాలంగా అందడంలేదు. ఆర్‌అండ్‌బి,పంచాయతీరాజ్ వర్క్స విభాగంలో పెండింగ్ బిల్లులు పేరుకుపోయి కంట్రాక్టర్లు ఆర్థికంగా చితికిపోతున్నారు. కాంట్రాక్టర్లు ఆర్థిక సంకటపరిస్థితి ఎదుర్కొనడంతో అనేక రంగాలపై ప్రభావం చూపుతోంది.



గురువారం కాళేశ్వరం వద్ద సరస్వతి విగ్రహాన్ని ఆవిష్కరించిన సిఎం రేవంత్.చిత్రంలో మంత్రులు తదితరులు

# 'సరస్వతి'కి పుష్కరశోభ

>> న్యాయమూర్తి సూరపల్లి నందలు పుణ్యస్నానాలు ఆచరించి పలు ప్రత్యేక పూజలు నిర్వహించారు. పన్నెండెళ్లకొకసారి వచ్చే సరస్వతి పుష్కరాలు ప్రారంభం కావడంతో కాళేశ్వరంలోని గోదావరి, ప్రాణహిత, అంతర్వాహిణీగా ఉన్న సరస్వతి త్రివేణి సంగమం భక్తజనులతో పులకించి పోయింది. దీంతో భక్తులు తండోపతండాలుగా తరలివచ్చి పుణ్యస్నానాలు ఆచరించి పూజలు నిర్వహించారు. త్రివేణి సంగమ క్షేత్రం, త్రిలింగ క్షేత్రం అయిన కాళేశ్వరం అత్యంత అరుదైన ఘట్టానికి వేదికగా నిలిచింది. ఇప్పటి వరకూ సాంప్రదాయానికే పరిమితమైన సరస్వతి పుష్కరాలు ఈ సారి అధికారికంగా రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తోంది. గణపతి పూజతో..గోదావరి, ప్రాణహిత నదులు కలిసిన చోట అంతర్వాహినిగా సరస్వతి నది ఉద్భవించిన ప్రాంతంలో గురువారం ఉదయం 5.44 గంటలకు సరస్వతి పుష్కరాలు ప్రారంభం అయ్యాయి. గోదావరి పుష్కరాల సమయంలో (వీఐపీ ఘాట్) సరస్వతి ఘాట్‌లో సరస్వతి నది పుష్కరాలను నిర్వహిస్తున్నారు. రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు, ఆయన సతీమణీ దేవాదాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ శైలజా రామయ్యర్, హైకోర్టు న్యాయమూర్తి సూరపల్లి నంద, భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు, జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, ట్రేడింగ్ కార్పొరేషన్ ఛైర్మన్ ఐత ప్రకాష్ రెడ్డిలతో పాటు పలువురు ప్రముఖులు త్రివేణి సంగమ క్షేత్రంలో సరస్వతి పుష్కర వేడుక ప్రారంభోత్సవ కార్యక్రమానికి హాజరయ్యారు. విఘ్నాధిపతి అయిన విఘ్నేశ్వరునికి తొలి పూజలు చేసిన తరువాత సరస్వతి నది పుష్కర మహోత్సవ వేడుకలకు అంకురార్పరణ చేశారు. పీఠాధిపతిచే అత్యంత అరుదైన సరస్వతి పుష్కరాల సందర్భంగా త్రివేణి సంగమంలో పుష్కర స్నానలను కూడా నిర్వహించారు. శ్రీ గురుమదానానంద సరస్వతి పీఠాధిపతులు శ్రీశ్రీశ్రీ మాధవానంద సరస్వతి స్వామి పుష్కర స్నానాలు ప్రారంభించారు. ఈ సందర్భంగా సరస్వతి నదికి ప్రత్యేక పూజలను వేద పండితులు నిర్వహించారు. అనంతరం శ్రీ కాళేశ్వర-ముక్తీశ్వర స్వామి, శ్రీ శుభానంద దేవి, సరస్వతి మాత ఆలయాలను ప్రముఖులు సందర్శించుకున్నారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లా కలెక్టర్ నేతృత్వంలోని జిల్లా యంత్రాంగం గత కొన్ని రోజులుగా అవిశ్రాంతంగా శ్రమించి భక్తులకు అన్ని ఏర్పాట్లు చేసినట్లు మంత్రి శ్రీధర్‌బాబు తెలిపారు.

# గిరిజన రైతుల అభివృద్ధికి 'ఇందిర సౌర గిరిజల వికాసం'

## అమ్రాబాద్ మండలం మాచారం గ్రామంలో 18న ప్రారంభించనున్న సిఎం

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,మే15:** యూపీఏ ప్రభుత్వం 2006లో తీసుకొచ్చిన ఆర్ఓఎఫ్ఆర్ చట్టం ప్రకారంగా తెలంగాణలో హక్కు పత్రాలు పొందిన గిరిజన రైతుల ఆర్థిక జీవన ప్రమాణాలు పెంచడానికి కాంగ్రెస్ ప్రభుత్వం ఇందిరా సౌర గిరి జల వికాసం పథకాన్ని రూపకల్పన చేసింది. ఈ పథకానికి సంబంధించి గురువారం గిరిజన సంక్షేమ శాఖ సెక్రెటరీ డాక్టర్ ఎ.శరత్ జీవో విడుదల చేశారు. 2006 సంవత్స రంలో వచ్చిన ఈ చట్టం ప్రకారం తెలంగాణ రాష్ట్రంలో ఆర్ఓఎఫ్ఆర్ హక్కు పత్రాలు పొంది ఉన్న 2.10 లక్షల మంది రైతులకు ఐదు సంవత్సరాలలో ఆరు లక్షల ఎకరాలకు సౌర విద్యుత్ ద్వారా సాగునీరు అందించేందుకు రూపకల్పన చేసిన ఈ పథకానికి 12,600 కోట్ల రూపాయలు కేటాయిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా భావిస్తున్న ఈ పథకాన్ని ఈ నెల 18న అచ్చంపేట నియోజకవర్గం అమ్రాబాద్ మండలం మాచారం గ్రామంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు చేతుల మీదుగా లాంఛనంగా ప్రారంభించడానికి గిరిజన సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో అన్ని ఏర్పాట్లు చేస్తున్నారు. రాష్ట్ర ఆర్థిక ముఖ్య కార్యదర్శి సందీప్ కుమార్ సుల్తానియా పర్యవేక్షణలో ఈ పథకం ప్రారంభోత్సవానికి సంబంధించిన ఏర్పాట్లను అధికారులు శరవేగంగా నిర్వహిస్తున్నారు.2006 సంవత్సరంలో యూపీఏ ప్రభుత్వం ఆర్ఓఎఫ్ఆర్ యాక్టు తీసుకొచ్చింది.ఈ చట్టం ప్రకారం తెలంగాణ రాష్ట్రంలో 6 లక్షల 69వేల ఎకరాలకు పట్టాలు ఇచ్చారు. గత దశాబ్ద కాలం అధికారంలో ఉన్న గత పాలకులు గిరిజన రైతులుకు సాగునీరు అందించడం, మంచి పంటలు పండించడానికి తగిన సహాయం చేయడానికి ఎలాంటి పథకాన్ని తీసుకు రాలేదని కాంగ్రెస్ వర్గాలు పేర్కొంటున్నాయి. ఇందిరమ్మ రాజ్యంలో అధికారంలోకి వచ్చిన ప్రజా ప్రభుత్వం అడవిలో పుట్టి అడివిలో పెరిగి అడవినే జీవనాధారం చేసుకుని బతుకుతున్న గిరిజనుల ఆర్థిక జీవన ప్రమాణాలు పెంచడానికి ఆలోచన చేసి ఆర్ఓఎఫ్ఆర్ చట్టం ద్వారా భూ పట్టాలు ఇచ్చిన గిరిజన రైతులు పంటలు పండించుకోవడానికి ఇందిరా సౌర గిరి జిల్లా వికాసం కొత్త పథకాన్ని తీసుకొచ్చింది.

# సిఎం రేవంత్ తప్పు ఒప్పుకోవాలి: కెటిఆర్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,మే15:** హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ కంచ గచ్చిబౌలి భూముల వ్యవహారంలో రేవంత్ రెడ్డి తన తప్పు ఒప్పుకోవాలి అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ డిమాండ్ చేశారు. సుప్రీంకోర్టు విచారణ సందర్భంగా అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేస్తూ చేసిన వ్యాఖ్యలపై కేటీఆర్ స్పందించారు. ప్రభుత్వం తరపున వాదిస్తున్న అడ్వకేట్‌ను సుప్రీంకోర్టు హెచ్చరించింది. కంచ గచ్చిబౌలి అడవుల విధ్వంసానికి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శితో పాటు పలువురు అధికారులను జైలుకు పంపించాలా అంటూ హెచ్చరించింది. రేవంత్ రెడ్డి చేసిన తప్పులకు తెలంగాణ ప్రభుత్వ అధికారులు శిక్ష ఎదుర్కొనే పరిస్థితి నెలకొంది. తెలంగాణ ప్రభుత్వ అధికారులకు సుప్రీంకోర్టు హెచ్చరికలు జారీ చేసింది. రేవంత్ రెడ్డి మూర్ఖత్వం వల్ల అధికారులు జైలుకు వెళ్లాల్సి వస్తుంది. వీటన్నింటికీ తాను బాధ్యుడిని కాదని రేవంత్ రెడ్డి తప్పించుకునే అవకాశం లేదు అని కేటీఆర్ పేర్కొన్నారు రేవంత్ రెడ్డి సుప్రీంకోర్టు చేసిన వ్యాఖ్యలపై, కంచ గచ్చిబౌలి వ్యవహారంలో చేసిన తప్పులను ఒప్పుకోవాలి. వందల బుల్డోజర్లతో ధ్వంసం చేసిన కంచ గచ్చిబౌలి అడవులను తిరిగి పునరుద్ధరించాలి. లేకుంటే రేవంత్ రెడ్డికి కోర్టు శిక్షలు తప్పవు. కంచ గచ్చిబౌలి భూములను అమ్మి పది వేల కోట్ల రూపాయల స్కాం చేయడం ముమ్మాటికి అవినీతి, నమ్మక ద్రోహమేనని వ్యాఖ్యానించారు. సెలవు దినాల్లో బుల్డోజర్లను పంపి అడవులను ధ్వంసం చేయడం ముమ్మాటికి పర్యావరణ చట్టాల ఉల్లంఘనే అవుతుందన్నారు. రేవంత్ రెడ్డి బాధ్యతారాహిత్య చర్యల ఫలితంగా పర్యావరణానికి తీవ్ర నష్టం కలిగిందని, ఇప్పటికైనా రేవంత్ రెడ్డి తాను సృష్టించిన విధ్వంసానికి, తన బాధ్యతారాహిత్యానికి, చేసిన పది వేల కోట్ల స్కాంకు బాధ్యత వహించాలి అని కేటీఆర్ డిమాండ్ చేశారు.

# 4 ఎకరాలకు పైబడిన వారికి.. త్వరలో రైతు భరోసా జమ

**హైదరాబాద్, మే 14, ప్రభాతవార్త:** రైతు భరోసా రాని వారికి తెలంగాణ ప్రభుత్వం శుభవార్త అందించింది. త్వరలోనే వారి ఖాతాల్లో డబ్బు జమ అవుతుందని తెలిపింది. అయితే కొంతమంది రైతులకు రైతు భరోసా స్కీమ్ డబ్బులు రాకపోవడానికి రెండు కారణాలు ఉన్నాయి. ఒకటి అనర్హులైన రైతులకు డబ్బు జమ కాలేదు. రెండోది నాలుగు ఎకరాలకు మించి పొలం ఉన్న రైతులకు కూడా డబ్బు జమ కాలేదు. ఇప్పుడు ప్రభుత్వం ఆ ప్రక్రియను మొదలుపెట్టింది. స్వయంగా రైతుల అకౌంట్లో డబ్బు జమ చేసేందుకు సిద్ధం అయ్యింది. కాగా తెలంగాణలో గత బీఆర్ఎస్ సర్కార్ రైతు బంధు స్కీమును బాగా అమలు చేసింది. అర్హులైన రైతులకు ఎకరానికి రూ. 10వేల చొప్పున అందించింది. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే రైతు బంధు కింద ఒక విడత డబ్బు ఇచ్చి ఆ తర్వాత ఈ స్కీమును పెండింగ్‌లో ఉంచింది. ప్రస్తుత కాంగ్రెస్ సర్కార్ రైతు బంధు స్థానంలో రైతు భరోసా స్కీమును ఈ ఏడాది జనవరి 26న ఎకరానికి రూ.12 వేల చొప్పున జమ చేయడం ప్రారంభించింది. కానీ లబ్దిదారులందరి అకౌంట్లలో ఒకేసారి డబ్బు జమ చేయలేదు. ముందుగా ఒక ఎకరం ఉన్న రైతులకు డబ్బు ఇచ్చారు. తర్వాత 2 ఎకరాలు, 3ఎకరాలు, 4 ఎకరాలు ఉన్నవారికి ఇచ్చారు. ఆ తర్వాత 4 ఎకరాల కంటే ఎక్కువ పొలం ఉన్నవారికి డబ్బు జమ చేయలేదు. దీంతో ఆ రైతులంతా తమకు ఎప్పుడు ఇస్తారని ఎదురుచూస్తున్నారు. ఇప్పుడు వారికి జమ చేసేందుకు సిద్ధమైంది.

# కస్టమర్లను ముంచిన చేతన్ జ్యుయెలర్స్

## 10 కోట్ల విలువైన బంగారం, అభరణాలతో నితీష్‌జైన్ పరార్

**హైదరాబాద్ (కొంపల్లి), మే 15, ప్రభాతవార్త:** హైదరాబాద్ నగరంలోని బాచుపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని ప్రగతి నగర్లో భారీ మోసం వెలుగులోకి వచ్చింది. చేతన్ జువెలర్స్ పేరుతో నగల వ్యాపారం నిర్వహిస్తున్న నితీష్ జైన్ అనే వ్యక్తి సుమారు రూ. 10 కోట్ల విలువైన బంగారం, ఆభరణాలతో పరారయ్యాడు. దీంతో మోసపోయిన కస్టమర్లు బాచుపల్లి పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. బాధితులు తెలిపిన వివరాల ప్రకారం, నితీష్ జైన్ గత కొంతకాలంగా కస్టమర్ల నుండి బంగారాన్ని తీసుకుని ఆభరణాలు తయారు చేసి విక్రయిస్తున్నాడు. కస్టమర్లకు నమ్మకం కలిగించిన తర్వాత, మే 10వ తేదీ నుండి షాపును తెరవకుండా అకస్మాత్తుగా కనిపించకుండా పోయాడు. దీంతో ఆందోళన చెందిన బాధితులు షాపు వద్దకు చేరుకుని చూడగా అది మూసి ఉంది. ఈ మోసంతో కేవలం కస్టమర్లే కాకుండా, జైన్‌కు బంగారాన్ని అప్పుగా ఇచ్చిన ఇతర నగల వ్యాపారులు కూడా లబోదిబోమంటున్నారు. అంతేకాకుండా, కొంతమంది వ్యక్తులు బంగారాన్ని తాకట్టు పెట్టి అధిక వడ్డీలకు జైన్‌కు నగదు ఇచ్చినట్లు తెలుస్తోంది. నితీష్ జైన్ వివిధ రకాల స్కీములు పెట్టి కూడా అమాయక ప్రజలను మోసం చేశాడని బాధితులు ఆరోపిస్తున్నారు. నిందితుడు నితీష్ జైన్ కేపీహెచ్బీ కాలనీ, బాచుపల్లి పరిధిలో తన వ్యాపారాన్ని కొనసాగిస్తూ ఈ మోసానికి పాల్పడ్డాడు. బాధితుల ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు. నితీష్ జైన్ కోసం ప్రత్యేక బృందాలు గాలిస్తున్నాయి.


పరారీలో ఉన్న నితీష్ జైన్

# 'మెట్రో' ఛార్జీలు పెంపు

## రేపటి నుంచి కొత్త ధరలు అమలు

**హైదరాబాద్, మే 15, ప్రభాతవార్త:** మెట్రో రైలులో ప్రయాణించే ప్రయాణికులకు ఎల్ అండ్ టీ సంస్థ షాకింగ్ న్యూస్ చెప్పింది. మెట్రో రైలు ఛార్జీలు పెంచుతున్నట్లు హైదరాబాద్ మెట్రో రైలు సంస్థ గురువారం ప్రకటించింది. ఇకపై మెట్రో రైలు టికెట్ ధర కనిష్టంగా రూ.12 కాగా.. గరిష్టంగా రూ.75గా పెరగనుంది. ప్రస్తుతం మెట్రో రైలులో టికెట్ కనిష్ట ధర రూ. 10.. గరిష్టంగా రూ.60గా ఉంది. ఈ పెంచిన ధరలు మే 17వ తేదీ నుంచి అమల్లోకి వస్తాయని హైదరాబాద్ మెట్రో రైలు సంస్థ గురువారం విడుదల చేసిన ఓ ప్రకటనలో వెల్లడించింది. మెట్రో ఛార్జీలు ఇలా.. మొదటి 2 స్టాపుల వరకు రూ.12లు ఛార్జిగా ఉండనుంది. అలాగే 2 నుంచి 4 స్టాపుల వరకు రూ.18 ఛార్జి,4 నుంచి 6 స్టాపుల వరకు రూ.30 ఛార్జి, 6 నుంచి 9 స్టాపుల వరకు రూ.40 ఛార్జి, 9 నుంచి 12 స్టాపుల వరకు రూ.50 ఛార్జి, 12 నుంచి 15 స్టాపుల వరకు రూ.55 ఛార్జి, 15 నుంచి 18 స్టాపుల వరకు రూ.60 ఛార్జి, 18 నుంచి 21 స్టాపుల వరకు రూ.66 ఛార్జి, 21 నుంచి 24 స్టాపుల వరకు రూ.70 ఛార్జి,26 కి.మీ నుంచి ఆపై స్టాప్‌లకు రూ.75లు చొప్పున వసూలు చేస్తారు.


పోలీసు సిబ్బందిని అభినందిస్తున్న ఎసిపి శ్రీకాంత్‌గౌడ్

# నకిలీ పత్రాలతో దుబాయ్ పంపిస్తున్న ముఠా అరెస్ట్

## గుట్టురట్టు చేసిన ఎయిర్‌పోర్ట్ పోలీసులు

**హైదరాబాద్ (శంషాబాద్) మే 15, ప్రభాతవార్త :** నకిలీ పత్రాలు సృష్టించి విద్య సరిగా లేని కూలీలను విదేశాల్లో ఎక్కువ డబ్బులు వస్తాయని వారిని నమ్మించి వీసాలు ఇప్పించి దుబాయ్ దేశానికి పంపిస్తున్న ముఠాలో ఇద్దరి సభ్యులను శంషాబాద్ ఎయిర్పోర్ట్. ఎస్ఓటి పోలీసులు పట్టుకొని రిమాండ్ కు తరలించారు.వారి వద్ద నుంచి ఏడు మొబైల్ ఫోన్లు 14 నకిలీ పత్రాలతో తయారుచేసిన పాస్పోర్టులు స్వాధీనం చేసుకున్నారు మొత్తం ముఠాలో ఐదు మంది సభ్యులు ఉండగా వీరిలో ఇద్దరిని అరెస్టు చేసి రిమాండ్ కు తరలించారు ఈ మేరకు శంషాబాద్ ఆర్జిఏ ఏర్పాటు పోలీస్ స్టేషన్ లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఏసీపీ శ్రీకాంత్ గౌడ్. ఇన్స్పెక్టర్ జే బాలరాజు వివరాలను వెల్లడించారు.వెస్ట్ గోదావరి జిల్లా పెనుగొండ గ్రామానికి చెందిన అంజి, గోపాల్, బాలాజీ, శివకుమార్, సత్యనారాయణ అనే ఐదుగురు ఒక ముఠాగా ఏర్పడి గ్రామీణ ప్రాంతాల్లో చదువులేని కూలీలకు దుబాయ్ పంపిస్తే మీరు ఎక్కువ డబ్బులు సంపాదించవచ్చని ఆశ చూపి మొదట వర్కింగ్ వీజాతో పంపిస్తారు ఆ తర్వాత ఆ వీసాలను రద్దు చేసి వాటి స్థానంలో విసిటింగ్ వీసాలు తయారు చేసే తమ బంధువుల దగ్గ రికి వెళ్తామని నమ్మబలికి ఏర్పోర్ట్ నుంచి దుబాయ్ పంపుతారు.ఇలా 8 మందిని ఎయిర్‌పోర్టు నుంచి విదేశాలకు పంపిస్తున్నారని తెలిసి ఎయిర్ పోర్టు పోలీసులు ఎస్వోటీ పోలీసులు కలిసి ప్రత్యేకంగా తనిఖీలు చేసి ఈ ముఠాను పట్టుకున్నారు. నిందితులను చాకచక్యంగ పట్టుకున్న ఎస్సై యు ఎస్.సిద్దేశ్వర్. ఎస్సై శంకర్. కానిస్టేబుళ్లు రవికుమార్. నరేందర్. శివ కుమార్. తదితర సిబ్బందిని ఏసిపి శ్రీకాంత్ గౌడ్ అభినందించారు. వారికి ప్రత్యేక రివార్డును ఏసీపీ శ్రీకాంత్ గౌడ్ ఇన్‌స్పెక్టర్ బాలరాజు అందజేశారు.

# ఎమ్మెల్యే కౌశిక్‌రెడ్డిపై అట్రాసిటీ కేసు నమోదు

**హైదరాబాద్ (పంజగుట్ట), మే 15, ప్రభాతవార్త:** బిఆర్ఎస్ శాసనసభ్యుడు పాడి కౌశిక్‌రెడ్డిపై బంజారాహిల్స్ పోలీసులు ఎస్‌సీ,ఎస్టీ అట్రాసిటీ కేసునమోదు చేశారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం..గ్రూప్ 1 పరిక్షల కుంభకోణంలో తనతో పాటు తన కోడలి ప్రమేయం ఉందంటూ కౌశిక్ రెడ్డి చేసిన ఆరోపణలపై మాజీ ఎమ్మెల్సీ సబావత్ రాములు నాయక్ సనత్‌నగర్ పోలీసులకు ఫిరానయదు చేశారు.అక్కడ జీరో ఎఫ్ఐఆర్ నమోదు చేసి బంజారాహిల్స్ పోలీసులకు కేసును అప్పగించారు. సోషల్ మీడియాలో, మీడియాలో కౌశిక్ చేసిన ఆరోపణలు తన ప్రతిష్టను దెబ్బతీశాయని, తన సామాజిక స్థితిని దెబ్బతీసేందుకు మానశిక వేదనకు గురి చేసేలా ఉన్నాయని రాములు నాయక్ ఫిర్యాదులో పేర్కొన్నారు. దీంతో పోలీసులు ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేశారు. రాములు నాయక్ ఆలిండియా బంజారా సేవా సంఘ్ రాష్ట్ర అధ్యక్షుడిగా కూడా ఉన్నారు.

# విదేశీ మహిళల కాళ్లు కడగడమా?

## తెలంగాణ ఆడబిడ్డల ఆత్మగౌరవాన్ని దెబ్బ తీశారు

## సోనియాకు లేఖ రాసిన బిఆర్ఎస్ మాజీ మంత్రులు సబిత, సునీత, సత్యవతి

## సిఎం రేవంత్ క్షమాపణ చెప్పాలని డిమాండ్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, మే 15:** తెలంగాణ ఆడబిడ్డలతో విదేశీ సుందరీమణుల కాళ్లు కడిగించిన సంఘటనలు రాష్ట్ర మహిళల ఆత్మ గౌరవాన్ని అవమానించే విధంగా ఉన్నాయని కాంగ్రెస్ అగ్ర నాయకురాలు, రాజ్యసభ సభ్యురాలు సోనియాగాంధీకి బీఆర్ఎస్ మాజీ మంత్రులు సబితా ఇంద్రారెడ్డి, సత్యవతి రాథోడ్, సునీతా లక్ష్మారెడ్డి, ఎమ్మెల్యే కోవా లక్ష్మీ లేఖ గురువారం రాశారు. ఆత్మగౌరవంతో సాధించుకున్న తెలంగాణను బానిసత్వం వైపు రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం నడిపిస్తోందని తెలిపారు. గత 18 నెలలుగా కాంగ్రెస్ ప్రభుత్వం మహిళలను అడుగడుగునా మోసం చేస్తోందని పేర్కొన్నారు.

రేవంత్ రెడ్డి ప్రభుత్వం తక్షణమే తన తీరు మార్చుకోవాలని లేఖలో స్పష్టం చేశారు. విదేశీ మహిళలకు కాళ్లు కడిగించిన ఘటన తీవ్రమైన దుమారానికి, వివాదానికి దారితీస్తోందన్నారు. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్ర మహిళలకు, తల్లులకు, అక్కాచెల్లెళ్లకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. లేకపోతే రాష్ట్ర మహిళలు కాంగ్రెస్ పార్టీపై తిరగబడే పరిస్థితి వస్తుందని హెచ్చరించారు. మిస్ వరల్డ్ పోటీదారులు ములుగు, రామప్ప దేవాలయ పర్యటన చేపట్టారు. ఈ సందర్భంగా రామప్ప దేవాలయంలోకి వెళ్లే ముందు అందాల భామలు కాళ్లు కడుక్కొని వెళ్లారు. ఈ సందర్భంగా తెలంగాణ మహిళలు నీళ్లు పోయడం వివాదాస్పదమైంది. తెలంగాణ మహిళలతో అందాల భామల కాళ్లు కడిగించారంటూ బీఆర్ఎస్ నేతలు రాష్ట్ర ప్రభుత్వం తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. రాష్ట్రానికి ఇది తీవ్ర అవమానకరమని బీఆర్ఎస్ నేతలు ఆగ్రహం వ్యక్తం చేశారు. తాజాగా బీఆర్ఎస్ మహిళా నేతలు.. సోనియాగాంధీకి లేఖ రాశారు. ఈ వ్యవహారంపై మంత్రి సీతక్క స్పందిస్తూ బీఆర్ఎస్ నేతలపై మండిపడ్డారు. వరంగల్ జిల్లాలో అందాల భామల హెరిటేజ్ వాక్ సక్సెస్ కావడంతో బీఆర్ఎస్ నేతలు కళ్లల్లో నిప్పులు పోసుకుంటున్నారని ధ్వజమెత్తారు. కావాలనే కోడి గుడ్డు మీద ఈకలు పీకే ప్రయత్నం చేస్తున్నారని ధ్వజమెత్తారు.

# ముస్లిం వ్యక్తి ఎంతమందినైనా పెళ్లిచేసుకోవచ్చు!

## అలహాబాద్ హైకోర్టు సంచలన తీర్పు

**లక్నో, మే 15:** అలహాబాద్ హైకోర్టు కీలక తీర్పును వెలువరించింది. ముస్లిం వ్యక్తి ఎంత మందినైనా పెళ్లి చేసుకోవచ్చు అని చెప్పింది. కానీ దానికి సరైన కారణం ఉండాలన్నది. భార్యలందర్నీ ఆ వ్యక్తి సమానంగా చూసుకోవాలని కోర్టు తన తీర్పులో పేర్కొన్నది. జస్టిస్ రుణ్ కుమార్ సింగ్ దేశ్‌వాల్ నేతృత్వంలోని సింగిల్ బెంచ్ ఈ తీర్పునిచ్చింది. మొరాబాద్‌కు చెందిన జిల్లా కోర్టు ఓ పిటీషనర్‌కు సమన్లు జారీ చేసిన కేసులో అలహాబాద్ హైకోర్టు ఈ కీలక తీర్పును ఇచ్చింది. మొదటి పెళ్లి గురించి దాచి పెట్టాడని, రిలేషన్‌లో ఉన్న సమయంలో తనను లైంగికంగా వేధించాడని రెండో భార్య తన ఫిర్యాదులో పేర్కొన్నది. ముస్లిం



చట్టాల ప్రకారం ఇస్లాంలో కొన్ని సందర్భాల్లో ఒకటి కన్నా ఎక్కువ పెళ్లిళ్లు చేసుకునే సౌలభ్యం ఉన్నట్లు హైకోర్టు తెలిపింది. కానీ దీనికి కొన్ని నిబంధనలు ఉంటాయన్నది. అయితే ఖురాన్ కల్పించిన ఆ పరిమితులను ఉల్లంఘిస్తూ దుర్వినియోగం చేస్తున్నట్లు కోర్టు పేర్కొన్నది. బహుభార్యత్వాన్ని ఖురాన్ ఆమోదిస్తుందని, కానీ సరైన కారణం ఉండాలని కోర్టు చెప్పింది. ఖురాన్‌లో ఉన్న ఆ వెసులుబాటును స్వార్థ ప్రయోజనాల కోసం మగవాళ్లు వాడుకుంటున్నట్లు కోర్టు పేర్కొన్నది. షరతు ప్రకారం బహుభార్యత్వం ఆమోదయోగ్యమని కోర్టు తెలిపింది. బహుభార్యత్వాన్ని ఖురాన్ ఆమోదించడానికి ఓ కారణం ఉందని, పూర్వం ఓ దశలో చాలా మంది మహిళలు వితంతువులు అయ్యేవారని, పిల్లలు అనాథలయ్యేవారని, అరబ్ దేశాల్లో ఇలాంటి సమస్య ఎక్కువగా ఉండేదని, మదీనాలో ముస్లిం వర్గానికి తీవ్ర నష్టం జరిగిందని, ఆ దశలో బహుభార్యత్వాన్ని ఖురాన్ అంగీకరించిందని, అనాథ పిల్లలను వారి తల్లులను రక్షించే ఉద్దేశంతో ఆ ప్రతిపాదన జరిగినట్లు కోర్టు తన తీర్పులో అభిప్రాయపడింది. భార్యలందర్నీ సమానంగా చూసుకోలేని పక్షంలో ముస్లిం వ్యక్తి మరో వివాహానికి అర్హుడు కాదు అని కోర్టు చెప్పింది.

# త్రిసభ్య కమిటీతో టిజిఇజెఎసి భేటీ

## మళ్లీ కలుద్దామన్న కమిటీ ఛైర్మన్

**హైదరాబాద్, మే 15, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని ఉద్యోగులు, ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వం ఏర్పాటు చేసిన త్రిసభ్య కమిటీతో తెలంగాణ ఉద్యోగ జేఏసీ గురువారం సమావేశమైంది. ఆఫీసర్స్ కమిటీతో టిజిఈజేఏసీ సమావేశం గురువారం సాయంత్రం 4.30 నిమిషాలకు ప్రారంభం కాగా.. సుమారు గంట 45 నిమిషాల పాటు కొనసాగింది. సమావేశంలో ప్రతి అంశం పైన ఇన్ డీటెయిల్ చర్చ జరిగినట్టు ఉద్యోగ సంఘాల నేతలు తెలిపారు. సమావేశంలో జేఏసీ ఛైర్మన్ మారం జగదీశ్వర్, సెక్రటరీ జనరల్ ఏలూరిశ్రీనివాసరావు, అడిషనల్ సెక్రటరీ జనరల్ పి. దామోదర్ రెడ్డి, కోఛైర్మన్లు తదితరులు పాల్గొన్నారు. సమావేశంలో మొత్తం 57 అంశాలపై విడివిడిగా మొదటి సమావేశంలో ఇచ్చిన నోట్స్ దాన్ని ఏరకంగా సొల్యూషన్ ఇవ్వాలి అదనంగా ప్రతి అంశాన్ని లోతుగా చర్చించినట్టు జేఏసీ నేతలు తెలిపారు. ఇప్పుడు తీసుకున్న వివరణలను ఆ అంశానికి సంబంధించిన డిపార్ట్‌మెంట్‌తో చర్చించి నిర్ణయాలు తీసుకుంటామని త్రిసభ్య కమిటీ సభ్యులు జేఏసీ నేతలకు తెలిపారు. నాలుగైదు రోజుల్లో తిరిగి మరోసారి సమావేశం అవుదామని.. ఆ తరువాత కమిటీ ప్రతిపాదనలను కేబినెట్ సబ్‌కమిటీ పంపించే యోచనలో అధికారుల కమిటీ ఉన్నట్టు తెలుస్తోంది.

# సాగునీటి వాటా కృష్ణాబేసిన్‌లోనే వినియోగించాలి

## కృష్ణాబేసిన్ బయట 360టిఎంసిల కృష్ణానీటిని నిల్వచేస్తున్న ఆంధ్రప్రదేశ్

### కెడబ్ల్యుడిటి-2లో వాదన విన్పించిన తెలంగాణ

**హైదరాబాద్, మే 15, ప్రభాతవార్త:** ఆంధ్రప్రదేశ్ రాజధాని ప్రాంతీయ అభివృద్ధి ప్రాధికారసంస్థ (సిఆర్‌డిఎ) పరిధిలో కలిగి ఆయకట్టు ప్రాంతం పట్టణీకరణ చెందుతున్న క్రమంలో వ్యవసాయక్షేత్రాలకు వినియోగించే సాగునీటి అవసరాలు తగ్గిపోతున్న దృష్టా ఆ మిగులు నీటిని కృష్ణాబేసిన్‌లో మాత్రమే వినియోగించాలని తెలంగాణ ప్రభుత్వం సీనియర్ కౌన్సిల్ వైద్యనాథన్ కోరారు. గురువారం ఢిల్లీలో కెడబ్ల్యుడిటి-2 ముందు వైద్యనాథన్ తెలంగాణ వాదనను వినిపిస్తూ నాగార్జునసాగర్ కుడి, ఎడుమ కాలువ పరిధిలో, అదే విధంగా కృష్ణాడెల్టా ఆయకట్టులో సాగుభూమి ఎపి క్యాపిటల్ రీజియన్ డెవలప్‌మెంట్ అథార్టి పరిధిలో సాగుభూములు పట్టణీకరణ కారణంగా సాగేతరభూమిగా మారుతున్నదృష్టా సాగునీటి అవసరాలు పున:మదింపు చేయాల్సిన అవసరం ఉందని కెడబ్ల్యుడిటి -2ఛైర్మన్ బ్రిజేష్‌కుమార్, సభ్యులు జస్టిస్ రామ్‌మోహన్‌రెడ్డి,జస్టిస్ తాళపత్ర ముందు ఆయన తన వాదన విన్పించారు. పులిచింతల,నాగార్జునసాగర్ ఎడమ కాలువ పరిధిలో కూడా సాగువిస్తీర్ణం సిఆర్‌డిఎ పరిధిలో ఉందని తెలిపారు. ఆంధ్రప్రదేశ్ గత 11 సంవత్సరాలుగా కృష్ణ బేసిన్ బయట ప్రాజెక్టులకు కృష్ణానీటిని తరలించి వినియోగిస్తున్నదని ఆయన వివరించారు. పెన్నా,ఇతర బేసిన్‌లకు సుమాఉ360టిఎంల నీటిని తరలిస్తున్నారని 1.4రెట్లు నీటినిల్వ చేసుకొనే మౌళిక వసతులు అక్కడ వున్నాయని ఆయన తెలిపారు.ఇదికాకుండా 150టిఎంసిలను తరలించేందుకు బొల్లపల్లి రిజర్వాయర్ కూడా ప్రతిపాదించారని ఆయన వివరించారు. సాగునీటిని శాస్త్రీయంగా గణన చేయాలని దానికి అనుగుణంగా నీటి కేటాయింపులు చేపట్టాలని డాక్టర్ పళనిస్వామి కెడబ్ల్యుడిటికి తెలంగాణకు మద్దతు ఇచ్చిన అఫిడవిట్ పై కూడా వాదన విన్పించారు. కృష్ణాబేసిన్ బయటకు కృష్ణానీటిని తరలించవద్దని కృష్ణాబేసిన్ అవసరాలను మాత్రమే తీర్చినాక ఇతర బేసిన్‌లకు నీటిని విడుదల చేయాలని కోరారు. కేసు శుక్రవారంకు వాయిదా వేశారు.

# నాణ్యమైన నిర్మాణాలకు నైపుణ్యత అవసరం

## అమరావతిలో న్యాక్ ఏర్పాటు ప్రభుత్వం చర్యలు

### విజయవాడ ఎంపి కేశినేని శివనాథ్ (చిన్ని)

**హైదరాబాద్, మే 15, ప్రభాతవార్త:** నిర్మాణ రంగంలో నిర్మాణాలు నాణ్యంగా కట్టాలంటే నైపుణ్యత సాధించిన భవన నిర్మాణ కార్మికులతో పాటు అవసరమైన సిబ్బంది అవసరమని విజయవాడ ఎంపి కేశినేని శివనాథ్ (చిన్ని) అన్నారు. హైదరాబాద్ మాదాపూర్‌లోని నేషనల్ అకాడమీ ఆఫ్ కన్స్ట్రక్షన్ (ఎన్ఏసి)ను ఎంపి కేశినేని శివనాథ్ (చిన్ని) గురువారం ఏపీ బిల్డింగ్ అదర్ కనస్ట్రక్షన్ వర్కర్స్ అడ్వయిజరీ కమిటీ (ఎ.బి.ఎ.వో.సి. డబ్ల్యూ.ఎ.సి) ఛైర్మన్ గొట్టుముక్కల రఘు రామరాజు, ఎపి న్యాక్ అధికారులతో కలిసి సందర్శించి ఆ సంస్థ పనితీరును పరిశీలించారు. ఈసందర్భంగా ఆబృందానికి తెలంగాణ న్యాక్ ట్రైనింగ్ డైరెక్టర్ శాంతిశ్రీ ఘనస్వాగతం పలికారు. ఈసందర్భంగా నేషనల్ నాక్‌లో ఇంజనీర్ విద్యార్థులు, నిరుద్యోగులు, భవన నిర్మాణ కార్మికుల కోసం స్కిల్ డెవలప్మెంట్ సెంటర్‌లో ఇస్తున్న శిక్షణ కార్యక్రమాలను వివరించారు. ఈ సందర్భంగా ఎంపి కేశినేని చిన్ని మాట్లాడుతూ అమరా వతిలో ముఖ్య మంత్రి చంద్రబాబు నా యుడుకి నేషనల్ అకా డ మీ ఆఫ్ కన్స్ట్రక్షన్ ఏర్పా టు చేయాలనే ఆలోచన వుందని, అది త్వరలోనే కార్యరూపం దాల్చనుం దన్నారు. అమరావతి రా జధాని పనులు రూ.60 వేల కోట్లతో ప్రారంభమయ్యాయనీ, అమరావతి నిర్మాణానికి ఎంతోమంది సివిల్ ఇంజనీర్లు, సివిల్ వర్కర్స్,ఎలక్ట్రీషియన్స్, ప్లంబర్స్ అవసరం వుందన్నారు. న్యాక్‌లో శిక్షణ పొంది నైపుణ్యం సంపాదించిన వర్కర్స్ వుంటే అద్భుతమైన రాజధాని తయారు అవుతుందన్నారు. ఎపికి ఇలాంటి ఇన్ స్టిట్యూట్ వచ్చే వరకు న్యాక్ సపోర్ట్ అందించాలని అధికారులను కోరారు. నిర్మాణ రంగంలో మెరుగైన అవకాశాలు అందుకునేందుకు చదువు లేని వారి దగ్గర నుంచి సివిల్ ఇంజినీరింగ్ పూర్తి చేసిన యువతకు ఉపాధి కల్పించటంలో నాక్ వారిధిగా నిలుస్తుందన్నారు. నాక్‌లో శిక్షణ పూర్తి చేసిన యువకులు దేశ విదేశాల్లో అవకాశాలు అందుకుంటున్నారన్నారు. కార్యక్రమంలో తెలంగాణ న్యాక్ ట్రైనింగ్ డైరెక్టర్ శాంతిశ్రీ,సి.టి.టి.ఐ. ఎమ్.రాజిరెడ్డి, ఎపి న్యాక్ రీజనల్ డైరెక్టర్ పి.మురళీధర్, న్యాక్ తెలంగాణ డిప్యూటీ డైరెక్టర్ ఎన్.రాజు, ట్రైనింగ్ అసిస్టెంట్ డైరెక్టర్ ఎమ్.డి.అన్వర్ బిన్ మహ్మమద్ పాల్గొన్నారు


కేశినేని చిన్నిని సన్మానిస్తున్న తెలంగాణ న్యాక్ ట్రైనింగ్ డైరెక్టర్ శాంతిశ్రీ

# గాలి జనార్ధన్‌రెడ్డికి మళ్లీ చుక్కెదురు

## స్పెషల్ కేటగిరీ పిటిషన్‌ను కొట్టివేసిన సిబిఐ కోర్టు

### చంచల్‌గూడ జైలుకు తరలించాలని ఆదేశాలు

**హైదరాబాద్, మే 15, ప్రభాతవార్త:** నేరాలు రుజువైన వారందరూ కోర్టుకు సమానులే. ఎవరికీ కూడా స్పెషల్ కేటగిరి ఉండదని సీబీఐ కోర్టు తేల్చిచెప్పింది. ఓబులాపురం గనుల మైనింగ్‌కేసులో అరెస్ట్ అయి ఖైదీగా ఉన్న కర్ణాటక మాజీ మంత్రి గాలిజనార్దన్‌రెడ్డి ప్రత్యేక కేటగిరి కోరుతూ దాఖలు చేసిన పిటిషన్ కొట్టివేసింది. కేసులో అభియోగాలు నిరూపితం కావడంతో ఖైదీగా పరిగణించడంతో ప్రత్యేక సౌకర్యాలు వర్తించవని స్పష్టం చేసింది. గతంలో వైఎస్ రాజేఖర్‌రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో గనుల కుంభకోణం దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించింది తెలిసిందే. ఈ కేసులో ఆయనతో పాటు నల్గురిని కూడా ఇటీవల నేరస్తులని తీర్పు ఇచ్చి ఏడేళ్ల జైలు శిక్ష, ఒక్కొరికి రూ.లక్ష చొప్పున జరిమాన విధించింది. ఇదిలా ఉండగా గతంలో మంత్రి, ఐఎస్ అధికారిలను నిర్ధోషులుగా విడుదల కాగా.. అక్రమాలకు ప్రధాన సూత్రదారిగా గాలి జనార్ధన్‌రెడ్డితో పాటు పీఏ మెహ్ఫాజ్‌అలీఖాన్, ఓఎంసీ కంపెనీ ఎండీ బీవీ శ్రీనివాస్,రెడ్డి, మైనింగ్ డిపార్ట్‌మెంట్ డైరెక్టర్ వి,డి. రాజగోపాల్‌లు గతంలోనే బెయిల్‌పై ఉన్నారు. నేరస్తులుగా రుజువు కావడంతో వారు చంచల్‌గూడ జైల్లో శిక్ష అనుభవిస్తున్నారు. ఈ క్రమంలోనే స్పెషల్ కేటగిరిని కేటాయించాలని కోర్టును అభ్యర్థించారు.


గాలి జనార్ధన్‌రెడ్డి

# సైబర్ భద్రతకు 'గూగుల్ క్లౌడ్స్ ఒప్పందం

**హైదరాబాద్, మే 15, ప్రభాతవార్త:** సైబర్‌నేరాలు అంతకంతా మించి పోతున్నాయి. రూ.కోట్లలో అమాయకులు నష్టపోతున్నారు. దీనికి అడ్డుకట్ట వేసేందుకు సాధ్యపడడం లేదు. విద్యావంతులుసైతం సైబర్‌నేరస్తుల వలలోకి చిక్కుతున్నారంటే ఏమేరకు మోసాలకు పాల్పడుతున్నారో అర్థమవుతుంది. నేరాలను కట్టడి చేసేందుకు గూగుల్‌క్లౌడ్ సరైన నియంత్రణ అని రాష్ట్ర సైబర్ సెక్యూరిటి బ్యూరో భావించింది. దీంతో ఆ సంస్థతో గురువారం ఒప్పందం చేసుకున్నట్లు బ్యూరో డైరెక్టర్ శిఖాగోయెల్ తెలిపారు. సైబర్ నేరాలను ముందస్తుగా గుర్తించడంతో మోసాలకు అవకాశం ఉండదన్నారు.

# ముగిసిన డిఇఇసెట్ దరఖాస్తు గడువు

**హైదరాబాద్, మే 15, ప్రభాతవార్త:** రాష్ట్రంలో రెండేళ్ల డిఈడి కోర్సులో ప్రవేశానికి నిర్వహించే డీఈఈసెట్-2025కి దరఖాస్తు గడువు గురువారంతో ముగిసింది. దరఖాస్తు గడువు గురువారం అర్థరాత్రి వరకు ఉండగా.. సాయంత్రం వరకు సుమారు 39వేల దరఖాస్తులు వచ్చినట్టు అధికారులు తెలిపారు. గతంలో కంటే ఈసారి దరఖాస్తులు ఎక్కువగా వచ్చాయి. రాష్ట్ర విభజన తర్వాత అత్యధికంగా 2018లో 32,783 దరఖాస్తులు రాగా..ఈ ఏడాది ఆ సంఖ్య మరింత పెరిగింది. డిఈఈసెట్-2025ని ఈ నెల 25వ తేదీన నిర్వహించనున్నారు.

# పిసిసి చీఫ్ ఇంట్లోనే ఇద్దరికి రెండు పదవులు

## ఏం చేసిందని విజయశాంతికి పదవిచ్చారు?

### గాంధీభవన్‌లో ధర్నా చేసిన మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు

**హైదరాబాద్,మే 15,ప్రభాతవార్త:** ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి టిపిసిసి చీఫ్ మహేష్‌కుమార్‌గౌడ్ సహకరించడంలేదని ఇటీవల పార్టీలోకి వచ్చిన వారికి అధిక ప్రాధాన్యత ఇస్తున్నారని తెలంగాణ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు మొగిలి సునీతారావు ఆరోపించారు. గురువారం విలేఖరులతో ఆమె మాట్లాడుతూ విజయశాంతి ఏం చేసిందని పదవిచ్చారని టిపిసిసిసి చీఫ్‌పై ఆమె మండిపడ్డారు.టిపిసిసి చీఫ్ కావాలనే తనను లక్ష్యంగా చేసుకున్నారని ఆరోపించారు. అధికారంలో ఉన్నా, ప్రతిపక్షంలో కాంగ్రెస్ సిద్ధాంతాలకు కట్టుబడి పార్టీ సంస్థాగత అభివృద్ధికి పార్టీనే నమ్ముకొని పనిచేసినవారికి రాష్ట్ర అధినాయకత్వం పూర్తిగా విస్మరిస్తున్నదని ఆమె ఆవేదన చెందారు. ఎన్నో ఏళ్ళుగా కుటుంబం బాధ్యతలను సైతం పక్కనపెట్టి పార్టీకోసం పనిచేశానని సరైన గుర్తింపు ఇవ్వలేదని ఆవేదన చెందారు. నాలా ఎందరో పార్టీకోసం పనిచేశారని వారిని కాదని, అధికారంలోకి వచ్చాక అవకాశవాదులకు ఏ ఎండకు ఆ గొడుగుపట్టేవారికి పదవులు కట్టబెడుతున్నారని ఇదే విషయంపై తాను గాంధీభవన్‌లో టిపిసిసి చీఫ్ చాంబర్ ఎదుట బైఠాయించి ప్రశ్నిస్తే తప్పేంటని ఆమె నిలదీశారు. పార్టీలో ఉన్న 30 మంది మహిళలకు పదవులు ఇస్తారని చెప్పారని ఇప్పుడేమో కేవలం ఇద్దరికి మాత్రమే ఇస్తామని అనడం సరైన నిర్ణయం కాదని ఆమె తప్పుపట్టారు.

# హత్య కేసులో నిందితుడిని అరెస్టు..

## రిమాండ్‌కు తరలించిన పోలీసులు

**హైదరాబాద్ (కెపిహెచ్‌బి కాలనీ), మే 15, ప్రభాతవార్త:** కేపీహెచ్బీ పోలీస్ స్టేషన్‌లో ఈ నెల 12వ తేదీన జరిగిన హత్య కేసులో నిందితుడిని కేపీహెచ్బీ పోలీసులు అరెస్ట్ చేసి గురువారం రిమాండ్‌కు తరలించారు. కేపీహెచ్బీ పోలీస్ స్టేషన్‌లో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో బాలానగర్ డీసీపీ సురేష్‌కుమార్, ఏసీపీ శ్రీనివాస్ రావు, సీఐ రాజశేఖర్ రెడ్డిలు వివరాలు వెల్లడించారు. ఈ నెల 12న కేపీహెచ్బీ కాలనీ సర్దార్‌పటేల్ నగర్‌లోని కేఎస్‌ఆర్ ఎన్‌క్లేవ్ అపార్ట్‌మెంట్ వద్ద కల్ల వెంకటరమణ(32)ను ఓ యువకుడు కత్తితో దాడి చేసి హత్య చేసినట్లు వచ్చిన ఫిర్యాదుతో పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. ఆంధ్రప్రదేశ్‌కు చెందిన పంపెన అయ్యప్ప స్వామి అలియాస్ పవన్ కుమార్(27) తన మిత్రులు గుబ్బ శివరామకృష్ణ(20), రాజమహేంద్రపు అనిల్ (19), నంబిగారి సాయికుమార్ (20), ఓ మైనర్ బాలుడితో కలిసి పథకం ప్రకారం వెంకటరమణను హతనయ చేసినట్లు గుర్తించారు. పవన్ కొన్ని సంవత్సరాల క్రితం శ్రావణి సంధ్య అనే యువతిని ఇష్టపడ్డాడు. ఈ విషయమై యువతి కుటుంబ సభ్యులతో పెళ్లి సంబంధం ప్రస్తావన తీసుకురాగా యువతి తల్లి నిరాకరించింది. ఆ యువతిని పెళ్లి చేసుకున్న వెంకటరమణపై కక్ష పెంచుకున్న పవన్ ఎలాగైన వెంకటరమణను అంతమొందించి యువతికి దగ్గర కావాలని నిర్ణయించుకున్నాడు.

ఈ క్రమంలో గత కొన్ని నెలల క్రితం వెంకటరమణ తన భార్య శ్రావణి సంధ్యతో కలిసి కేపీహెచ్బీ కాలనీలో నివాసం ఉంటున్నట్టు తెలుసుకున్న పవన్ వెంకటరమణ ఇంటి చుట్టు రెక్కి నిర్వహించాడు. ఈ నెల 12వ తేదీన వెంకటరమణ సర్దార్ పటేల్ నగర్‌లోని కేఎస్‌ఆర్ ఎన్‌క్లేవ్‌లోని తన తోడల్లుడి ఇంటికి వచ్చాడని తెలుసుకుని తన మిత్రులు గుబ్బ శివరామకృష్ణ (20), రాజమహేంద్రపు అనిల్ (19), నంబిగారి సాయికుమార్ (20), మైనర్ బాలుడితో కేఎస్‌ఆర్ ఎన్‌క్లేవ్ అపార్టుమెంట్ వద్దకు చేరుకుని పక్కనే ఉన్న పార్కులో మిత్రులతో కలిసి మద్యం సేవించాడు. అప్పటికే తన వద్ద ఉన్న కత్తితో పవన్ ఒక్కసారిగా వెంకటరమణ ఛాతిలో పొడిచాడు. దీంతో వెంకటరమణ తీవ్ర రక్తస్రావంతో అక్కడికక్కడే కుప్పకూలి మృతి చెందాడు.

# టెన్త్, ఇంటర్ ఫెయిలైన వారికి ప్రత్యేక శిక్షణ

## ఉత్తీర్ణతా శాతం పెంచడానికి విద్యా శాఖ ప్రణాళిక

## ఇప్పటికే శిక్షణను ప్రారంభించిన పాఠశాల, ఇంటర్ విద్య శాఖలు

**హైదరాబాద్, మే 15, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రంలోని ప్రభుత్వ, స్థానిక సంస్థల్లో చదువుతూ టెన్త్‌లో ఫెయిలైన విద్యార్థులతోపాటు.. ప్రభుత్వ జూనియర్ కాలేజీల్లో ఇంటర్ చదివి ఫెయిలైన విద్యార్థులకు ప్రత్యేకంగా శిక్షణ ఇవ్వాలని విద్యా శాఖ నిర్ణయించింది. ఈ మేరకు ఇప్పటికే డిఈవోలు, డిఐఈవోలకు విద్యా శాఖ ఉన్నతాధికారులు ఆదేశాలు జారీ చేశారు. ఈ నేపథ్యంలో పాఠశాల విద్య డైరక్టర్ ఈవి నరసింహారెడ్డి రాష్ట్రంలోని ప్రభుత్వ, స్థానిక సంస్థల్లో చదివి ఫెయిలైన 10వ తరగతి విద్యార్థులు ఉత్తీర్ణులయ్యేలా ప్రత్యేక శిక్షణ ఇప్పించాలని ఆదేశించారు. ఈ మేరకు జిల్లాలకు రాష్ట్రస్థాయి అధికారులను స్పెషల్ ఆఫీసర్లుగా నియమిస్తూ ఉత్తర్వులు సైతం జారీ చేశారు. 10వ తరగతిలో ఫెయిలైన విద్యార్థులు ఉత్తీర్ణులయ్యేలా చర్యలు తీసుకుంటూనే రాష్ట్రంలో నిర్వహించాల్సిన బడిబాట, టీచర్ ట్రెయినింగ్, సమ్మర్ క్యాంప్స్, ఎఫ్ఎల్ఎన్ ప్రోగ్రామ్స్, టాస్ ఎన్‌రోల్‌మెంట్ తదితర అంశాలను మానీటరింగ్ చేసేలా చూడాలని ఆదేశించారు. ప్రత్యేకంగా జూన్ 3 నుంచి 13 వరకు జరగనున్న ఎస్ఎస్‌సి అడ్వాన్స్‌డ్‌సప్లిమెంటరీ పరీక్షల్లో ఫెయిలైన విద్యార్థులు తిరిగి పాసై ఉత్తీర్ణతా శాతం పెరిగేలా చర్యలు తీసుకోవడానికి తగిన ప్రణాళికతో ముందుకెళుతున్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 10వ తరగతి వార్షిక పరీక్షలను మార్చి 25 నుంచి ఏప్రిల్ 4 వరకు నిర్వహించిన సంగతి తెలిసిందే. పరీక్షలకు 11,554 పాఠశాలల నుంచి 5,07,107 మంది హాజరు కాగా .... వారిలో రెగ్యులర్ విద్యార్థులు 4,96,374 మంది ఉండగా.. అందులో 4,60,519 మంది పాసయ్యారు. జూన్ 03 నుంచి 13 వరకు అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ పరీక్షలను నిర్వహించనున్నారు. ఇక రాష్ట్రంలోని ప్రభుత్వ జూనియర్ కాలేజీల్లో చదివి ఇంటర్‌లో ఫెయిలైన విద్యార్థులను సైతం పాస్ చేసేలా ఇంటర్ విద్య శాఖ చర్యలు తీసుకుంటోంది. ప్రభుత్వ జూనియర్ కాలేజీల్లో చదివి ఫెయిలైన విద్యార్థులకు ప్రత్యేక క్లాసులను నిర్వహిస్తోంది. ఫెయిలైన విద్యార్థులు తక్కువగా ఉన్నచోట వారితో ఒక వాట్సాప్ గ్రూప్ ఏర్పాటు చేసి.. వారికి ఆన్‌లైన్‌లో క్లాసులను బోధించేలా ఇంటర్ విద్యా శాఖ ప్లాన్ చేసింది. ఇప్పటికే ఇటువంటి ప్రత్యేక క్లాసుల బోధనను ప్రారంభించింది. ఈ నెల 22 నుంచి జూన్ 3 వరకు ఇంటర్ అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ పరీక్షలు ఉన్నందున.. ఇంటర్ ద్వితీయ సంవత్సరంలో ఫెయిలైన విద్యార్థులు పాసయ్యేలా అలాగే మొదటి సంవత్సరంలో కొన్ని సబ్జెక్టుల్లో ఫెయిలైన విద్యార్థులు ఉత్తీర్ణులయ్యేలా క్లాసులను నిర్వహిస్తున్నారు. రాష్ట్రంలో ఇంటర్ వార్షిక పరీక్షలు మార్చి 5 నుంచి మార్చి 25 వరకు నిర్వహించగా.. రాష్ట్ర వ్యాప్తంగా ఇంటర్ పరీక్షలకు 9,97,012 మంది హాజరయ్యారు. వారిలో 6,56,099 మంది ఉత్తీర్ణత సాధించారు. ఈ నెల 22 నుంచి జూన్ 3 వరకు ఇంటర్ అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ పరీక్షలను రెండు సెషన్స్‌లలో నిర్వహించనున్నారు. ఇందుకు సంబంధించిన షెడ్యూల్‌ను ఇప్పటికే ఇంటర్ బోర్డు విడుదల చేసిన విషయం తెలిసిందే.

అనివార్యమైన యుద్ధం అంటూ ఏదీలేదు,
యుద్ధం వస్తే అది మానవ వివేక వైఫల్యం వల్లే.

-బొనార్‌లా

# 'అకాల' దెబ్బలు!

మానవుడు ఎంత సాంకేతిక పరిజ్ఞానం సంపాదించినా, ఇతర రంగాల్లో మరింత అభివృద్ధి సాధించినా, ప్రకృతి ముందు తలవంచని పరిస్థితులనుండి బయటపడలేకపోతున్నాడు. ఒకపక్క తీవ్రమైన ఎండలతో అల్లాడుతూ గుక్కెడు నీటికోసం ఎదురుచూస్తూ ఎండవేడిమి తట్టుకోలేక పదుల సంఖ్యలో ప్రజలు అసువులు బాస్తుంటే మరొకపక్క అకాల వర్షాలు అతలాకుతలం చేస్తున్నాయి. ఒక రోజుకాదు రెండు రోజులు కాదు. గత నెల రోజులుగా విడవకుండా కురుస్తున్న వర్షాలతో ముఖ్యంగా వ్యవసాయరంగం కుదేలైపోతున్నది. పిడుగుల శబ్దాలకు ప్రజలు గజగజలాడుతున్నారు.మొన్న ఆంధ్రప్రదేశ్‌లో ఒకే రోజు పిడుగులు పడి ఏడుగురికిపైగా ప్రాణాలు వదిలారు. దేశవ్యాప్తంగా యేటా వందలాది మంది ఈ పిడుగుల కారణంగా ప్రాణాలు కోల్పోతున్నారు. అప్రమత్తంగా ఉండమని వాతావరణ నిపుణులు చెబుతున్నారే కానీ వాటి నుండి కాపాడలేకపోతున్నారు. వాతావరణంలో విపరీతమైన మార్పులు చోటు చేసుకుంటున్నాయి. మధ్యాహ్నం వరకు తీవ్రమైన ఎండ, సాయంత్రం ఉరుములు, మెరుపులు ఈదురుగాలులతో కూడిన వర్షం నగర జీవులను కూడా వదలడం లేదు. ఇలాంటి ఉపద్రవాలు సంభవించినప్పుడు వ్యవసాయరంగానికి అపార నష్టం జరుగుతున్నది. ఎందుకోఏమోకానీ రైతు పచ్చగా ఉంటే చూసి ఓర్వలేక, పగబట్టి, పిచ్చిబట్టి పంతంబూని ప్రకృతి దెబ్బమీద దెబ్బ కొడుతున్నట్లుగాఉంది. లేకపోతే ఏమిటి ఈసారి ఫిబ్రవరి చివరి వారం నుండే వర్షాలు, ఈదురుగాలులు ప్రారంభమయ్యాయి. మార్చిలో పడిన వర్షాలతో పండ్ల తోటలకు అపారమైన నష్టం జరిగింది. ఇప్పుడు, అప్పుడు అని కాదు. ఎప్పుడు పడితే అప్పుడు ఈ అకాల వర్షాలు రైతుల పంటలపై విరుచుకు పడుతున్నాయి. ప్రధానంగా ఈసారి వరి రైతులకు భారీగా నష్టం వాటిల్లింది. పెట్టుబడి అంతా పెట్టి, చేయాల్సిన శ్రమంతా చేసి నోటికి అందుతుందన్న దశలో పంట నీటిపాలు కావడంతో జీర్ణించుకోలేకపోతున్నారు. ప్రధానంగా పంటలు అమ్ముకోవడంలో రైతులు పడుతున్న ఇబ్బందులు అన్నీఇన్నీ కావు. మొన్న మెహబూబాబాద్ జిల్లా పెద్దవంగర మండలం పోచంపల్లి ఐకెపి కొనుగోలు కేంద్రంలో ధాన్యపు రాశిపైనే ఓ రైతు అసువులు బాశాడు. అటు ప్రకృతితోపాటు తోటి మనిషి కూడా సహకరించడం లేదేమోననిపిస్తున్నది. పాలకులు ఆదేశాలు ఇస్తున్నారు కానీ క్షేత్రస్థాయిలో అమలు కావడం లేదు. రోజులు కాదు, వారాలు కొన్ని సందర్భాల్లో నెల రోజులు కూడా ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో రైతులు అర్థాకలితో కాపలా కాయాల్సి వస్తున్నది. లారీలు లేవనో, బస్తాలు లేవనో ఈ రెండూ ఉంటే హమాలీలు రాలేదనో ఏదో కారణంతో కొనుగోలు కేంద్రాల్లో సకాలంలో ధాన్యాన్ని తూకం వేయలేకపోతున్నారు. తూకం వేసిన తర్వాత కూడా తరలించలేకపోతున్నారు. ఇలా ఎన్నో కారణాలతో రైతులు పడుతున్న ఇబ్బందులు అన్నీఇన్నీకావు. ఇక ప్రకృతికూడా రైతుపై కక్ష తీర్చుకుంటున్నదేమోననిపిస్తున్నది. కలియుగం అంటే ఇదేకాబోలు. మనుషులతోపాటు కాలాలుకూడా మారిపోతున్నాయి. రుతువులు వాటిని బట్టి కాలాలు, అందుకు అనుగుణంగా సాగు చేయాల్సిన పంటలను దృష్టిలో ఉంచుకొని విధి విధానాలు రూపొందించుకుంటారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రూపొందిస్తున్న పథకాలు, ప్రణాళికలు వీటికి తగినట్టుగానే ఉంటాయి.రైతులు తమ అనుభవాలను బట్టి ఏయే పంట ఎప్పుడువేయాలో ముందే ప్రణాళికలు రూపొందించుకుంటారు. ఒక రకంగా చెప్పాలంటే రైతుల జీవన విధానం రుతుపవనాల మీదనే ఆధారపడి ఉంటుంది. కానీ ఇప్పుడు రుతుపవనాలు గతి తప్పుతున్నాయి. అంచనాలకు కూడా అందడం లేదు. ఇందుకు కారణం పెరుగుతున్న భూతాపమేనని వాతావరణ శాస్త్రజ్ఞులు చెబుతున్నారు. ఫలితంగా బీకర తుఫాన్‌లు, వరదలు, అకాల వర్షాలు పెచ్చుల్రిల్లిపోతున్నాయని చెబుతున్నారు.పర్యావరణం ఇంతగా పెరగరాదన్న లక్ష్యంతో పారిశ్రామిక విప్లవం నాటి సగటు ఉష్ణోగ్రత కన్నా రెండు డిగ్రీల సెల్సియస్ దాటకుండా చూసుకోవాలని 196 దేశాలు గతంలోనే ప్రతినబూనాయి. వాతావరణంలో విపరీత మార్పులతో పెరుగుతున్న విపత్తులను నివారించేందుకు 2030 నాటికి కర్బనఉద్గారాలను 43శాతం దాకా తగ్గించాలని గతంలోనే నిర్దేశించుకున్న లక్ష్యాన్ని చేరుకునేందుకు చర్యలు అంతంత మాత్రంగానే తీసుకుంటున్నారు. గత యాభైయేళ్లలో సంభవించిన పన్నెండు వేల ప్రకృతి వైపరీత్యాలు దాదాపు ఇరవైఐదు లక్షలమంది నిండుప్రాణాలను బలి తీసుకున్నది. భూతాప నియంత్రణలో విఫలమైతే ఉష్ణపవనాలు కారణంగానే మరణాలు4.7 రెట్లు పెరిగిపోతాయని లాన్సెట్ నివేదిక ఏనాడో వెల్లడించింది. భూతాపాన్ని పెంచుతున్న కర్బన్‌ఉద్గారాల్లో అధిక శాతం ధనికదేశాల నుండి వెలువడుతున్నవే. పేదదేశాలు కేవలం పన్నెండుశాతానికే పరిమితమవుతున్నాయి.పారిస్ ఒప్పందం తర్వాత వివిధ దేశాలు జాతీయ లక్ష్యాలుగా నిర్దేశించుకున్న మేరకు అమలు చేయడం లేదు. ఏ ఒక్క దేశం కారణంగానైనా భూతాపం నియంత్రణ మందగిస్తే అందుకు యావత్ ఆనవాళ్ల మూల్యం చెల్లించాల్సి వస్తుంది. భారత్‌కు సంబంధించి కూడా పర్యావరణాన్ని కాపాడడంలో విఫలమవుతున్నారనేచొప్పొచ్చు. ముఖ్యంగా అడవుల విధ్వంసం పర్యావరణానికి చేటుతెస్తున్నది. మన దేశంలో రోజూ 330ఎకరాలకు పైగా అడవులు రకరకాల కారణాలతో అదృశ్యమైపోతు న్నాయని అధికార నివేదికలే వెల్లడిస్తున్నాయి. పర్యావర ణాన్ని పరిరక్షించుకోలేకపోతే రాబోయే రోజుల్లో భారీ మూల్యం చెల్లించుకోక తప్పదు.



లోకులు తొందరగా నిందిస్తారు. అంతే త్వరగా అభినందిస్తారు కూడా. అందువల్ల ఇతరులు నిన్ను గురించి అనుకునే మాటలకు అంత విలువ ఇవ్వొద్దు.

రామకృష్ణ పరమహంస



ఏదైనా పనిలో లీనమైనప్పుడు, ప్రపంచంలోని ఏ విషయమూ నీలో చొరబడకూడదు. కాని చాలా మంది వినోద సమయంలో కూడా దీనిని పాటించలేరు.

చార్లెస్ కింగ్స్‌లే

## ప్రజావాక్కు



### దండ నీతితోనే ముందడుగు సాధ్యం

నేడు ప్రపంచమంతా పరోక్షంగానో, ప్రత్యక్షంగానోయుద్ధ భూమిలోనేఉంది. కొన్ని దేశాలు ఎదురెదురుగా తలపడుతుంటే,మరికొన్ని ముసుగులో దాడులు చేసుకుంటున్నాయి.ఏదేశమూ యుద్ధానికి బయటఉండే పరిస్థితిని అంతర్జాతీయ పరిణామాలు అనుమతించడం లేదు. అది నేరుగా తలపడుతున్న రష్యా,ఉక్రెయిన్, లేదా ఇజ్రాయెల్, పాలస్తీనా లేదా భారత్ పాకిస్తాన్ కావొచ్చు. వాణిజ్య కోణాల్లో ఢీకొంటున్న అమెరికా చైనాలు కావొచ్చు. ఒకప్పటి కంటే ప్రస్తుతం ఘర్షణలకే వాతావరణం ఎక్కువ అనుకూలంగా ఉంది.. సామరస్యత కన్నా.ఇప్పుడు ఏ దేశానికి ఆ దేశం సొంత బలం,స్వంత వ్యూహం మీదనే ఆధారపడాలి తప్పించి మిగతా మిత్ర ధర్మాలు,ఔచిత్యాలు అని కూర్చుంటే మొదటికే మోసం వస్తుంది.అందుకు అప్రమత్తత తో వ్యవహారించడం కీలకం. అందుకు దండ నీతి తో బాటు దౌత్య నీతి కూడా అవసరం.ప్రపంచ దేశాలు నయానో భయానో భారత్ నే సపోర్ట్ చేసేలా దేశం ఎదగాలి. ప్రభావవంత దేశంగా. ఆర్థికంగా కూడా.

- డా.డి.వి.జి. శంకరరావు, పార్వతీపురం

### పేదల గురించి ఆలోచించండి

వయసులో ఉన్నవారు ఆరోగ్యంగా ఉన్నవారు పనిచేయగల స్థితిలోఉన్నవారికి డబ్బులివ్వడం తప్పవుతుంది.కానీ వృద్ధులు, రోగాలతో బాధపడుతున్న వారు ఏ పనిచేయలేని నిస్సహాయ స్థితిలో ఉన్నవారికి డబ్బులివ్వటం తప్పెలా అవుతుంది. కార్పొ రేట్ శక్తులకు సాయం చేయడం ఎమ్‌పిల జీతాలు పెంచట మేకాదు పాలకులు పేదల గురించి ఆలోచించాలి. దేశంలోని అర్హులైన పేదలందరికి పెన్షన్ సౌకర్యం కల్పించాలి.

-మిథునం, హైదరాబాద్

### మంచి సందేశం

జాతిని ఉద్దేశించి ప్రసంగిస్తూ ప్రధానమంత్రి బలమైన వాక్యాలు చేశారు ఒకటి ఉగ్రవాదం, ఉగ్రవాద స్థావరాలను పాకిస్థాన్ తుదముట్టించాలి అనేది ప్రధాన డిమాండ్. మరొకవైపు పాకిస్థాన్ ఆక్రమిత కాశ్మీర్‌పైనే చర్చలు జరుపుతామని ప్రకటించి బలమైన సందేశాన్ని పాకిస్థాన్‌తో పాటు ప్రపంచానికి చెప్పడం గొప్ప సందేశం. సాంకేతికతను పంచుకోవడం కూడా ముఖ్యం.

-భారత అవినాష్,జనగామ

### వెన్నుపోటు

ఫిబ్రవరి 2023లో తుర్కియే దేశంలో భయంకరమైన భూకంపం వచ్చినప్పుడు ఆపరేషన్ దోస్త్ పేరిట భారత్ వెంటనే స్పందించి మందులను పలుమార్లు సరఫరా చేయడమే కాకుండా ఎన్.డి. ఆర్. ఫ్ టీమ్సును, పరిశోధన చేసే శునకాలను, తాత్కాలిక ఆసుపత్రులను ఏర్పాటు చేసి,కొన్ని లక్షల డాలర్ల ఆర్థిక సహాయం చేసింది. దానితో ఆ దేశం కుదుట పడింది. ఆదేశం భారత్ పట్ల ఎంత కృతజ్ఞతతో మెలగాలి? ఆదేశం భారత్ కు పాకిస్థాన్‌లా శతృదేశం కూడా కాదు. మొన్న జరిగిన ఆపరేషన్ సిందూర్‌లో ఈతుర్కియే అనే తుచ్ఛదేశం పాకిస్థాన్ కు వందల కొద్ది యుద్ధ డ్రోన్లను పంపి సహాయపడింది. కృతఘ్నతకు ఇంతకన్నా ఘనమైన తార్కాణం యింకేం కావాలి?

-ఎన్. రామలక్ష్మి, సికింద్రాబాద్

### అధ్వాన్నస్థితిలో రేషన్ షాపులు

పవిత్ర పుణ్యక్షేత్రమైన తిరుపతిలోని రేషన్‌షాపులు అధ్వాన్న స్థితిలో, అధోగతిలో నడుస్తున్నాయి. దానిలో భాగంగా తిరుపతి నగర పరిధిలో సుమారు 100 రేషన్‌షాపులు పనిచేస్తున్నాయి. అందులో కొన్నిఎప్పుడు తీస్తారో,ఎప్పుడు మూస్తారో, ఎప్పుడు రేషన్ ఇస్తారో తెలియని పరిస్థితి ఏర్పడింది. కొన్ని షాపులకు నోటీసు బోర్డులుండవు. మరికొన్ని షాపులు మాత్రం 1వ తేది నుండి తూతూ మంత్రంగా 2,3 రోజులు ఇచ్చి సరుకు అయిపోయిందని,డీలర్లు మూసివేస్తారు.అందులో కొన్ని షాపులుకేవలం బియ్యం మాత్రమేఇచ్చి మిగిలినవి లేవు పోండి అంటారు.కాబట్టి ఈ రేషన్ షాపుల డీలర్లను అదుపులో పెట్టాలి. తరువాత బ్లాకుల్లో అమ్మే కష్టమర్లను అదుపులో పెట్టాలి

-వి.ఆర్.కె.మూర్తి, తిరుపతి

### వెల్‌నెస్ సెంటర్లో అందని సేవలు

ఉమ్మడి వరంగల్ జిల్లా కేంద్రంగా హనుమకొండలోని మెటర్నిటీ ఆసుపత్రిలో ఏర్పాటు చేయబడ్డ వెల్ నెస్ సెంటర్‌లో నిత్యం వచ్చే వారికి పూర్తి స్థాయిలో అందడం లేదు. ఉమ్మడి వరంగల్ జిల్లాలోని భూపాలపల్లి ములుగు మహబూబాబాద్ జనగాం వరంగల్ హనుమకొండ ప్రాంతాల్లోని ప్రభుత్వ ఉద్యోగులు రిటైర్డ్ ఉద్యోగులు జర్నలిస్టులు నిత్యం వెల్‌నెస్ సెంటర్‌కి వస్తారు. కానీ అన్ని సేవలు అందుబాటులోకి రావడం లేదు. న్యూరో డాక్టర్ పీడియాట్రిక్ డాక్టర్ అందుబాటులో లేకపోవడం వల్ల నానా యాతన పడుతున్నారు. ప్రభుత్వం స్పందించి వెల్‌నెస్‌లో అన్ని విభాగాల వైద్యులను ఏర్పాటు చేయాలి.

-కామిడి సతీష్ రెడ్డి, భూపాల్ పల్లి జిల్లా

మనవి

ఎడిట్ పేజీకి..

ఆర్థిక, సామాజిక, రాజకీయ విశ్లేషణాత్మక రచనలు పంపగోరు రచయితలు మాకు పంపే వ్యాసాలు ఇతర పత్రికలకు కూడా పంపడం సరైన విధానం కాదు. సహకరిస్తారని ఆశిస్తాం. -ఎడిటర్

(e-mail: editpage@vaartha.com)

# 'యంగ్ ఇండియా' పురోగతిలో తెలంగాణ ముద్ర

**నేటి తెలంగాణ యువతకు ఇదొక అపూర్వ ఉద్యోగాలు అందించే అక్షయ పాత్రగా యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీ మారుతున్నదని నమ్మాలి. ఫిజికల్ ఎడ్యుకేషన్ నినాదం 'హెల్దీ మైండ్ ఇన్ హెల్దీ బాడీ (ఆరోగ్యకర దేహంలో ఆరోగ్య కర మెదడు) నేటి యువతకు శారీరక ప్రాధాన్యాన్ని స్పష్టం చేస్తున్నది. 5.18 కోట్ల జనాభా కలిగిన దక్షిణ కొరియాకు 2024 ఒలింపిక్స్‌లో 32 పతకాలు గెలవడం, 12.37 కోట్ల జనాభా కలిగిన జపాన్ 45పతకాలు చెజిక్కించుకోగా, 140 కోట్లకు పైగా జనాభా కలిగిన భారత్‌కు 06 పతకాలు మాత్రమే రావడం విచారకరం. యువ భారత దృష్టిని క్రీడల వైపు మరల్చుతూ రానున్న ఒలింపిక్స్‌లో భారత జట్టు తరపున అధిక మొత్తంలో పతకాలు సాధించుటలో తెలంగాణ యువత ముందు నిలవడానికి సహకరించే 'యంగ్ ఇండియా ఫిజికల్ ఎడ్యుకేషన్ అండ్ స్పోర్ట్స్ యూని వర్సిటీ స్థాపించడం హర్షదాయకం.**

డా: బుర్ర మధుసూదన్ రెడ్డి

మన బలాలను తెలుసుకొని ముందడు వేయడం, బలహీనతలకు చికిత్సలు ఆలోచించడం విజ్ఞులు చేసే పని. నేటి భారతావని అనేక సవాళ్లను ఎదుర్కొంటున్న వేళ సరైన సమాధానాలు వెతకడంతో పాటు మన బలాలను గుర్తించి సుస్థిరాభివృద్ధి దిశగా మలుచు కోవడం వివేకుల ఆలోచనలు అవుతాయి. 144 కోట్ల భారత అధిక జనాభా మనకు వరమా,శాపమా !" అని చర్చించుకుంటున్న వేళ మన జనాభా సగటు వయస్సు 28.8 సంవత్సరాలు నమోదు కావడం శుభ పరిణామంగా తీసుకోవాలి. అపార మానవ వనరుల సగటు వయస్సు 28.8 ఏండ్లు అయినపుడు, భారతావని నిండా యువశక్తి ప్రవాహం కొనసాగుతున్నది, యువ భారత్" అంటూ సగర్వంగా పిలువబడుతున్నది. దేశ జనాభాలో 15-29 ఏండ్ల వయస్సు ఉన్నయువత 42 కోట్లు ఉండడంతో పాటు 35 ఏండ్ల లోపు వయస్సు ఉన్న జనాభా 65 శాతం ఉండడం మన దేశ అమూల్య వనరులుగా భావించాలి. దేశ జనాభా సగటు వయస్సులో జపాన్ 50 ఏండ్లు, అమెరికా 38.7 ఏండ్లు ఉండడం ఆయా దేశాల అధిక వయోవృద్ధుల జనాభాను సూచిస్తున్నది. వృద్ధ జపాన్ లాంటి పదాలను ఉపయోగించాల్సిన స్థితి వస్తున్నది. 28వ రాష్ట్రంగా అవతరించిన తెలంగాణ 11వ అతి పెద్ద, 12వ అతి పెద్ద జనాభా, జిడిపీలో 8వ ర్యాంకు కలిగిన రాష్ట్రంగా తెలంగాణ అభివృద్ధి పథంలో ముందంజలో ఉన్నది. తెలంగాణ జనాభా దాదాపు 3.5 కోట్లు ఉండడం, ఇందులో దాదాపు 2.4 కోట్ల జనాభా యువత 15-40 ఏండ్లు ఉండడం, ఉన్నత విద్యలో నమోదు నిష్పత్తి (జిఈఆర్) 28.4 శాతం ఉండడం, యువ జనాభా అధికంగా ఉన్న తెలంగాణలో ఉన్నత విద్యా సంస్థలు ఎక్కువగా ఉండడంతో మన యువత విద్యతో పాటు నైపుణ్యాలను ఒడిసి పట్టుకొని గౌరవప్రద ఉద్యోగ ఉపాధులను పొందితే నేటి తెలంగాణ రేపటి భారతానికి యంగ్ ఇండియా అంబాసిడర్"గా మారబోతుందనడంలో అతిశయోక్తి లేదు. ప్రస్తుతం తెలంగాణలో 1,446 కళాశాల్లో 4.58 లక్షల యువత ఉన్నత విద్యను అభ్యసిస్తున్నారు. 388 ఇంజనీరింగ్ కళాశాలలు, 62 ప్రభుత్వ/ప్రైవేట్ మెడికల్ కళాశాలలు తెలంగాణ యువతకు విద్య, నైపుణ్యాలను బోధించే ప్రయత్నాలు చేస్తున్నాయి.ప్రస్తుతం రేవంత్ రెడ్డి సర్కారు యుంగ్ ఇండియా" నినాదం తీసుకొని యువతకు విద్యతో పాటు నైపుణ్యాలను పెంపొందించే దిశగా పలు వాంఛనీయ చర్యలను తీసుకోవడం సముచితంగా ఉన్నది. ఇదే క్రమంలో ఇటీవల దేశంలోనే ప్రతిష్టాత్మక 'యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీని 15 బహుళజాతి కంపెనీల భాగస్వామ్యంతో ప్రభుత్వ ప్రైవేట్ భాగస్వామ్యం (పిపిపి) ప్రాతిపదికన ఏర్పాటు చేయడం ఆహ్వానించదని పరిణామం. తొలి బ్యాచ్‌గా 09 కోర్సులను ప్రారంభించి 212 మంది విద్యార్థినీవిద్యార్థులను ఎంపిక చేసి నైపుణ్య వికాస శిక్షణను ఇవ్వడం కొనసాగుతున్నది. నేడు యంగ్ ఇండియా స్కిల్స్‌యూనివర్సిటీ ద్వారా ఫార్మసీ, ఈకామర్స్ లాజిస్టిక్స్, బ్యాంకింగ్ అండ్ ఫైనాన్సియల్ సర్వీసెస్, కన్‌స్ట్రక్షన్, రిటేల్ ఆపరేషన్స్‌అండ్ మేనేజ్‌మెంట్, ఆనిమేషన్, విజ్వువల్ ఎఫెక్ట్స్, గేమింగ్ అండ్ కామిక్స్, వేర్‌హౌజ్



ఎగ్జిక్యూటివ్స్, కీ కన్‌సైనర్ ఎగ్జిక్యూటివ్ కోర్సులను అందిస్తున్నది. రానున్న రోజుల్లో నర్సింగ్ ఎగ్జిక్యూటివ్, ఫార్మా అసోసియేట్ కోర్సులను కూడా ప్రారంభించనున్నది. ఈ కోర్సులు పూర్తి చేసిన యువతకు ఆయా భాగస్వామ్య కంపెనీలు ఉద్యోగ నియామకాలను చెపట్టనున్నది. నేటి తెలంగాణ యువతకు ఇదొక అపూర్వ ఉద్యోగాలు అందించే అక్షయ పాత్రగా యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీ మారుతున్నదని నమ్మాలి. ఫిజికల్ ఎడ్యుకేషన్ నినాదం 'హెల్దీ మైండ్ ఇన్ హెల్దీ బాడీ (ఆరోగ్యకర దేహంలో ఆరోగ్య కర మెదడు) నేటి యువతకు శారీరక ప్రాధాన్యాన్ని స్పష్టం చేస్తున్నది. 5.18 కోట్ల జనాభా కలిగిన దక్షిణ కొరియాకు 2024 ఒలింపిక్స్‌లో 32 పతకాలు గెలవడం, 12.37 కోట్ల జనాభా కలిగిన జపాన్ 45పతకాలు చెజిక్కించుకోగా, 140 కోట్లకు పైగా జనాభా కలిగిన భారత్‌కు 06 పతకాలు మాత్రమే రావడం విచారకరం. యువ భారత దృష్టిని క్రీడల వైపు మరల్చుతూ రానున్న ఒలింపిక్స్‌లో భారత జట్టు తరపున అధిక మొత్తంలో పతకాలు సాధించుటలో తెలంగాణ యువత ముందు నిలవడానికి సహకరించే 'యంగ్ ఇండియా ఫిజికల్ ఎడ్యుకేషన్ అండ్ స్పోర్ట్స్ యూనివర్సిటీ స్థాపించడం హర్షదాయకం. క్రీడల్లో ఆసక్తి కలిగిన తెలంగాణ యువత ఈ యూనివర్సిటీ ద్వారా తమ క్రీడా నైపుణ్యాలను పెంచుకొని ఒలింపిక్ పతకాలు సాధించే స్థాయికి చేరుకోవాలనే సదాశయంతో క్రీడా విశ్వవిద్యాలయానికి హకీంపేట సమీపాన ఫ్యూచర్ సిటీ పేరుతో 200 ఎకరాల ప్రాంగణాన్ని తీసుకురావడం హర్షదాయకం. యువతలో క్రీడా నైపుణ్యాలను పెంచడం, క్రీడా పరిశోధనలకు తలుపులు తెరవడం, క్రీడల ద్వారా ఆర్థికాభివృద్ధిని సుసాధ్యం చేయడం జరుగుతుందని ఆశిస్తున్నారు. సాలీనా 365 సీట్లతో వివిధ క్రీడల్లో శిక్షణలు ఇవ్వడానికి పథక రచన జరుగుతున్నది. ఈ యూనివర్సిటీ పూర్తి స్థాయిలో పని చేసినప్పుడు భారత క్రీడా రంగానికే తెలంగాణ బ్రాండ్ అంబాసిడర్ కానున్నదని విశ్వసించడంలో సందేహం లేదు. వీటికి తోడుగా ములుగులో సమ్మక్కాసారక్క సెంట్రల్ ట్రైబల్ యూనివర్సిటీ ద్వారా తెలంగాణ యువతకు ఉన్నత విద్యలో, ముఖ్యంగా గిరిజన యువతకు పెద్దపీట వేయడం జరుగుతుంది. అదే విధంగా ఉస్మానియా యూనివర్సిటీకి చెందిన హైదరాబాద్ కోటి ఉమెన్స్ కళాశాలను చాకలి ఐలమ్మ మహిళా యూనివర్సిటీగా మార్చడం కూడామహిళా విద్యకు పెద్దఎత్తున ప్రాధాన్యం ఇవ్వడం సంతోషదాయకం. ఇటీవల యంగ్ ఇండియా పోలీస్ స్కూల్ కూడా ఏర్పాటు చేసి పోలీస్ సిబ్బంది పిల్లలకు 50శాతం, ఇతర విద్యార్థినీ విద్యార్థులకు 50 శాతం సీట్లు కేటాయించి నాణ్యమైన విద్యను అందించే కృషిచేయడం జరుగుతుంది. ఈ విధంగా తెలంగాణ ప్రభుత్వం యువశక్తిని దేశాభివృద్ధికి వినియోగించుకోవడానికి పూనుకోవడం సముచితంగా ఉన్నది. యువశక్తి శాపంగా కాకుండా వరంగా మారడానికి తెలంగాణ ప్రభుత్వం తీసుకుంటున్న ఈ చర్యలు రానున్న రోజుల్లో మన రాష్ట్రాన్ని భారతంలోనే ప్రత్యేక స్థానంలో నిలుపుటకు ఉపయోగపడతాయని నమ్ముదాం, యువ తెలంగాణను 'నైపుణ్య విద్యా కేంద్రంగా మార్చుదాం. ●

# ప్రభుత్వరంగ సేవలలో నాణ్యత అవసరం


తరిగోపుల నారాయణస్వామి

ఈ రోజుల్లో మన సామాజిక జీవనంలో ఒక విచిత్రమైన విరుద్ధత కనిపిస్తోంది. సేవల విషయంలో ప్రజలు అధికంగా ప్రైవేటు రంగాన్ని ఆశ్రయిస్తున్నా, ఉద్యోగాల విషయంలో మాత్రం ప్రభుత్వరంగానికే మొగ్గు చూపుతున్నారు. ఈ భావన సామాజికంగా స్థిరపడిపోవడం ఒక వైపు ఆలోచనాత్మకమైనదిగా, మరోవైపు ప్రభుత్వ రంగంపై ప్రజల అపార నమ్మకానికి సంకేతంగా నిలుస్తోంది. ఉదాహరణకు విద్యారంగాన్ని తీసుకుంటే, చాలామంది తల్లిదండ్రులు ప్రైవేట్ పాఠశాలలు, కార్పొరేట్ విద్యా సంస్థలను ఆశ్రయిస్తున్నారు. ఫీజు భారమున్నా, మెరుగైన భవిష్యత్తు కోసం వాటినే ఎంచుకుంటున్నారు. కానీ అదే తల్లిదండ్రులు తమ పిల్లలు ప్రభుత్వ ఉపాధ్యాయులుగా స్థిర ఉద్యోగం పొందాలని కోరికపడుతున్నారు. ఇది ప్రత్యక్షంగా చూస్తే, సేవల విషయంలో ప్రైవేట్, ఉద్యోగాల విషయంలోమాత్రం ప్రభుత్వ రంగానికే అధిక ప్రాధాన్యత ఇవ్వడం గమనించదగిన అంశం. వైద్యరంగంలోనూ ఇదే విరుద్ధత కనిపిస్తుంది. ప్రజలలో మెరుగైన వైద్యం కోసం ప్రైవేట్ ఆసుపత్రుల వైపు మొగ్గు స్పష్టంగా కనిపిస్తుంది. కానీ ప్రభుత్వ వైద్య శాఖల్లో ఉద్యోగం పొందాలని యువత పోటీ పడుతుంది. విశేషంగా చూస్తే, సేవలకు ప్రైవేట్, ఉద్యోగ భద్రతకు మాత్రం ప్రభుత్వరంగం – ఇదే ధోరణి. రవాణా వ్యవస్థలోనూ ప్రజల నిత్య జీవితంలో ప్రైవేట్ క్యాబ్‌లు, ఆటోలు, బస్సుల పాత్ర పెరుగుతున్నా, ప్రభుత్వ రవాణా సంస్థల్లో ఉద్యోగం కోసమే పోటీ పరీక్షలు పెరుగుతున్నాయి. ఇది ప్రభుత్వ రంగంపై ఉన్న గౌరవానికి ప్రతిరూపం కావొచ్చు. కానీ అదే సమయంలో, ప్రభుత్వం అందించే రవాణా సేవలను ప్రజలు విస్మరిస్తుండటంలో సమకాలీన అభ్యాసాల స్పష్టత దాగివుంది. టెలికాం రంగంలో జియో, ఎయిర్‌టెల్ వంటి సంస్థల సేవలు వినియోగిస్తూ ఉండే యువత, బీఎస్ఎన్ఎల్ వంటి ప్రభుత్వ సంస్థల్లో ఉద్యోగాలు రావాలని కలలు కంటున్నాడు. ఈవిధంగా, సమాజం సేవ పంపిణీ, డిజిటల్ సర్వీసులు వంటి అంశాల్లో ప్రైవేట్ సంస్థల ఆధిపత్యం పెరుగుతోంది. కానీ ఇండియన్ ఆయిల్, హెచ్‌పీసీఎల్ వంటి ప్రభుత్వ సంస్థల్లో ఉద్యోగం పొందాలని యువత ఆసక్తిని చూపుతోంది. ఇంటర్నెట్, టెక్నాలజీ రంగాల్లోనూ ప్రజలు గూగుల్, ఫేస్‌బుక్, యూట్యూబ్ వంటి ప్రైవేట్ సేవలపై పూర్తిగా ఆధారపడుతున్నారు. కానీ ప్రభు



త్వ ఐటీ శాఖలు, నేషనల్ ఇన్ఫర్మాటిక్స్ సెంటర్ వంటి సంస్థల్లో ఉద్యోగం కావాలని ప్రయత్నిస్తున్నారు. అంటే సేవలు ప్రైవేటు రంగంలో, ఉద్యోగాల పట్ల మాత్రం ప్రభుత్వ రంగంపై ఆశ. గ్రామీణాభివృద్ధి రంగంలో, ప్రభుత్వ పథకాల అమలుకు అవసరమైన సిబ్బందిని ప్రజలు ఆశిస్తున్నారు. అయితే గ్రామాల్లోనూ ప్రైవేట్ నాన్ గవర్నమెంటల్ సంస్థల సేవలు పెరుగుతున్నాయి. కానీ ఉద్యోగం మాత్రం గ్రామీణ అభివృద్ధి శాఖల్లోనే కావాలని యువత భావిస్తోంది. బహుళ రంగాల్లో ఈ ధోరణి విస్తరించి ఉంది. అనేక మంది విద్యార్థులు, ప్రభుత్వ రంగాలపై నమ్మకంతో కోచింగ్ సెంటర్లలో పోటీ పరీక్షల కోసం ఖర్చులు వెచ్చిస్తున్నారు. అయితే జీవనశైలిలో మాత్రం ప్రైవేట్ సేవలపై ఆధారపడుతున్నారు. ఇది వ్యక్తిగత ఆశలతో సహా సామాజిక ఆర్థిక పరిణామాలనూ ప్రతిబింబిస్తుంది. సేవల విషయంలో ప్రభుత్వ రంగాన్ని నమ్మకుండా, ఉద్యోగం విషయంలో మాత్రం ప్రభుత్వ రంగానికే అధిక ప్రాధాన్యం ఇవ్వడం సమంజసమా? ఇది ప్రభుత్వ రంగంపై భద్రత, గౌరవం, స్థిరత అనే నమ్మకంతో కూడిన నిర్ణయం కావొచ్చు. కానీ అదే సమయంలో ప్రభుత్వ రంగ సేవలపై ప్రగాఢ విశ్వాసం లేకపోవడం కూడా తెలుస్తోంది.ప్రజల ఈ తత్వం వల్ల ప్రభుత్వ రంగంపై ఉద్యోగాల ఒత్తిడి పెరిగిపోతోంది. ఉద్యోగాలు అధిక సంఖ్యలో ఇవ్వాల్సిన అవసరం ఏర్పడుతోంది. అయితే ఇది ఆర్థిక పరంగా సాధ్యమైనది కాదు. ప్రభుత్వం అందించే ఉద్యోగాల పరిమితి ఉండటం వల్ల, నిరుద్యోగిత సమస్య తీవ్రంగా కనిపిస్తోంది.అయితే, ప్రైవేట్ రంగాన్ని పూర్తిగా విస్మరించకూడదు. ప్రస్తుతం ఎంతోమంది యువత ప్రైవేట్ రంగాలలోనే తమ సామర్థ్యాన్ని చూపిస్తున్నారు. స్టార్టప్‌లు, ఎంటర్‌ప్రెన్యూర్‌షిప్, డిజిటల్ సేవలు వంటి విభాగాల్లో అనేక ఉద్యోగాలు నెలకొంటున్నాయి. ఈ అవకాశాలను గౌరవంగా స్వీకరించడం సమాజ అభివృద్ధికి అవసరం. మరోవైపు, ప్రభుత్వ రంగం తన సేవల నాణ్యతను మెరుగుపరచాల్సిన అవసరం ఉంది. సేవలలో నాణ్యత పెరిగితే, ప్రజలు ఉద్యోగాలపరంగా మాత్రమే కాకుండా, సేవల పరంగానూ ప్రభుత్వ రంగంపై మరింత నమ్మకంతో ముందుకు వస్తారు.ప్రజలలో ఉండే ఈ విరుద్ధ ధోరణిని గుర్తించి, సమగ్రంగా సమాజాన్ని అభివృద్ధి దిశగా నడిపించాలంటే – ప్రభుత్వ రంగానికి మరింత సామర్థ్యాన్ని ఇచ్చేం దుకు, ప్రజల నమ్మకాన్ని మరింత బలపరిచేందుకు అవసర మైన విధానాలపై దృష్టి పెట్టాలి.ఉద్యోగ భద్రత, గౌరవం, వేతన సమతుల్యత వంటి అంశాల్లో ప్రభుత్వ రంగం ఎలా నిలబడతుందో, అదేరీతిగా సేవల నాణ్యతలోనూ నిలవాల్సిన అవసరం ఉంది. అప్పుడే ఈ విరుద్ధ ధోరణి తొలగి, సమతుల్య అభివృద్ధి సాధ్యమవుతుంది. సమాజంగా ప్రతి ఒక్కరూ ప్రభుత్వ రంగంలో సేవలు పొందాలనే లక్ష్యంతో ముందుకెళ్లాలి. ●

# బౌద్ధ ధర్మం ప్రపంచ మానవాళికి శాంతి సూత్రం



డా॥కత్తి పద్మారావు

నిజానికి నేడు ప్రపంచంలో మరీ ముఖ్యంగా దక్షిణాసియాలో జరుగుతున్న అనేక తీవ్రవాద సంక్షోభాలు జరుగుతున్న సందర్భంగా బౌద్ధం ఒక ఐక్యతా ధర్మ సూత్రంగా మానవాళికి మేలు చేయటమే కాక పరస్పర సంబంధాల వల్ల తాత్విక మానసిక శాంతిభావనల వలన ఉద్రేకాలు సమసి పరస్పర సమన్వయాలు, పరస్పర అవగాహనా పెంపొందుతాయి. మరీ ముఖ్యంగా దక్షిణాసియా బుద్ధుని బోధనలతో జీవన తత్వాన్ని అభ్యసించిన ప్రాంతం. మత తీవ్రవాదాన్ని ఉపసిద్ధింప జేసే ఉన్నతమైన ఔషధం. అది నిజానికి బుద్ధుడు బోధవృక్షం దగ్గరకు చేరే వరకు అతడు స్వయంగా అనేక సిద్ధాంతాలను అధ్యయనం చేసి తానొక దర్శనాన్ని కనుగొన్నాడు. ఇందులో అభూతమైంది ఏమిలేదు. అంతా స్వయం అనుభవమే. బోధివృక్షాన్ని చేరక ముందే బుద్ధుడు తాత్విక అధ్యయనం చేసినట్లు అంబేద్కర్ పేర్కొన్నారు. రాజగృహ నుంచి ఆయన ప్రయాణమై వెళ్లేమార్గంలో సాంఖ్యశాస్త్రాన్ని ఆయన అభ్యసించాడు. సాంఖ్యం బుద్ధుడ్ని తర్కబద్ధమైన ఆలోచనకు పురిగొల్పింది. జ్ఞానం ధ్యానం నుంచి వచ్చేది కాదని అది తర్కబద్ధమైందనీ, హేతువివేచనా పూర్ణమైందనీ ఆయన గ్రహించాడు సాంఖ్య దర్శనం భారతీయ తత్వశాస్త్రాల్లో హేతుబద్ధమైనది. భౌతిక వాదంతో కూడింది. ఈ దర్శనాన్నిరచించిన కపిలుడు జ్ఞానతత్వ దార్శనికుడిగా పేరొందాడు. కపిలుని గురించి కేత్తు మహాపండితుడు వ్రాస్తూ కపిలుడు తత్వశాస్త్ర జ్ఞానంలో ప్రముఖమైన పాత్ర నిర్వహించాడనీ ఆయనకు తత్వశాస్త్రంలో అందరూ శిష్యులేనని పేర్కొన్నాడు. నిజానికి బుద్ధుడుగా గౌతముడు రూపొందే క్రమం నుండి ఎంతో భారతీయ తాత్విక జిజ్ఞాస మదనంలోకి వచ్చింది. అంతకు ముందు వున్న చార్వాకులు రూపొందించిన భౌతిక, తాత్విక వాదాన్ని సామాజికరించే పనికూడా బౌద్ధం స్వీకరించిందని అది చాలా క్లిష్టతరంగా సాగిందని మనకర్థమవుతుంది. ఆధ్యాత్మికవాదం, భౌతిక వాదం రెండూ సామాజిక, అన్వయాలకు దూరంగా ఉన్నప్పుడు గౌతమ బుద్ధుడు భౌతికవాదానికి సామాజిక ధర్మాన్ని సమన్వయించాడని చెప్పవచ్చు. ఇకపోతే బుద్ధుడు తనదైన దర్శనాన్ని రూపొందించుకోవడానికి అప్పటికి ఉనికిలోఉన్నఅన్ని దర్శనాలను అధ్యయనం చేశాడు. కొంతకాలం వాటితో నడిచాడు. అందులోని వైఫల్యాలను గమనించాడు. సమాజం అందులో వేటిని ఆచరించలేకపోతుందో అర్థం చేసుకున్నాడు. సమాజానికి నూతన దర్శనాన్ని రూపొందించడానికి తాను



సిద్ధార్థుడి నుండి బుద్ధుడు కావడానికి తీవ్రమైన ప్రాయోగికమైన పరిశీలనకు పూనుకొన్నాడు. ఈ విషయంపై దాస్ గుప్తా తన 'ఏ హిస్టరీ ఆఫ్ ఇండియన్ ఫిలాసఫీ'లో ఇలా అన్నాడు. ఏ తత్వశాస్త్రమైన సమాజానికి అన్వయించబడి సామాజిక రుగ్మతలకు ఔషధంగా రూపొంది అదిమానవుల్ని నైతిక మార్గంలో నడపగలిగినప్పుడు అది విస్తృతమై ఆ ధర్మం ఎల్లలు దాటి ప్రపంచానికి విస్తరిస్తుందని బౌద్ధం నిరూపించింది. బుద్ధుడు రూపొందించిన ధర్మ పదం ఎంతో విశిష్టమైనది. ప్రపంచ దర్శనాలన్నింటిలో అత్యుత్తమైంది, ఆదర్శమైంది, దార్శనికమైంది. మానవుణ్ణి అగ్నిపుటంలో వేసి సువర్ణంలా తీర్చిదిద్ది మానవ మనుగడకు నూతన మార్గాన్ని నిర్మించింది ధమ్మపదం. ఇందులో పేర్కొనబడని అంశం లేదు. మానవునకు సమాజం, పరిసరాలు, వ్యక్తిత్వం, పంచేంద్రియాలు, మనసు,సుఖం, దుఃఖం, నీతి వర్ణతత్వం, ఉచ్ఛనీచాలు, ఉన్మాదం, సన్మార్గం, శాంతిఅన్ని విషయాలు లోతుగా సోదాహరణాత్మకంగా పరిశీలించబడ్డాయి. మానవుడు తన్ను తాను వెలిగించుకోటానికి ఒక మహాజ్వల ధార్మిక కాంతి పుంజం ధమ్మ పదంలో ఉంది. ప్రతి మనిషి మరొక మనిషిని అవమానించే,నిర్దించే, అణిచివేసే సమాజానికి ప్రత్యామ్నాయంగా, ప్రతి మనిషి తన్నుతాను జయించే, తన్నుతాను నియంత్రించుకునే, నిగ్రహించుకునే, నిర్మించుకునే సూత్రాలు ధమ్మపదంలో ఉల్లఖింపబడ్డాయి. బౌద్ధ సాహిత్యాన్ని భారతదేశంలో చరిత్రకు అన్వయించిన వారిలో రొమిల్లా థాపర్, డి.డి. కోశాంబి చాలా ముఖ్యులు.అశోకుడు బౌద్ధంలోకి వచ్చాకదేశంలో, ప్రపంచంలో శాంతి వర్ధిల్లింది. ఈ అశోకున్ని బౌద్ధంలోకి తెచ్చింది ఒక ఆంధ్రుల దళిత స్త్రీయే. ఒకసారి రొమిల్లాథాపర్ ఇచ్చిన కథను చూద్దాం. అశోకుడు ముస్లింయేతర స్త్రీ పుత్రుడు. అశోకుడు వివాహమాడింది కూడా అనేక తెగల స్త్రీలను వివాహమాడాడు. అతనికి చండాశోకుడు అని పేరు ఉంది. అతని కత్తితో వేల కుత్తుకలు తునుమాడాడు. కళింగలో ఉన్న ఒక దళిత స్త్రీ ఆయనకు జ్ఞాన బోధ చేసింది. కళింగ రాజ్యం ఆంధ్రులది. ఆమె దళిత స్త్రీయే. తాత్కలిక నివాసం గురించి తెలియజేశాయి. అశోకుడు తండ్రి మరణశయ్యమీద ఉందగా, బలవంతులైన మంత్రుల సహాయంతో పదవిని సాధించేందుకు చేసిన ప్రయత్నాలను వివరిస్తాయి. రాష్ట్ర పాలకునిగా అశోకుడు బౌద్ధం ప్రజలకు పరిచయం చేసి రాజ్యం శాంతివంతంగా ఉండేందుకు బౌద్ధమే మార్గమని ప్రజలందరిని బౌద్ధంవైపు నడిపించాడు. అటువంటి మహోన్నతమైనటువంటి బౌద్ధ ధర్మం ఈనాడు భారతదేశానికి అన్ని దిశలుగా మతోన్మాదం తగ్గడానికి భారతదేశం ఇతర దేశాలతో సామాజిక సాంస్కృతిక జీవన వ్యవస్థలను విస్తృతి చేసుకోవడానికి బౌద్ధతత్వం, అశోకుని భావజాలం, బౌద్ధ సాంస్కృతి నిర్మాణం ఒక చారిత్రక అవసరం. దక్షిణాసియ దేశాలన్ని ఈమార్గంలో నడిచి పరస్పర సహకారం తో పరస్పర అభ్యుదయంతో, పరస్పర మైత్రితో వర్థిల్లడానికి బౌద్ధ ధర్మమే ప్రపంచశాంతి సూత్రం మార్గంలోనడుద్దాం. ●

# భయంతోనే కులగణనకు మోడీ సై



## విపక్షాల నుంచి వచ్చే వ్యతిరేకతను ప్రధాని భరించలేక పోతున్నారు..

## బీహార్ ఎన్నికలకు సరికొత్త వ్యూహాలతో కాంగ్రెస్: రాహుల్ గాంధీ

**దర్భంగా(బీహార్), మే 15:** దేశంలో అణగారిన వర్గాలనుంచి వ్యతిరేక ఎదురవుతున్నదనే భయం తోనే ప్రధానిమోడీ కులగణనకు అంగీకరించారని లోక్‌సభలోప్రతిపక్షనేత రాహుల్‌గాంధీ అన్నారు. వెనుకబడిన వర్గాలతరపున పోరాడుతున్న ప్రతి పక్షానికి ప్రధాని భయపడ్డారన్నారు. బీహార్‌లోని దర్భాంగాలో నిర్వహించిన సమావేశంలో మిథిలా యూనివర్సిటీ విద్యార్థులను ఉద్దేశించి ఆయన మాట్లాడారు. తాను ఇక్కడికి రాకుండా అడ్డుకునేందుకు స్థానికనేతలు అధికారులు ఎంతో ప్రయత్నించారన్నారు. అన్ని అడ్డంకులను అధిగమించి వచ్చానని చెప్పారు. ఈ ఏడాది చివరిలో బీహార్ శానసభ ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీ ఇప్పటినుంచే ఎన్నికల వ్యూహాలను అమలు చేస్తోంది. అందులో భాగంగానే బీహార్‌లో యువతతో మమేక మయ్యేందుకు తలపెట్టిన శిక్షా న్యాయ్‌సంవాద్ కార్యక్రమాన్ని రాహుల్‌గాంధీ ప్రారంభించారు. ఈ సందర్భంగా మిథిలా యూనివర్సిటీ ప్రాంగణంలో ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ సమావేశాన్ని అడ్డుకునేందుకు అధికారపార్టీ నాయకులు అధికారులు ఎంతోప్రయత్నించారు. యూనివర్సిటీ గేటు బయటే నాకారును నిలిపివేసారన్నారు. అయినా కూడా తాను వెనకడుగు వేయలేదని నడుచుకుంటూ సభా వేదికమీదికి చేరుకున్నాను. బీహార్ ప్రభుత్వం నన్ను ఎందుకు ఆపలేకపోయిందంటే మీ అందరి అభిమానమే నన్ను ముందుకు నడిపించిందని అన్నారు.

ఇదేశక్తి నరేంద్రమోడీని గద్దెదించుతుందని అన్నారు. ప్రతిపక్షాల డిమాండ్ మేరకే కుల గణను మోడీ అంగీకరించారు. ఈ విషయం దేశ ప్రజలందరికీ తెలుసున్నారు. ఎన్డీయే ప్రభుత్వం ప్రజల సంక్షేమంకోసం కాకుండా అంబాని, ఆదానిలకోసమే పనిచేస్తున్నదని విమర్శించారు. కేవలం ఐదుశాతంమందిప్రజల ప్రయోజనాల కోసమే మోడీప్రభుత్వం కృషిచేస్తోందని ఆరోపించారు. దళితులు, ఒబిసిలు, ఆదివాసీలకు ఈప్రభుత్వంలో స్థానం లేదని కార్పొరేట్ వ్యక్తులకే మోడీ ప్రభుత్వం వత్తాసు పలుకుతున్నదని విమర్శించారు.

కాంగ్రెస్ అధికారంలో ఉన్న తెలంగాణలో చేపట్టిన విధంగా దేశవ్యాప్తంగా కులగణన చేపట్టాలని ప్రైవేటు కళాశాలలు యూనివర్సిటీల్లో రిజర్వేషన్లు కల్పించాలని ఎస్సీ, ఎస్టీ, సబ్‌ప్లాన కోసం కేటాయించిననిధులను విడుదలచేయాలని రాహుల్‌గాంధీ డిమాండ్‌చేసారు. ప్రభుత్వం మెడలు వంచి అయినా వీటిని సాకారం చేసుకోవాలని విద్యార్థులకు రాహుల్ గాంధీ పిలుపునిచ్చారు.

# సీజ్‌ఫైర్ ఎవరడిగారో ప్రపంచానికి తెలుసు



## జీరో టారిఫ్ అంశాలు చర్చల్లో ఉండగా ప్రస్తావన అనవసరం: విదేశాంగ మంత్రి జైశంకర్

**న్యూఢిల్లీ, మే 15:** కాల్పుల విరమణకు ఎవరు పిలుపునిచ్చారో స్పష్టంగా వెల్లడి అయిందని పాకిస్థాన్‌ను ఉద్దేశించి విదేశాంగమంత్రి ఎస్ జైశంకర్ అన్నారు. అలాగే చాలా వస్తువులపై భారత్ జీరో టారిఫ్‌లు ఆఫర్‌చేసిందని అమెరికా అధ్యక్షుడుచేసిన వ్యాఖ్యలపైనా స్పందించారు. ఆపరేషన్ సిందూర్, భారత్ పాక్ కాల్పుల విరమణ ఒప్పందం గురించి ఆయన మాట్లాడుతూ మేం ఆదేశ మిలిటరీపై దాడిచేయలేదు. మే ఏడో తేదీ వెనక్కి తగ్గడానికి ఇష్టపడనివారు మే 10మాత్రం తగ్గారు. కాల్పుల విరమణ ఎవురు కోరుకున్నారో దీనినిబట్టే తెలుస్తుందని మంత్రి అన్నారు. భారత్ అమెరికా మధ్య వాణిజ్య ఒప్పందంకోసం చర్చలు జరుగుతున్న తరుణంలో భారత్ పాక్ ఉద్రిక్తతలకు తెరదించని పక్షంలో వాణిజ్యం నిలిపేస్తానంటూ ఇరుదేశాలకు స్పష్టంచేసానని, ఈక్రమంలో అవి అంగీకారానికి వచ్చాయని ఇటీవల అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్‌ట్రంప్‌చేసిన వ్యాఖ్యలపై భారత్ స్పందించింది. రెండుదేశాలమధ్య చర్చలు జరుగుతున్నాయి. అవి సంక్లిష్ట చర్చలు. ప్రతి అంశంపై నిర్ణయం తీసుకునేవరకూ అవికొనసాగుతూనే ఉంటాయని వాణిజ్య ఒప్పందం పరస్పర ప్రయోజనకరంగా ఉండాలని అది జరిగేవరకూ దాని గురించి ప్రకటనచేయడం తొందరపాటే అవుతుందని ట్రంప్‌ను ప్రస్తావించకుండా వ్యాఖ్యలు చేసారు. పాకిస్థాన్‌తో ముఖ్యంగా కాశ్మీర్‌పరంగా మూడో పక్షం జోక్యాన్ని భారత్ అనుమతించదని, కేంద్రంలోని ప్రతి ప్రభుత్వం ఇదే వైఖరిని అనుసరిస్తోందని అలాంటిది తాజా ఉద్రిక్తతలవేళ కాల్పులు విరమణ గురించి ట్రంప్ ప్రకటన చేయడం చర్చనీయాంశంగా మారింది. మనదేశ సమస్య అయిన కాశ్మీర్‌ను అంతర్జాతీయ సమస్యగా చేయడాన్ని కాంగ్రెస్ వ్యతిరేకించిందన్నారు.

పహల్గాం ఉగ్రదాడి, ఆపరేషన్ సిందూర్, భారత్ పాక్ కాల్పుల విరమణ ఒప్పందంపై తొలుత అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ప్రకటన చేయడం మొదలైన విషయాలు చర్చించడానికి కేంద్ర ప్రభుత్వం ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేయాలని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ ప్రధానిని కోరడం వంటి పరిణామాల క్రమంలో జైశంకర్ వ్యాఖ్యలు ప్రాధాన్యతను సంతరించుకున్నాయి.

## పర్వతారోహణకు వెళ్లి ముగ్గురు మృతి

**సియాటెల్(అమెరికా), మే 15:** అమెరికాలోని వాషింగ్టన్ రాష్ట్రంలో చోటుచేసుకున్న విషాదకర ఘటనలో భారత సంతతికి చెందిన ప్రముఖ ఇంజినీర్ సహా ముగ్గురు పర్వతారోహకులు ప్రాణాలు కోల్పోయారు. ఈ దుర్ఘటనలో భారత సంతతికి చెందిన విష్ణు ఇరిగిరెడ్డి మృతి చెందారు. సియాటెల్‌లో నివసిస్తున్న 48 ఏళ్ల విష్ణు, మరో ముగ్గురు స్నేహితులతో కలిసి నార్త్ క్యాస్కేడ్స్‌లోని నార్త్ ఎర్లీ వింటర్స్ స్పియర్స్ ప్రాంతానికి పర్వతారోహణకు వెళ్లారు. పర్వతాన్ని అధిరోహించి, కిందకు దిగుతున్న సమయంలో వాతావరణం ఒక్కసారిగా ప్రతికూలంగా మారడంతో ప్రమాదం సంభవించింది. వారు ఉపయోగించిన యాంకర్ పాయింట్ అదుపు తప్పి, సుమారు 200 అడుగుల లోయలో పడిపోయారు. ఈ దుర్ఘటనలో విష్ణు ఇరిగిరెడ్డితో పాటు మరో ఇద్దరు అక్కడికక్కడే మృతి చెందగా, బృందంలోని నాలుగో వ్యక్తి ప్రాణాలతో బయటపడ్డారు.

తీవ్ర గాయాలపాలైనప్పటికీ, ఆ యువకుడు సుమారు 64 కిలోమీటర్ల ప్రయాణించి, సురక్షిత ప్రాంతానికి చేరుకుని అధికారులకు ప్రమాదం గురించి సమాచారం అందించారు. ఆయన అందించిన వివరాలతో వెంటనే సహాయక చర్యలు ప్రారంభమయ్యాయి. రెస్క్యూ బృందాలు హెలికాప్టర్ల సహాయంతో ఘటనా స్థలానికి చేరుకుని, మృతదేహాలను వెలికితీశారు. విష్ణు ఇరిగిరెడ్డి, సియాటెల్‌లోని ప్రఖ్యాత ఎలక్ట్రానిక్ సంస్థ ఫ్లూక్ కార్పొరేషన్‌లో ఇంజినీరింగ్ విభాగానికి వైస్ ప్రెసిడెంట్‌గా బాధ్యతలు నిర్వర్తిస్తున్నారు. ఆయన తన రంగంలో నిష్ణాతుడిగా పేరుపొందడమే కాకుండా, గ్రేటర్ సియాటెల్ ప్రాంతంలో జరిగే పలు సామాజిక కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొనేవారు. విష్ణు మరణవార్త ఆయన కుటుంబ సభ్యుల్లో తీవ్ర విషాదాన్ని నింపింది.

## టిఆర్‌ఎఫ్‌ను ఉగ్రసంస్థగా ప్రకటించాలి

### ఐక్యరాజ్యసమితిలో భారత్ డిమాండ్

**న్యూయార్క్, మే 15:** జమ్ముకశ్మీర్‌లో జరిగిన పహల్గాం ఉగ్రదాడికి కారణమైన లష్కరే అనుబంధ ది రెసిస్టెన్స్ ఫ్రంట్ (టీఆర్‌ఎఫ్)ను ఉగ్ర సంస్థగా ప్రకటించాలని భారత్ డిమాండ్ చేస్తోంది. ఐక్యరాజ్యసమితి ఉన్నతాధికారులను భారత ప్రతినిధుల బృందం కలిసింది. పహల్గాం ఉగ్రదాడి గురించి వివరించింది. న్యూయార్క్‌లో ఉన్న భారత ప్రతినిధుల బృందం బుధవారం కౌంటర్ టెర్రరిజం కమిటీ ఎగ్జిక్యూటివ్ డైరెక్టరేట్ ఉన్నతాధికారులను కలిసింది. ఆంక్షల పర్యవేక్షణ బృందం, యూఎన్‌లోని ఇతర భాగస్వామ్య దేశాలతో చర్చలు జరిపింది. ఆఫీస్ ఆఫ్ కౌంటర్ టెర్రరిజం, కౌంటర్ టెర్రరిజం కమిటీ ఎగ్జిక్యూటివ్ డైరెక్టరేట్‌తో భేటీ అయిందని అధికార వర్గాలు వెల్లడించాయి. పహల్గాం మారణహోమానికి బాధ్యులుగా ప్రకటించుకున్న ది రెసిస్టెన్స్ ఫ్రంట్ సంస్థ, ఆర్టికల్ 370 రద్దు తర్వాత కొత్తగా ఏర్పాటైంది. ఉగ్రవాది షేక్ సాజిద్ గుల్ సుప్రీం కమాండర్‌గా, చీఫ్ ఆపరేషనల్ కమాండర్‌గా బాసిత్ అహ్మద్ దార్ ఆ ఉగ్రసంస్థ వ్యవహరిస్తున్నారు. అయితే ది రెసిస్టెన్స్ ఫ్రంట్‌ను కేంద్ర హోంశాఖ ఇప్పటికే ఉగ్రసంస్థగా ప్రకటించింది. 2023 జనవరి 6వ తేదీన గెజిట్ నోటిఫికేషన్ జారీ చేసింది. ఉగ్ర కార్యకలాపాల కోసం ఆన్‌లైన్ ద్వారా యువతను నియమించుకుంటోందని హోంశాఖ తెలిపింది. ఆయుధ, మాదక ద్రవ్యాల అక్రమ రవాణా వంటి చర్యలకు పాల్పడుతోందని చెప్పింది. ఉగ్రవాదంలో చేరేలా సామాజిక మాధ్యమాల వేదికగా ప్రభావితం చేస్తోందని, అందరినీ ప్రేరేపిస్తోందని వెల్లడించింది. ఏప్రిల్ 22న పహల్గాంకు దగ్గర్లో ఉన్న బైసరన్ లోయలో ది రెసిస్టెన్స్ ఫ్రంట్ ఉగ్రవాదులు కిరాతక చర్యకు పాల్పడి26 మంది అమాయకుల ప్రాణాలను పొట్టనపెట్టుకున్నారు. దీంతో భారత్ ఆపరేషన్ సిందూర్ చేపట్టి 100మంది ఉగ్రవాదులను హతమార్చింది. ఉగ్రస్థావరాలను మట్టుబెట్టింది.

# భారత్‌లో ఐఫోన్ల తయారీ వద్దన్నా..

## టిమ్‌కుక్‌కు నేనే సూచించా: అమెరికా అధ్యక్షుడు ట్రంప్




**దుబాయి, మే 15:** భారత్‌లో ఐఫోన్లను తయారు చేయవద్దని యాపిల్ సంస్థ సిఇఒ టిమ్‌కుక్‌కు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ సూచించారు. యాపిల్ ఐఫోన్లను భారత్‌లో తయారు చేయడం తనకు ఇష్టం లేదనీ, అత్యంత టారిఫ్‌లు విధించే దేశాల్లో భారత్ ఒకటని టిమ్‌కుక్‌కు చెప్పినట్లు ట్రంప్ తెలిపారు. దోహాలో ఓ వ్యాపార కార్యక్రమంలో పాల్గొన్న ట్రంప్, టిమ్‌కుక్‌తో తనకు చిన్న సమస్య ఉందని వ్యాఖ్యానించారు. టిమ్‌కుక్‌తో తాను బాగానే వ్యవహరిస్తున్నానని, ఇన్నేళ్లు చైనాలో ఐఫోన్లు తయారు చేసినా సహించామని ట్రంప్ తెలిపారు. ఇప్పుడు ఆయన ఐఫోన్లను భారత్ వ్యాప్తంగా తయారు చేయాలని యోచిస్తున్నారని చెప్పారు. భారత్ ప్రపంచంలో అత్యధిక సుంకాలు విధించే దేశాల్లో ఒకటన్న ట్రంప్, అక్కడ వ్యాపారం చేయడం చాలా కష్టమని యాపిల్ సిఇఒతో అన్నట్లు వివరించారు. భారత్ కోసం ఆలోచించాల్సిన అవసరం లేదనీ, ఆ దేశం తనను తాను చూసుకోగలదని టిమ్‌తో చెప్పినట్లు ట్రంప్ వెల్లడించారు. తన వల్ల యాపిల్ సంస్థ ఇప్పుడు యూఎస్‌లో 500బిలియన్ డాలర్ల పెట్టుబడి పెట్టాలని యోచిస్తోందని అన్నారు. తక్కువ తయారీ ఖర్చు ఉండటం వల్ల ఐఫోన్లు గతంలో ఎక్కువగా చైనాలో తయారయ్యేవి. ట్రంప్ వచ్చాక చైనాపై అధిక సుంకాలను ప్రకటించారు. యాపిల్ ఫోన్లు ఎక్కువగా అమెరికాలో అమ్ముడవుతాయి. ట్రంప్ సుంకాల వల్ల ఎటూ పోలేని పరిస్థితుల్లో యాపిల్, తన ఉత్పత్తిని భారత్‌కు మార్చాలని యోచించింది. ప్రస్తుతం భారత్‌లో యాపిల్‌కు తమిళనాడులో రెండు, కర్ణాటకలో ఒక తయారీ కేంద్రాలున్నాయి. గత ఆర్థిక సంవత్సరంతో పోలిస్తే ఈసారి ఐఫోన్ల అసెంబ్లింగ్ 60శాతం పెరిగింది. మరో రెండు ప్లాంట్లను ఏర్పాటు చేయాలని ఆ సంస్థ యోచిస్తోంది. ఈ నేపథ్యంలో అమెరికాలోనే పెట్టుబడులు పెట్టాలని ట్రంప్ యాపిల్‌పై ఒత్తిడి చేస్తున్నారు.

ఇక అదే కార్యక్రమంలో మాట్లాడిన ట్రంప్, తన చర్యల వల్ల అమెరికా దిగుమతులపై సుంకాలను సున్నాకు చేరుస్తామని భారత్ తనకు చెప్పిందని ట్రంప్ వ్యాఖ్యానించారు. ఇప్పటివరకు భారత్ అలాంటి ప్రకటనే చేయకపోవడం గమనార్హం. ఆపరేషన్ సిందూర్ తర్వాత కూడా ట్రంప్ ఇలాగే అవగాహనా రాహిత్యవ్యాఖ్యలు చేశారు. భారత్, పాకిస్థాన్ మధ్య యుద్ధాన్ని వాణిజ్యంతో నివారించినట్లు తెలిపారు. అయితే వాణిజ్యం ప్రస్తావనే తమ మధ్య రాలేదని భారత్ అధికారికంగా ప్రకటించింది.

# పిల్లర్‌మాటున నక్కిన ఉగ్రవాదిని గుర్తించిన డ్రోన్ కెమెరా

## ఎన్‌కౌంటర్ జరిపిన బలగాలు



**త్రాల్, (జమ్ముకాశ్మీర్), మే 15:** జమ్ముకశ్మీర్‌లోని పహల్గాం ఘటన తర్వాత ఉగ్రవాదుల ఏరివేతను ముమ్మరం చేసిన సైన్యం, ఆ దిశలో ముందుకు సాగుతోంది. ఈ మేరకు పుల్వామా జిల్లాలోని త్రాల్‌లో గురువారం ఉదయం జరిగిన ఎన్‌కౌంటర్‌లో ముగ్గురు జైషే మహ్మద్ ముఠాకు చెందిన ముష్కరులను హతమార్చింది. అందులో ఒక ఉగ్రవాదిను ముట్టబెట్టిన డ్రోన్ దృశ్యాలు ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి. త్రాల్ ప్రాంతంలోని నదిర్ గ్రామంలో ఉగ్రవాదుల కదిలికలపై నిఘా వర్గాల ద్వారా సమాచారం అందింది. దీంతో భద్రతా సిబ్బంది తనిఖీలు చేపట్టింది. అప్పుడే ఉగ్రవాదులు కాల్పులు జరపగా, వెంటనే ఎన్‌కౌంటర్ మొదలైంది. కొన్ని గంటలపాటు కాల్పులు జరిగాయి. ముగ్గురు ఉగ్రవాదులను హతమార్చాయి భద్రతా దళాలు. వారిని ఆసిఫ్ అహ్మద్ షేక్, అమిర్ నజిర్‌వని, యావర్ అహ్మద్ భట్‌గా గుర్తించాయి. అయితే ఎన్‌కౌంటర్ సమయంలో ఒక ఉగ్రవాది నిర్మాణంలో ఉన్న భవనంలోని బేస్‌మెంట్ వెళ్లి దాకున్నాడు. దీంతో అతడు ఎక్కడ ఉన్నాడో తెలుసుకునేందుకు భద్రతా దళాలు డ్రోన్ కెమెరాను రంగంలోకి దించాయి. అప్పుడు ముష్కరుడు ఓ పిల్లర్ చాటున ఉన్నట్టు గుర్తించి చుట్టుముట్టాయి. ఆ తర్వాత మట్టు బెట్టాయి. ఆ దృశ్యాలు డ్రోన్ కెమెరాలో రికార్డవ్వగా, ఇప్పుడు వైరల్ అయ్యాయి. కాగా, గత రెండు రోజుల్లో రెండు ఎన్‌కౌంటర్లు జరిగాయి. దక్షిణ కశ్మీర్‌లోని షోపియన్ జిల్లాలో గురువారం జరిగిన ఆపరేషన్‌లో ఇద్దరు టాప్ లష్కరే ఉగ్రవాదులను భద్రతా దళాలు మట్టుబెట్టాయి. వీరిని షహిద్ కుట్టా, అద్నాన్ షఫిగా గుర్తించాయి. షహిద్ 2023లో లష్కరేలో చేరగా, గతేడాది ఏప్రిల్‌లో ఓ రిసార్ట్ వద్ద కాల్పుల ఘటనకు అతడే బాధ్యుడు. అప్పుడు ఇద్దరు జర్మనీ పర్యటకులు, వ్యాన్ డ్రైవర్ గాయపడ్డారు. ఇటీవల పహల్గాం ఉగ్రదాడి తర్వాత ప్రతీకారంగా షహిద్ ఇంటిని భద్రతా దళాలు పేల్చేశాయి.

# అమెరికాలో భారత్ విద్యార్థి విడుదలకు కోర్టు ఆదేశం

**వర్జీనియా(యుఎస్‌ఎ), మే 15:** హమాస్ భావజాలాన్ని వ్యాప్తి చేస్తున్నారన్న ఆరోపణలపై అమెరికాలో అరెస్టయిన భారత విద్యార్థి బదర్ ఖాన్ సురికి అక్కడి న్యాయస్థానంలో భారీ ఊరట లభించింది. నిర్బంధంలో ఉన్న సురిని వెంటనే విడుదల చేయాలని న్యాయస్థానం ఆదేశించింది. అతడిని టెక్సాస్ నుంచి వర్జీనియాకు వెళ్లేందుకు అనుమతించాలని డిస్ట్రిక్ట్ జడ్జి తన ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. వాషింగ్టన్ డీసీలోని జార్జ్‌టౌన్ యూనివర్సిటీలో పోస్ట్ డాక్టోరల్ విద్యార్థిగా ఉన్న బదర్ ఖాన్ సురి హమాస్‌కు మద్దతుగా ప్రచారం నిర్వహిస్తున్నాడని డిపార్ట్‌మెంట్ ఆఫ్ హోమ్‌ల్యాండ్ సెక్యూరిటీ (డిహెచ్‌ఎస్) ఆరోపించింది. అతడికి హమాస్‌లోని పలువురితో సంబంధాలు ఉన్నట్లు పేర్కొంది. దీంతో అతడి వీసాను రద్దుచేసి, వర్జీనియాలోని నివాసం నుంచి అదుపులోకి తీసుకున్నారు. దీంతో తన అరెస్టును సవాల్ చేస్తూ సురి కోర్టును ఆశ్రయించాడు. ఇది పూర్తిగా రాజకీయకుట్ర అని తన పిటిషన్‌లో ఆరోపించాడు. విచారణ జరిపిన ఈస్టర్న్ డిస్ట్రిక్ట్ ఆఫ్ వర్జీనియా కోర్టు అతడికి తాత్కాలిక ఉపశమనం కల్పించింది.

తదుపరి ఉత్తర్వులు వచ్చేంతవరకు అతడిని అమెరికా నుంచి బహిష్కరించకూడదని స్పష్టం చేసింది. ప్రస్తుతం సురీని లూసియానాలోని ఇమిగ్రేషన్ డిటెన్షన్ సెంటర్‌లో ఉంచినట్లు అమెరికన్ సివిల్ లిబర్టీస్ యూనియన్ వెల్లడించింది. అక్కడి నుంచి వెంటనే అతడిని విడుదల చేయాలని అధికారులను కోర్టు ఆదేశించింది.

# నిర్బంధంలో జవాన్‌పై తీవ్ర మానసిక హింస



**లాహోర్, మే 15:** పాక్ రేంజర్ల నిర్బంధంలో గత 21 రోజులుగా ఉన్న సరిహద్దు భద్రతా దళం జవాన్ పూర్ణమ్ కుమార్‌షా విడుదలైన సంగతి తెలిసిందే. పాక్ అదుపులో ఉన్నపుడు ఆయనను నిద్రపోనివ్వలేదని, దూషించారని సంబంధిత వర్గాలుతెలిపాయి. నిర్బంధంలోఉన్నన్ని రోజులు పాక్ అధికారులు పూర్ణమ్‌ను మూడు ప్రాంతాల్లో తిప్పి ఒక లొకేషన్ జైలు సెల్‌లో ఉంచారు. వారివద్ద ఉన్ననన్ని రోజులు చాలావరకూ కళ్లకు గంతలుకట్టేఉంచారని సమాచారం. ఆయనను శారీరకంగా హింసకు గురిచేయలేదు కానీ, మాటలతో మాత్రం వేధింపులకు గురిచేసినట్లు చెప్పాడు. కనీసం నిద్రపోనివ్వలేదని, బ్రష్ చేసుకోనివ్వలేదని తేలింది. అలాగే రిహద్దులో మోహరింపు గురించి అక్కడ ఉండే సీనియర్ అధికారుల గురించి వివరాలు రాబట్టేందుకు ప్రయత్నించారని పేర్కొన్నాయి. కాంటాక్ట్స వివరాలు ఇవ్వాలని అధికారులు ఒత్తిడిచేసారని తెలుస్తోంది. అయితే బిఎస్‌ఎఫ్ నిబంధనల ప్రకారం ఆయన వద్ద ఎలాంటి ఫోన్ లేకపోవడంతో వారికి వివరాలుఅందలేదు. ఇక ఈప్రశ్నలన్నీ అడిగినఅధికారులు సివిల్ దుస్తుల్లో ఉన్నట్లు తెలిసింది. పంజాబ్‌లోని ఫిరోజ్‌పూర్ సెక్టార్‌లో అంతర్జాతీయ సరిహద్దు వెంబడి రైతులకు రక్షణగా గతనెల 23న గస్తీనిర్వహిస్తున్న సమయంలో పూర్ణమ్ అస్వస్థతకు గురయ్యారు. సమీపంలో ఓ చెట్టు కనబడటంతో దానికింద విశ్రాంతి తీసుకున్నారు. అది పాక్ భూభాగం అన్న అంశాన్ని గుర్తించలేకపోయారు. పాకిస్థాన్ రేంజర్స్ ఆయనను నిర్బంధంలోకి తీసుకున్నారు. జవాన్ విడుదలకోసం రెండుదేశాల భద్రతాదళాలు ఆరుసార్లు చర్చలుజరిపాయి. మరోవైపు పూర్ణమ్ కుటుంబసభ్యులు తీవ్రంగా ఆందోళన చెందారు. భర్త విడుదలకోసం ఆయన భార్య కేంద్రాన్ని వేడుకున్నారు. కొన్నాళ్లపాటు భారత్ అధికారుల అభ్యర్థనలు పట్టించుకోకుండా పాక్ రేంజర్లు కాలయాపనచేసారు.

అయితే ఈనెల మొదటివారంలో రాజస్థాన్‌లోని శ్రీగంగానగర్ సమీపంలో మన భూభాగంలోకి ప్రవేశించిన పాక్ రేంజర్ మహ్మదుల్లాను బిఎస్‌ఎఫ్ అదుపులోకి తీసుకుంది. దీనితో పాకిస్థాన్ పైనా ఒత్తిడిపెరిగింది. ఈ క్రమంలోనే పూర్ణమ్‌ను విడుదలచేసింది. బిఎస్‌ఎఫ్‌కూడా పాక్ రేంజర్‌ను అప్పగించింది.

## ఎంపి మంత్రి విజయ్ షాపై సుప్రీం ఆగ్రహం

### ముందు హైకోర్టులో క్షమాపణలు చెప్పాలని ఆదేశం



**న్యూఢిల్లీ, మే 15:** ఆపరేషన్ సిందూర్ వివరాలను మీడియాకు తెలియజేసిన కల్నల్ సోఫియా ఖురేషీపై వివాదాస్పద వ్యాఖ్యలు చేసిన మధ్యప్రదేశ్ మంత్రి విజయ్ షాపై సుప్రీంకోర్టు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. మంత్రి వంటి గౌరవప్రదమైన పదవిలోఉండి ఎలాంటి మాటలు మాట్లాడుతున్నారో అర్థమవుతుందా అని నిలదీసింది. కర్నల్ సోఫియాపై వివాదాస్పద వ్యాఖ్యల చేసినందుకు మధ్యప్రదేశ్ మంత్రి విజయ్ షాపై కేసు నమోదుచేయాలని ఆ రాష్ట్ర హైకోర్టు ఆదేశాలు జారీచేసింది. వాటిని సవాలు చేస్తూ ఆయన సుప్రీంకోర్టును ఆశ్రయించగా తక్షణమే విచారణ చేపట్టాలని మంత్రి తరఫు న్యాయవాది చీఫ్ జస్టిస్ గవాయ్ నేతృత్వంలోని ధర్మాసనాన్ని అభ్యర్థించారు. ఈ సందర్భంగా మంత్రి వ్యాఖ్యలపై జస్టిస్ గవాయ్ ఆగ్రహం వ్యక్తం చేశారు.

బాధ్యత గల మంత్రిగా ఉండి ఈ తరహా ప్రకటనలు చేయడం ఏంటని నిలదీశారు. హైకోర్టు ఆదేశాలపై స్టే ఇవ్వాలని మంత్రి తరఫు న్యాయవాది అభ్యర్థించగా శుక్రవారం విచారణ చేపడతామని సుప్రీం ధర్మాసనం పేర్కొంది. ముందు వెళ్లి హైకోర్టులో క్షమాపణలు చెప్పాలని ఆదేశించింది. ఇలాంటి అంశాల్లో కాస్త సున్నితంగా వ్యవహరించండి అని ఆగ్రహం వ్యక్తం చేసింది. దేశంలో సమగ్రత, క్రమశిక్షణ, త్యాగం, నిస్వార్థం, గౌరవం, అజేయమైన ధైర్యం నిండి ఉన్న సంస్థ ఒక్క సైన్యం మాత్రమే అని బెంచ్ న్యాయమూర్తులు అన్నారు.

## పాక్ అణుకేంద్రాలనుంచి రేడియేషన్ లీకేజి లేదు..

### వియన్నా అంతర్జాతీయ సంస్థ వెల్లడి

**వియన్నా, మే 15:** భారత్, పాకిస్థాన్ మధ్య ఇటీవల నెలకొన్న సైనిక ఉద్రిక్తతల నేపథ్యంలో పాకిస్థాన్‌లోని ఏ అణు కేంద్రం నుంచి కూడా ఎలాంటి రేడియేషన్ లీక్ కాలేదని అంతర్జాతీయ అణు ఇంధన సంస్థ (ఐఎఇఎ) స్పష్టం చేసింది. ఈ మేరకు వియన్నా కేంద్రంగా పనిచేస్తున్న ఈ అంతర్జాతీయ అణు పర్యవేక్షణ సంస్థ ఒక ప్రకటన విడుదల చేసింది. పాకిస్థాన్‌లో ఏదైనా అణు ఘటన లేదా రేడియోధార్మికత లీకేజీ జరిగినట్లు దృష్టికి వచ్చిందాఅన్ని ప్రశ్నకు ఐఏఈఏ అధికార ప్రతినిధి స్పందిస్తూ, మీరు ప్రస్తావిస్తున్న నివేదికల గురించి మాకు తెలుసు. ఐఎఇఎ వద్ద అందుబాటులో ఉన్న సమాచారం ప్రకారం, పాకిస్థాన్‌లోని ఏ అణు కేంద్రం నుంచీ ఎలాంటి రేడియేషన్ లీక్ లేదా రేడియోధార్మికత విడుదల కాలేదు అని తెలిపారు. 2005లో ఏర్పాటైన ఐఎఇఎకు చెందిన ఇన్సిడెంట్ అండ్ ఎమర్జెన్సీ సెంటర్ (ఐఇసి), అణు ప్రమాదాలు, రేడియేషన్ సంఘటనలకు సంబంధించి అంతర్జాతీయ సహాయాన్ని సమన్వయం చేయడంలో కీలక పాత్ర పోషిస్తుంది. అంతకు ముందు, పాకిస్థాన్‌లోని కిరానా హిల్స్ ప్రాంతంలో ఉన్న అణు కేంద్రాలపై భారత్ దాడి చేసిందన్న వార్తలను భారత వైమానిక దళం ఖండించింది. కిరానా హిల్స్‌పై తాము ఎలాంటి దాడి చేయలేదని ఎయిర్ మార్షల్ ఏకే భారతి, ఎయిర్ ఆపరేషన్స్ డీజీ రెండు రోజుల క్రితం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో స్పష్టం చేశారు. ఇదిలా ఉండగా, పాకిస్థాన్‌లోని కొన్ని సురక్షిత అణు ప్రాంతాల్లో రేడియేషన్ లీకేజీ జరిగిందన్న నివేదికల నేపథ్యంలో అమెరికా ఏదైనా బృందాన్ని ఇస్లామాబాద్‌కు పంపిందా అని మే 13న వాషింగ్టన్ డీసీలో జరిగిన యూఎస్ స్టేట్ డిపార్ట్‌మెంట్ ప్రెస్ బ్రీఫింగ్‌లో ప్రధాన డిప్యూటీ అధికార ప్రతినిధి థామస్ పిగాట్‌ను ప్రశ్నించగా, ఈ సమయంలో దీనిపై చెప్పడానికి నా వద్ద ఏమీ లేదు అని సమాధానమిచ్చారు.

# జమ్ముకాశ్మీర్‌లో ఎన్‌కౌంటర్

## ముగ్గురు ఉగ్రవాదులు హతం



**శ్రీనగర్, మే 15:** జమ్ముకాశ్మీర్‌లో ఉగ్రవాదులు కోసం ముమ్మరవేట కొనసాగుతోంది. పుల్వామా జిల్లాలోని త్రాల్ ప్రాంతంలో ఉగ్రవాదులు నక్కినట్లు నిఘా వర్గాలనుంచి సమాచారం రావడంతో భద్రతా బలగాలు తనిఖీలు చేపట్టాయి. ఈక్రమంలోనే నాదిర్‌గ్రామంలో గాలింపుచేస్తుండగా ఉగ్రవాదులు కాల్పులు జరిపారు. దీనితో భద్రతా సిబ్బంది ఎదురు కాల్పులుచేపట్టారు. ఈ ఎన్‌కౌంటర్‌లో జైషే మహ్మద్ ముఠాకు చెందిన ముగ్గురు ఉగ్రవాదులు హతమైనట్లు అధికారులు వెల్లడించారు. హతులను ఆసిఫ్ అహ్మద్‌షేక్ అమిర్‌నజీర్‌వని, యావర్ అహ్మద్ భట్‌గా గుర్తించారు. పహల్గాం ఉగ్రదాడిలో వీరి హస్తం ఉందా అన్న కోణంలో దర్యాప్తుచేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

జమ్ముకాశ్మీర్‌లో ఎన్‌కౌంటర్ జరగడం 48 గంటల్లో ఇది రెండోసారి మంగళవారం షోపియాన్ ప్రాంతంలోని జిన్‌పాథర్ కెల్లర్‌లో చోటుచేసుకున్న ఎదురు కాల్పుల్లో ముగ్గురు ఉగ్రవాదులను భద్రతా బలగాలు మట్టుబెట్టాయి. వీరిని లష్కరే తాయిబాకు చెందిన ముఠా సభ్యులుగా గుర్తించారు.

కాశ్మీర్‌లోయలోపలు దాడులకు పాల్పడినట్లు భద్రతా బలగాలు వెల్లడించాయి. ఏప్రిల్ 22న పహల్గాంలోని బైసారన్‌లోయలో పర్యాటకులపై ఉగ్రవాదులు మారణహోమానికి పాల్పడిన సంగతి తెలిసిందే. ఈ ఘటనలో 26 మంది ప్రాణాలు కోల్పోయారు. సైనిక దుస్తుల్లో వచ్చిన ఉగ్రవాదులు అతిసమీపంనుంచి కాల్పులుజరిపిన అనంతరం అటవీప్రాంతంలోకి పారిపోయారు. వీరికోసం భద్రతా సిబ్బంది తీవ్రంగా గాలిస్తున్నారు.

ఉగ్రదాడికి కారకులుగా భావిస్తున్న ముగ్గురు పాకిస్థానీ ఉగ్రవాదుల ఫోటోలతో కూడిన పోస్టర్లను కూడా ఏర్పాటుచేసారు.



## ఆడబిడ్డల ఆత్మాభిమానాన్ని తాకట్టుపెట్టారు

### విదేశీ వనితల కాళ్లు కడిగించడం ఏమిటి?

### కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి

**హైదరాబాద్, మే 15,ప్రభాతవార్త:** తెలంగాణ ఆత్మగౌరవాన్ని, మన ఆడబిడ్డల ఆత్మాభిమానాన్ని తాకట్టుపెట్టారంటూ కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి మండిపడ్డారు. తెలంగాణ ఆడపడుచులతో విదేశీ వనితల కాళ్లు కడిగించడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రపంచదేశాల ముందు తెలంగాణ ఆత్మగౌరవాన్ని పెంచాల్సింది పోయి, వారి ముందు మన ఆత్మాభిమానాన్ని తాకట్టుపెట్టేట్లుగా కాంగ్రెస్ ప్రభుత్వం వ్యవహరించడం సిగ్గుచేటు అన్నారు. 72వ మిస్‌వరల్డ్ పోటీల్లో భాగంగా కల్చరల్, స్పిరిచువల్‌టూర్‌లో పాల్గొనేందుకు యునెస్కో వరల్డ్ హెరిటేజ్ సైట్ అయిన రామప్ప దేవాలయానికి ప్రపంచ అందగత్తెలు వచ్చిన సందర్భంలో విదేశీ వనితల కాళ్లను తెలంగాణ మహిళలతో, దళిత, గిరిజన యువతులతో కడిగించడం రేవంత్ రెడ్డి ప్రభుత్వం అహంకారానికి నిదర్శనం అన్నారు. మహిళా సాధికారతకు, మహిళల ధైర్యసాహసాలకు ప్రతీక అయిన రాణి రుద్రమదేవి ఏలిన గడ్డపై, చారిత్రక రామప్ప ఆలయ ప్రాంగణంలో తెలంగాణ మహిళలను అవమానించడం దురదృష్టకరం అన్నారు. సమ్మక్క, సారలమ్మ పుట్టిన గడ్డపై మహిళలకు అత్యంత తీవ్రమైన అవమానం జరిగిందన్నారు. సోనియాగాంధీ, రాహుల్ గాంధీలతోపాటుగా రేవంత్‌రెడ్డి భారతీయ మహిళలకు, తెలంగాణ మహిళా సమాజానికి బేషరతుగా క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు.

### మతాన్ని రాజకీయాల కోసం వాడుకోవద్దు: మంత్రి సీతక్క

**హైదరాబాద్, మే 15, ప్రభాతవార్త :** మతాన్ని రాజకీయాలకు వాడుకోవదని, మానవత్వంతో కూడిన మతాన్ని



ప్రజలు ఇష్టపడతారని పంచాయతీరాజ్ శాఖ మంత్రి సీతక్క అన్నారు. సికింద్రాబాద్ లోని హరిహర కళాభవన్ దహించు అగ్ని మినిసీస్ ఆధ్వర్యంలో పరిశుద్ధాత్మ అగ్ని సదస్సులు పేరుతో జరుగుతున్న యూత్ మీటింగ్స్‌కు మంత్రి సీతక్క ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. మతానికి మానవత్వం జోడిస్తేనే లోక కల్యాణం అవుతుందన్నారు. మతాలు వేరైనా, దేవుళ్లు వేరైనా ఎవరి విశ్వాసాలు వారివని ఎవరి విశ్వాసాలను వారు నమ్ముతూ సాటి మనిషిని ప్రేమించాలన్నారు. మనదేశం లౌకిక రాజ్యాంగంగా పెదలు నిర్మించారని, ఇక్కడ అన్ని మతాల పట్ల సమాన గౌరవం ఉంటుందన్నారు. మత సంస్థలు మత ప్రచారానికే పరిమితం కాకుండా ప్రజల సౌఖ్యం, ఆరోగ్యం కోసం పాటు పడాలని మనం చేసే సేవ వెయ్యేండ్లు ప్రజలు గుర్తు పెటుకోవాలని ఆమె సూచించారు. మినిసీస్ వ్యవస్థాపకులు బిషప్ డాకర్ థామస్ మాట్లాడుతూ తెలంగాణ, ఏపీలో సంఘాలతో కేవలం యేసు క్రీసు సువార్తనే కాకుండా అనేక సేవా కార్యక్రమాలు చేపడుతున్నామన్నారు. పేదలకు అన్నదానం, వితంతువులకు కుటు శిక్షణ, కుటు మిషన్ల పంపిణీ, అనాథ పిల్లలకు ఉచిత విద్య, యువతులకు వివాహాలు జరిపిస్తామన్నారు. ఈనెల 17వ తేదీ వరకు ఈ సదస్సులు జరుగుతాయని చెప్పారు.

## బెల్లంకొండ సాయిశ్రీనివాస్‌పై కేసు నమోదు

**హైదరాబాద్ (పంజగుట్ట), మే 15, ప్రభాతవార్త:** సినీనటుడు బెల్లంకొండ శ్రీనివాస్‌పై జూబ్లీహిల్స్ పోలీసులు కేసునమోదు చేశారు. జూబ్లీ హిల్స్ పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. గత మంగళవారం హీరో బెల్లంకొండ శ్రీనివాస్ జూబ్లీహిల్స్ జర్నలిస్ట్ కాలనీలో తానే స్వయంగా కారు నడుపుకుంటూ వేగంగా రాంగ్ రూట్‌లో రాసాగాడు. ఇది గమనించిన అక్కడ విధులు నిర్వహిస్తున్న ట్రాఫిక్ కానిస్టేబుల్ ఎదురుగా వచ్చి ఇదేమిటని అడగడంతో కానిస్టేబుల్‌పైకి కారు దూసుకువచ్చే ప్రయత్నం జరిగింది. వెంటనే తేరుకున్న కానిస్టేబుల్ బెల్లంకొండను ఆపి ఇదేమిటని ప్రశ్నించగా మొదట దబాయించాడు. తర్వాత కానిస్టేబుల్ గట్టిగా మాట్లాడడంతో చల్లగా అక్కడ నుంచి కారులో జారుకున్నాడు. ఈ దృశ్యాలు రోడ్డు మీద ప్రయాణించేవారు చిత్రీకరిస్తుండడంతో శ్రీనివాస్ అక్కడనుండి వెళ్లిపోయాడు. ఈ విషయం ఉన్నతాధికారులకు చేరడంతో కానిస్టేబుల్ నరేష్‌ను పిలిచి వివరాలు అడిగారు. అంతేకాకుండా విషయం సోషల్ మీడియాలో విపరీతంగా ప్రచారం జరగడంతో పోలీసు ఉన్నతాధికారులు అప్రమత్తమయ్యారు. వెంటనే కానిస్టేబుల్ నరేష్ నుండి ఫిర్యాదు స్వీకరించి బెల్లంకొండ సాయి శ్రీనివాస్‌పై కేసునమోదు చేశారు. సెలబ్రెటీలు అయితే ఏమయినా చేయవచ్చు.. తమను అడిగేవారు లేరనే ధీమాతో ఎలాగైనా ప్రవర్తించవచ్చని కొందరు అనుకుంటూ అభాసుపాలవుతుంటారు. ఈ కోవలోనే సినీహీరోగా ఇపుడిపుడే నిలదొక్కుకుంటున్న బెల్లంకొండ శ్రీనివాస్ దురుసుగా ప్రవర్తించి అభాసుపాలయ్యాడు.

## ప్రైవేట్ ఇంజినీరింగ్ కాలేజీల అక్రమాలపై విచారణ జరిపించాలి

### ఫీజులను పెంచకుండా నిర్ణయం తీసుకోవాలి

### ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కమిటీ డిమాండ్

**హైదరాబాద్, మే15,ప్రభాతవార్త:** రాష్ట్రంలోని ప్రైవేట్ ఇంజనీరింగ్ కాలేజీల అక్రమాలపై విచారణ జరిపించాలని భారత విద్యార్థి ఫెడరేషన్(ఎస్ఎఫ్ఐ) తెలంగాణ రాష్ట్ర కమిటీ ప్రభుత్వాన్ని డిమాండ్ చేసింది. రాష్ట్రంలో ఈ ఏడాది ఇంజనీరింగ్ ఫీజులను పెంచకుండా నిర్ణయం తీసుకోవాలని సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఎస్ రజనీకాంత్, రాష్ట్ర కార్యదర్శి టి నాగరాజు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్రంలో ఇంజనీరింగ్ కళాశాలల అనుమతులకు సంబందించి ఉన్నత విద్యామండలి ఈ కాలంలో తనిఖీలు నిర్వహించింది. ఈ తనిఖీలలో అనేక లోపాలు బయటపడ్డాయన్నారు. విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా అధ్యాపలకులను నియమించకుండా బయోమెట్రిక్ విధానాన్ని అమలు చేయటం కోసం సిలికాన్ వేలి ముద్రలని వేస్తూ .. అక్రమంగా అధ్యాపలకులు ఎక్కువగా ఉన్నారనే పేరుతో ప్రభుత్వాన్ని, ఉన్నత విద్యామండలిని ప్రైవేట్ ఇంజనీరింగ్ కాలేజీలు మోసం చేస్తున్నాయని మండిపడ్డారు. రాష్ట్రంలో 175 ఇంజనీరింగ్ కళాశాలలు ఉండగా అందులో కేవలం పదుల సంఖ్యలోని ఇంజనీరింగ్ కాలేజీలు మాత్రమే టిఎఎఫ్ఆర్‌సి నిబందనలకు అనుగుణంగా అధ్యాపకులు సౌకర్యాలు కలిగి ఉన్నాయన్నారు. మిగిలిన కాలేజీల్లో ఎక్కడ కూడా ఆ రూపంలో అనుమతులు లేవన్నారు. రీయంబర్స్‌మెంట్‌ను పొందాలనే దురుద్ధేశంతో విద్యార్థులను చేర్పించుకోవటం కోసం కొత్తకొత్త కోర్సుల పేరుతో లక్షల రూపాయలు ఫీజులు పెంచుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. రాష్ట్రంలోని కొన్ని ఇంజనీరింగ్ కాలేజీలు తమ ఫీజును సుమారు రూ.2.40లక్షలకి, రూ. 1.75లక్షలకి ఫీజులు పెంచాలని ప్రతిపాదనలు టిఎఎఫ్ఆర్‌సికి ఇచ్చాయని గుర్తు చేశారు. ఆయా కాలేజీలు టిఎఎఫ్ఆర్‌సి దగ్గర ఈ ఫీజులు నిర్ణయింప చేయడం కోసం తాము అధ్యాపకుల మీద ఎక్కువగా ఖర్చు పెడుతున్నామని, మౌలిక వసతులు కల్పించిడం కోసం ఖర్చు పెడుతున్నామని చెప్పాయన్నారు. వాటి ద్వారా కొన్ని వందల కోట్ల అవినీతికి పాల్పడే ప్రయత్నం చేస్తున్నారని ఎస్ఎఫ్ఐ నాయకులు ఆందోళన వ్యక్తం చేశారు. ప్రైవేటు ఇంజనీరింగ్ కాలేజీలు సరైన సౌకర్యాలు లేకుండా అలాగే ఒక్కొక్క ఇంజనీరింగ్ కాలేజిలో కంప్యూటర్ సైన్స్‌కి ఏటా వేల సీట్లను పెంచడానికి ప్రభుత్వం దగ్గర అక్రమ పద్ధతులలో అనుమతులు తీసుకుంటున్నారని విమర్శించారు. అనుమతులు తీసుకున్న తరువాత రూ. 14 లక్షల నుండి రూ. 20 లక్షలు అక్రమ డొనేషన్లు తీసుకుంటున్న పరిస్థితి తెలంగాణలో ఉందన్నారు. ఈ నేపథ్యంలో తనిఖీల వివరాలను బహిర్గతం చేయాలని డిమాండ్ చేశారు.

# ఇందిరమ్మ ఇంటిపై నిబంధనలు సడలింపు

### 600 చ. అడుగుల విస్తీర్ణం మించినా బిల్లులు ఇవ్వాలని నిర్ణయం

**హైదరాబాద్, మే 15, ప్రభాతవార్త:** తెలంగాణ ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్ల పథకంలో ఇంటి విస్తీర్ణం నిబంధనలను తాత్కాలికంగా సడలించింది. 600 చ.అ. మించి పునాది వేసిన లబ్ధిదారులకు కూడా బిల్లులు ఇవ్వాలని నిర్ణయం తీసుకుంది. పునాది పైన 600 చ.అ లోపే ఇంటి నిర్మాణం చేపడతామని హామీ ఇస్తే బిల్లులు చెల్లించేందుకు సిద్ధమయ్యారు. అవగాహన లేని కారణంగా నిబంధనలు అతిక్రమించిన పేదవారికి ఇది నిజంగా ఊరటనిచ్చే అంశమే.తెలంగాణ ప్రభుత్వం పేదలకు ఇందిరమ్మ ఇళ్ల పథకం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన విషయం తెలిసిందే. తొలి విడతలో రాష్ట్రవ్యాప్తంగా లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియ కూడా పూర్తయింది. గృహ నిర్మాణ విస్తీర్ణంపై ఉన్న నిబంధనల విషయంలో లబ్ధిదారులకు సరైన అవగాహన ఉండటం లేదు. సొంత స్థలం కలిగిన పేదవారు 400 నుండి 600 చదరపు అడుగుల విస్తీర్ణంలో తమకు నచ్చిన విధంగా ఇల్లు నిర్మించుకోవచ్చు.ఇందుకోసం ప్రభుత్వం ఐదు విడతల్లో మొత్తం రూ. ఐదు లక్షల ఆర్థిక సహాయం అందిస్తుంది. అయితే కొందరు లబ్ధిదారులు అవగాహన లోపంతో 600 చదరపు అడుగుల కంటే ఎక్కువ స్థలంలో నిర్మాణాలు చేపట్టారు. దీంతో వారికి పునాది దశలో విడుదల చేయాల్సిన మొదటి విడత రూ. లక్ష బిల్లును అధికారులు నిలిపేశారు. నిబంధనలు అతిక్రమించిన వారిని అనర్హులుగా పరిగణించి చెల్లింపులు నిలిపివేయడంతో లబ్ధిదారులు ఆందోళన చెందారు. తమకు నిబంధనల గురించి తెలియక పొరపాటు జరిగిందని.. తెలిస్తే 600 చదరపు అడుగులలోపే నిర్మాణం చేపట్టేవారమని, వారు ప్రభుత్వానికి విన్నవించుకున్నారు. లబ్ధిదారుల విజ్ఞప్తిని సానుకూలంగా పరిశీలించిన ప్రభుత్వం వారికి ఊరట కలిగించే నిర్ణయం తీసుకుంది.పునాది వరకు 600 చదరపు అడుగుల విస్తీర్ణంలో నిర్మాణం చేపట్టి మొదటి విడత బిల్లులు నిలిచిపోయిన లబ్ధిదారులు,పునాదిపై నిర్మాణం 600 చదరపు అడుగులలోపే పూర్తి చేస్తామని హామీ పత్రం సమర్పిస్తే వారికి బిల్లులు చెల్లించాలని ఆదేశాలు జారీ చేసింది.

ఈ నిర్ణయంతో రాష్ట్రంలోని పలు జిల్లాల్లో 600 చదరపు అడుగుల కంటే ఎక్కువ విస్తీర్ణంలో నిర్మాణాలు చేపట్టిన లబ్ధిదారులకు ఊరట లభించింది.ఈ పథకం కింద పైలట్ ప్రాజెక్టుగా ఎంపిక చేసిన ప్రతి మండలంలోని ఒక గ్రామం చొప్పున మొత్తం 31 గ్రామాల్లో 1906 ఇళ్లను మంజూరు చేసి లబ్ధిదారులను ఎంపిక చేశారు.వీరిలో పునాది స్థాయి వరకు నిర్మాణం పూర్తి చేసిన 200 మంది లబ్ధిదారులకు ఒక్కొక్కరికి రూ. లక్ష చొప్పున మొదటి విడత చెల్లించారు. ప్రస్తుతం,ప్రతి నియోజకవర్గంలో మంజూరు చేసిన3,500 ఇళ్ల లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియ కొనసాగుతోంది.అధికారులు లబ్ధిదారులకు 600 చదరపు అడుగుల విస్తీర్ణం మించకుండా ఇల్లు నిర్మించాలని సూచిస్తున్నారు.ఈ పథకం పేద ప్రజల సొంతింటి కలను నెరవేర్చడానికి ప్రభుత్వం తీసుకున్న ఒక ముఖ్యమైన నిర్ణయం. నిబంధనల విషయంలో ప్రభుత్వం కొంత వెసులుబాటు కల్పించడం లబ్ధిదారులకు ఊరటనిచ్చే విషయం. లబ్ధిదారులు కూడా ప్రభుత్వం నిర్దేశించిన మార్గదర్శకాలను అనుసరించి తమ ఇంటి నిర్మాణాలను పూర్తి చేసుకోవాలని అధికారులు సూచిస్తున్నారు.

## భూ వివాదాలకు శాశ్వత పరిష్కారం



### కర్ణాటక లైసెన్స్‌డ్ సర్వేయర్ల విధానం

### 17 నుంచి దరఖాస్తుల స్వీకరణ

### మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి

**హైదరాబాద్, మే 15, ప్రభాతవార్త:** రైతులకు మరింత మెరుగైన సేవలుఅందించేలా భూ లావాదేవీలను సమర్ధవంతంగా పారదర్శకంగా నిర్వహించేందుకు కఠిన చర్యలు తీసుకుంటు న్నామని రెవెన్యూ,హౌసింగ్,సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి వెల్లడించారు.

ఇందుకు సంబంధించి కర్ణాటక రాష్ట్రంలో విజయవంతమైన లైసెన్స్‌డ్ సర్వేయర్ విధానాన్ని రాష్ట్రంలో అమలు చేసేందుకు ప్రత్యేక కార్యాచరణను రూపొంది స్తున్నామన్నారు. ఇందులో భాగంగా5వేల మంది లైసెన్స్‌డ్ సర్వేయర్లను తీసుకోబోతు న్నామని తెలిపారు. ఇందుకోసం ఈ నెల 17వ తేదీ వరకు దరఖాస్తులను స్వీకరించడం జరుగుతుం దన్నారు.అర్హులైన వారిని ఎంపిక చేసి తెలంగాణ సర్వే శిక్షణా అకాడమీలో శిక్షణ ఇస్తామని అన్నారు.కర్ణాటకలో అమలు అవుతున్న లైసెన్స్‌డ్ సర్వే విధానంపై ఇటీవల సర్వే విభాగానికి సంబంధించిన ఇద్దరు ఉన్నతాధికారులు అధ్యయనం చేసి నివేదిక ఇవ్వడం జరిగిందని, ఆ నివేదిక ఆధారంగా చర్యలు తీసుకుంటున్నామని వెల్లడించారు.కర్ణాటక రాష్ట్రప్రభుత్వం లైసెన్స్‌డ్ సర్వేయర్ పథకం 1999 లో కర్ణాటక ల్యాండ్ రెవెన్యూ చట్టంలో చేసిన సవరణలతో ప్రారంభమై 2005-6నుంచి అమలులోకి వచ్చిందని ఈపథకంతో భూముల రిజిస్ట్రేషన్‌కు ముందు మ్యూటేషన్ స్కెచ్ పిఎంఎస్ తయారుచేసిప్రీ రిజిస్ట్రేషన్ స్కెచ్‌తో కొనుగోలు చేయబోయే భూమి గురించి విస్తీర్ణం,టైటిల్ వంటి స్పష్టమైన భూసరిహద్దు వివరాలు ఉంటాయని అధికారులు మంత్రికి వివరించారు

.ప్రస్తుతం కర్ణాటకలో 6000 మంది లైసెన్స్‌డ్ సర్వేయర్లు,4000 మందిప్రభుత్వ సర్వేయర్లు సేవలందిస్తున్నారని ఒక్కో లైసెన్స్‌డ్ సర్వేయర్‌కు నెలకు సగటున 23 దరఖాస్తులు వస్తాయని దీంతో అతనికి నెలకు 25 వేల నుండి 30 వేల ఆదాయం వస్తుందని తెలిపారు.లైసెన్స్‌డ్ సర్వేయర్లు నిర్వహించి, రిజిస్ట్రేషన్‌కు ముందు స్కెచ్ తయారుచేసి పోర్టల్లో అప్‌లోడ్ చేస్తారు. వీరిపనులను ప్రభుత్వ సర్వేయర్లు పరిశీలించి, సంబంధిత అధికారి ఆమోదిస్తారు. ఈ పథకంద్వారా భూ లావాదేవీలు మరింత సమర్థవంతంగా, శాస్త్రీయంగా సాగుతున్నాయని అధికారులు వివరించారు. దీనిపై మంత్రి స్పందిస్తూ రాష్ట్రంలో శాశ్వతంగా భూ సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ప్రతిష్టాత్మకమైన భూభారతి చట్టాన్ని తీసుకువచ్చామని,ఈ చట్టంలో రిజిస్ట్రేషన్‌ల ప్రక్రియకు భూమి సర్వే మ్యాపును జత పరచడం తప్పనిసరి చేసిన నేపధ్యంలో ప్రజానీకానికి ఎలాంటి ఇబ్బంది లేకుండా ఈ విధానం అమలు జరిగేలా అవసరమైన చర్యలు తీసుకోవాలని అధికారులకు ఆదేశించారు.రాష్ట్రంలో ఆయా మండలాల్లో భూలావాదేవీలు,భూ విస్తీర్ణాన్ని బట్టి సర్వేయర్లను నియమించాలని అధికారులకు సూచించారు.

కర్ణాటకలో దాదాపు20 ఏళ్ల క్రితం నియమితులైన సర్వేయర్లు కొనసాగుతున్నారని ఇక్కడ కూడా అదే విధానాన్ని అవలంభించడం ద్వారా గ్రామీణ ప్రాంతాల్లో ఉపాధి అవకాశాలు పెరుగుతాయన్నారు.

## సిరికొండ పిహెచ్‌సి సిబ్బంది విధులకు గైర్హాజరుపై విచారణ

### హెల్త్ డైరెక్టర్ రవీంద్రనాయక్‌కు మంత్రి దామోదర రాజనర్సింహా ఆదేశం

**హైదరాబాద్, మే 15, ప్రభాతవార్త:** నిజామాబాద్ జిల్లా సిరికొండ పిహెచ్‌సిలో సిబ్బంది విధులకు గైర్హాజరవుతున్నట్టు వచ్చిన ఆరోపణలపై వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహా విచారణకు ఆదేశించారు. పిహెచ్‌సి సిబ్బంది గైర్హాజరుపై మంత్రి స్పందించారు. సిరికొండ పిహెచ్‌సిలో సిబ్బంది గైర్హాజరు, ఇతర ఆరోపణలపై రాష్ట్రస్థాయి ఉన్నతాధికారితో విచారణ చేయించాలని పబ్లిక్ హెల్త్ డైరెక్టర్ రవిందర్ నాయక్‌ను మంత్రి దామోదర గురువారం ఆదేశించారు. ఆరోపణలు నిజమని తేలితే బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. సిరికొండ పిహెచ్‌సిలో జరుగుతున్న వ్యవహారం గురించి డీఎంహెచ్‌వోకు కనీస సమాచారం లేకపోవడంపై మంత్రి అసంతృప్తి వ్యక్తం చేశారు. ఉన్నతాధికారులు ఆఫీసులకే పరిమితమైతే, క్షేత్రస్థాయిలో జరిగే విషయాలు ఎలా తెలుస్తాయని డీహెచ్‌పై మంత్రి ఆగ్రహం వ్యక్తం చేశారు. ఉన్నతాధికారులంతా క్షేత్రస్థాయి పర్యటన చేయాలని మంత్రి ఆదేశించారు. విధులకు డుమ్మా కొడితే ఎంతటివారినైనా ఉపేక్షించేది లేదని మంత్రి హెచ్చరించారు. అటువంటి వారికి చెక్ పెట్టేందుకు, హాజరు విధానంలో మార్పులు తీసుకొస్తున్నామని మంత్రి దామోదర రాజనర్సింహా స్పష్టం చేశారు.

## గిరిజన, దళిత మహిళలతో సుందరీమణుల కాళ్లు కడిగించడం ఏమిటి?

### ప్రభుత్వ వైఖరిపై మండిపడిన బిజెపి నేతలు

### ఆడబిడ్డల ఆత్మగౌరవం గాయపడే చర్య : ఎంపి డికె అరుణ

**హైదరాబాద్, మే 15, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వంతో పాటు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అందాల పోటీలు నిర్వహించే క్రమంలో కనీసం సోయిలేకుండా ప్రవర్తిస్తున్నారంటూ బిజెపి నేతలు మండిపడ్డారు. ములుగు జిల్లా రామప్ప కట్టడాలను సందర్శించే సమయంలో, వివిధ దేశాల నుంచి వచ్చిన సుందరీమణులను సంప్రదాయాల పేరుతో గిరిజనులు, దళిత మహిళలతో కలిసి వారి కాళ్లు కడిగించడం, అలాగే తాంబాళంలో కాళ్లను తుడిపించడం అనేది దౌర్భాగ్యకరమైన చర్య అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం దళితులు, గిరిజనుల ఆత్మగౌరవాన్ని దెబ్బతీసేలా వ్యవహరించింది. తగుదునమ్మా అంటూ కాళేశ్వరంలో పెద్ద ఎత్తున కటౌట్లు ఏర్పాటు చేసి, అక్కడ సరస్వతీ మాత ఫోటోను ముఖ్యమంత్రి కాళ్ల దగ్గర పెట్టడం అనేది దారుణమైన చర్య. ఇది మన సంస్కృతి, సంప్రదాయాలకు జరిగిన అవమానం అన్నారు. నిన్నటికి నిన్న అందాల పోటీల్లో భాగంగా సుందరీమణులను పాతబస్తీలోని భాగ్యలక్ష్మి అమ్మవారి దర్శనానికి తీసుకెళ్లకుండా కేవలం ఓవైసీ మెప్పు పొందే పనిచేశారు. దళితులు, గిరిజన మహిళలకు చేసిన అవమానం చేసిన తీరును జాతీయ ఎస్సీ కమిషన్, ఎస్టీ కమిషన్ దృష్టికి తీసుకెళ్తామని బిజెపి ఎస్సీ మోర్చా జాతీయ కార్యదర్శి ఎస్.కుమార్ అన్నారు. సుందరీమణుల కాళ్లు కడిగే కార్యక్రమానికి బాధ్యత వహించిన అధికారులపై ఫిర్యాదు చేస్తామన్నారు. రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే క్షమాపణ చెప్పి, బాధ్యులపై చర్యలు తీసుకోవాలని రాష్ట్ర మహిళా మోర్చా అధ్యక్షురాలు శిల్పారెడ్డి అన్నారు.

### ఇది తెలంగాణ ఆడబిడ్డల ఆత్మగౌరవం గాయపడే చర్య : డికె అరుణ

ములుగు జిల్లా రామప్ప దేవాలయంలో మిస్ వరల్డ్ పోటీ భాగస్వాముల పర్యటన సందర్భంగా జరిగిన ఘటనపై తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేస్తున్నానని ఎంపి డికె అరుణ అన్నారు. విదేశీ సుందరీమణుల కాళ్లకు నీళ్ల పోసి, తుడిపించే బాధ్యతను రాష్ట్ర ప్రభుత్వం తెలంగాణ యువతిపై, మహిళలపై మోపడం అనేది అత్యంత బాధాకరం, అవమానకరం. తెలంగాణ ఆడబిడ్డలతో కాళ్లు కడిగించడమంటే ఆడబిడ్డల ఆత్మగౌరవాన్ని దెబ్బతీయడమే. విదేశీ యువతుల పాదాల వద్ద తెలంగాణ ఆడబిడ్డల ఆత్మగౌరవం తాకట్టు పెట్టడం బాధాకరం.

## బూతులతో రాజకీయాలను పలచన చేయొద్దు

### ఎంపి ఈటలకు మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి ముదిరాజ్ హితవు

**హైదరాబాద్, మే15,ప్రభాతవార్త:** రాజేందర్ బూతులు మట్లాడుతూ రాజకీయాలు పలచన చేయొద్దని మక్తల్ ఎమ్మెల్యే వాకాటి శ్రీహరి ముదిరాజ్ హితవు చెప్పారు. గురువారం గాంధీ భవన్‌లో మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి ముదిరాజ్ మాట్లాడుతూ హుందా తనం, ఒదిగి ఉండే తనం ఉన్న ఈటెల నుంచి రాజకీయాలు నేర్చుకున్నాం అలాంటి ఆయన బూతులు మాట్లాడుతుండటంతో మేము రాజకీయంగా ఆదర్శంగా తీసుకున్న వారి పై మాట్లాడాల్సి వస్తుందని ఎప్పుడూ అనుకోలేదు అని ఆయన ఆవేదన వ్యక్తంచేశారు.నా కొడకా అనే పదం ఆయన ఉపయోగిస్తారని అనుకోలేదు కానీ ఈటెల రాజేందర్ ఫ్రస్టేషన్‌లో ఉండి మాట్లాడినారు. దిగజారుడు రాజకీయం ఈటెలకు సమంజసం కాదు అని అన్నారు.మీపై వ్యక్తిగత విమర్శలు చేసేందుకు నా మనస్సాక్షి ఒప్పుకోదు కానీ ప్రశ్నించాల్సి వస్తుందని అన్నారు.ఈటల ఎందుకు ప్రభుత్వం పడిపోతుంది అని ప్రశ్నించారు. మెచ్యూరిటీ ఉన్న రాజేందర్ ఇలాంటి భాష మంచిది కాదు అని సలహా ఇచ్చారు. ఓవర్ నైట్ ఏదో అవ్వాలని అనుకునేవారికి ఉపయోగ పడుతుందేమో కానీ మీకు కాదు అని ఆయన అన్నారు. రాజేందర్ రాజకీయాలు పలచన కాకూడదంటే బూతులు మాట్లాడకూడదని ఈటల వాఖ్యలు వెనక్కి తీసుకోవాలి అని కోరారు.

## ఫలితాలు ఇస్తున్న ఎన్‌డిపిఎస్ స్పెషల్ డ్రైవ్

### రూ.3 కోట్ల విలువైన గంజాయి, డ్రగ్స్ స్వాధీనం

### భారీమొత్తంలో నాన్ డ్యూటీ పెయిడ్ లిక్కర్ సీజ్

**హైదరాబాద్, మే 15, ప్రభాతవార్త :** ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ కమిషనర్ సి హరికిరణ్, ఎన్‌ఫోర్స్‌మెంట్ కొత్త డెరెక్టర్ షానవాజ్ ఖాసిం చేపట్టిన ఎన్‌పీడీఎస్ స్పెషల్ డ్రైవ్ మంచి ఫలితాలను ఇస్తున్నాయి.వారం రోజులు తెలంగాణ వ్యాప్తంగా ఎక్సైజ్ శాఖ ఎన్‌ఫోర్స్‌మెంట్,ఎస్‌టిఎఫ్,డిటిఎఫ్ టీమ్‌లు ప్రత్యేక దాడులు నిర్వహించాయి.ఈ దాడుల్లో రూ.3 కోట్ల మేర గంజాయి,హాషీష్ అయిల్, ఆల్ప్రోజోలం,నాన్‌డ్యూటి పెయిడ్ లిక్కర్ పట్టుకున్నారు.ఎన్‌పీడీఎస్ స్పెషల్ డ్రైవ్ ఈనెల8 నుంచి 14 వరకు నిర్వహించారు. ఇదే తీరు దాడులు కొనసాగిస్తూ గంజాయి,నాన్‌డ్యూటి పెయిడ్ లిక్కర్‌ను పట్టుకుంటున్నారు.గంజాయి, ఆల్ప్రోజోలం,జీహెచ్‌ఎంసీ, రంగారెడ్డి జిల్లాల ప్రాంతంలో ఎక్కువగానాన్‌డ్యూటి పెయిడ్ లిక్కర్,మెదక్ ప్రాంతంలో ఆల్ప్రోజోలం పట్టుకున్నారు.కొత్తగూడం,వరంగల్ అర్బన్, మహబూబాబాద్, ఖమ్మం, శంషాబాద్, మేడ్చల్, మల్కాజిగిరి, సికిందరాబాద్ హైదరాబాద్ ప్రాంతాల్లో గంజాయిని పట్టుకున్నారు. మెదక్‌లో హాషీష్ అయిల్, సంగారెడ్డి, షాద్‌నగర్, మేడ్చల్ ప్రాంతాల్లో ఆల్ప్రోజోలం పట్టు కున్నారు.ఈ వారం రోజుల్లో..ఎన్‌పీడీ ఎస్ స్పెషల్ డ్రైవ్‌లో భాగంగా వారంలో రోజుల్లో 93 కేసులు నమోదు చేయగా 135 మంది నిందితుల అరెస్టు చేసి 44 వాహనాల సీజ్ చేశారు.557 కేజీల గంజాయి, 313 గ్రాముల హాషీస్ అయిల్, 831 గ్రాముల ఆల్ప్రోజోలంను స్వాధీనం చేసుకున్నారు. పట్టుకున్న గంజాయి, హాషీష్ అయిల్, ఆల్ప్రోజోలం విలువ రూ. 3 కోట్ల మేర ఉంటుందాని అంచనా.నాన్‌డ్యూటి పెయిడ్ లిక్కర్‌పై దాడులు..ప్రధానంగా జీహెచ్‌ఎంసీ,, శంషాబాద్, సూరూర్‌నగర్, సికింద్రాబాద్, వికారాబాద్, సంగారెడ్డి, నాగర్ కర్నూర్, నిర్మల్, మంచిర్యాల, అదిలాబాద్ జి ల్లాలో నాన్ డ్యూటి పెయిడ్ లిక్కర్ దాడుల్లో ఎక్కువగా సరూర్‌నగర్, శంషాబాద్ ఎక్కువగా ఎన్‌డీపీఎల్ మద్యం పట్టు పడింది.711.6 లీటర్ల మద్యం అంటే సుమారు 948 మద్యాం బాటిళ్లను ఈ దాడుల్లో పట్టుకున్నారు. 55 కేసులు నమోదు చేసి 37 మందిని అరెస్ట్ చేశారు. పట్టుకున్న నాన్ డ్యూటి పెయిడ్ లిక్కర్ విలువ రూ.25 లక్షల మేర ఉంటుందని అంచనా.ప్రభుత్వం ప్రజలకు మంచి చేయాలనే లక్ష్యంతో ముందుకు సాగుతుంది. జీహెచ్‌ఎంసీతో పాటు ఇతరజిల్లాలో యువతకు శాపంగా మారిని గంజాయి, డ్రగ్స్‌ను పూర్తి అరికట్టాలని ప్రభుత్వం భావిస్తుంది.

# అన్నదాతలను గాలికొదిలేసిన ప్రభుత్వం



### అందాల పోటీల వెంటపడుతున్నారు

### పండించిన పంటను తక్షణమే కొనుగోలుచేయాలి

### మాజీ ఎంపి డా. బూర నర్సయ్యగౌడ్

**హైదరాబాద్, మే 15, ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రభుత్వం అన్నదాతలను గాలికొదిలేసి, అందాల పోటీల వెంటపడుతున్నారని భువనగిరి మాజీ ఎంపి బూర నర్సయ్యగౌడ్ మండిపడ్డారు. గురువారం బిజెపి రాష్ట్ర కార్యాలయంలో మీడియాతో మాట్లాడారు. అందాల పోటీలకు బిజెపి వ్యతిరేకం కాదు కానీ, చాలా దేశాల్లో, రాష్ట్రాల్లో అందాల పోటీలు జరుగుతుంటాయి, అయితే అక్కడున్న ముఖ్యమంత్రులు గానీ ప్రధాని ఆ పోటీల్లో పాల్గొనరు, కేవలం టూరిజం పరంగా మద్దతు తెలుపుతారన్నారు. కానీ తెలంగాణలో రేవంత్ రెడ్డి ప్రభుత్వం అన్నదాతలను వదిలేసి, అందాల భామల పోటీలను నిర్వహిస్తుందన్నారు. కాని రాష్ట్రంలో రైతులను గాలి, ఎండ, వర్షాలతో ఇబ్బంది పడుతున్నారన్నారు. రైతుల పట్ల కాంగ్రెస్ ప్రభుత్వ వ్యవహరిస్తున్న వైఖరిని బిజెపి తీవ్రంగా ఖండిస్తుందన్నారు. ఇప్పటికైనా రైతులు కష్టపడి పండించిన పంటలను వెంటనే కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. వ్యవసాయ శాఖ మంత్రి చెప్పిన వివరాల ప్రకారం రబీలో 80 లక్షల ఎకరాల్లో పంట పండింది, అందులో 60 లక్షల ఎకరాల్లో వరి పండింది. ఇప్పటివరకు 43 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం మాత్రమే కొనుగోలు చేశారు. 60 లక్షల ఎకరాలకు సగటుగా 2.17 మెట్రిక్ టన్నుల దిగుబడి వస్తుంది. అందువల్ల రబీ పంట ద్వారా తెలంగాణలో 1 కోటి 30 లక్షల 20 వేల మెట్రిక్ టన్నుల వరి ఉత్పత్తి జరిగింది. ప్రభుత్వం సేకరించిన ధాన్యం కేవలం 43 లక్షల మెట్రిక్ టన్నులే, ఇంకా 87 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేయాల్సి ఉందన్నారు. రైతుల ధాన్యం అకాల వర్షాలు, ఎండకు ముంచెత్తి, టార్పాలిన్లు, కాంటాలు లేక రైతులు తీవ్రమైన అవస్థలో ఉన్నారన్నారు. ధాన్యం కొనుగోళ్లలో ఒక్క రూపాయి కూడా రాష్ట్ర ప్రభుత్వంపై భారం పడదు, మొత్తం కేంద్ర ప్రభుత్వం పర్యవేక్షిస్తుందన్నారు.

కనీస మద్దతు ధర, మండీ హమాలీ ఛార్జీలు, ట్రాన్స్ పోర్టేషన్, ఐకెపి సెంటర్లు, రైతు సంఘాలు, మార్కెట్ యార్డులు, గోడౌన్ల ఛార్జీలు, అధికారుల ఛార్జీలు, వడ్ల బస్తాలు, గన్నీ బ్యాగులు వంటి ఖర్చులు కేంద్ర ప్రభుత్వం భరిస్తుందన్నారు. తెలంగాణలోని కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రం కేవలం మధ్యవర్తిత్వం వంటిదన్నారు. రైతు భరోసా ఇంకా ఇవ్వలేదు, 4 ఎకరాలకు పైగా పంట పండించిన రైతులకు రైతు భరోసా లేదు. బోనస్ విషయం కూడా బోగస్ అయిందన్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం వెంటనే రైతుల పంటను కొనుగోలు చేసి, మిల్లులకు తరలించాలన్నారు. ప్రధాని మోడీ నాయకత్వం యుద్ధం ఆవేశంతో కాదు, ఆలోచనతో, చాణక్య నీతితో చేశారన్నారు. అందుకే, ప్రధానమంత్రి నరేంద్రమోడీ పాకిస్థాన్ దొంగదెబ్బకు దెబ్బకొట్టి చాణక్య నీతితో భారత్‌ను గెలిపించారన్నారు. మన జవాన్లకు మద్దతుగా, వారి త్యాగాలను గౌరవించుకునేలా త్రివిధ దళాలకు సెల్యూట్ చేస్తూ మే 17న శనివారం సాయంత్రం 5 గంటలకు హైదరాబాద్ ట్యాంక్‌బండ్ వద్ద మనం సైతం దేశం కోసం తిరంగా ర్యాలీ నిర్వహించబోతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో అన్ని వర్గాల ప్రజలు, కులాలు, మతాలకు అతీతంగా పాల్గొనాలని విజ్ఞప్తి చేస్తున్నామన్నారు. సిఎం రేవంత్ రెడ్డి ఎన్నికలకు ముందు అనేక రకాల హామీలిచ్చి అధికారంలోకి వచ్చాక ఉద్యోగులకు ఇచ్చిన హామీలను విస్మరించారన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం పాలన చేతగాకపోతే వెంటనే దిగిపోవాలన్నారు. మోసపూరితమైన ప్రభుత్వం ఏదో అనేదానిపై ఫైవ్ స్టార్ రేటింగ్ ఇస్తే, తెలంగాణలోని కాంగ్రెస్ ప్రభుత్వానికి వందశాతం ఫైవ్ స్టార్ రేటింగ్ వస్తుందన్నారు.

## బిసి గురుకుల డిగ్రీ కాలేజీల్లో ప్రవేశాలకు 20 వరకు గడువు పెంపు

### రెగ్యులర్ కోర్సులతోపాటు వృత్తి విద్యాకోర్సుల్లోనూ అడ్మిషన్లు

### ఎంజెపి కార్యదర్శి బడుగు సైదులు

**హైదరాబాద్, మే15,ప్రభాతవార్త:** రాష్ట్రంలోని మహాత్మా జ్యోతిబా ఫూలే తెలంగాణ బిసి గురుకుల విద్యాసంస్థల సొసైటీ అధ్వర్యంలో కొనసాగుతున్న డిగ్రీ కాలేజీల్లో అడ్మిషన్లకు దరఖాస్తు చేసుకోవడానికి గడువును మరోసారి పొడిగించారు. బిసి గురుకుల డిగ్రీ కోర్సుల్లో 2025-26 విద్యా సంవత్సరంలో డిగ్రీ మొదటి సంవత్సరంలో ప్రవేశాల కోసం దరఖాస్తు గడువును ఈనెల 20వ తేదీ వరకు పొడిగించినట్టు సొసైటీ కార్యదర్శి బడుగు సైదులు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. డిగ్రీ రెగ్యులర్ కోర్సులతో పాటు వృత్తి విద్యా కోర్సుల్లోనూ అడ్మిషన్లను తీసుకుంటున్నట్టు స్పష్టం చేశారు. బిసి గురుకులాల్లో ఉచితంగా ఉన్నత విద్య భోజన, వసతి సదుపాయాలు కల్పిస్తున్నట్టు తెలిపారు. డిగ్రీలో అడ్మిషన్ల కోసం ఇంటర్‌లో ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ఇంటర్మీడియట్ పూర్తి చేసిన విద్యార్థుల, తల్లిదండ్రుల విజ్ఞప్తి మేరకు గడువు తేదీని పొడిగించామని తెలిపారు. విద్యార్థులు ఈ అవకాశాన్ని వినియోగించుకొని ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలని సొసైటీ సెక్రటరీ సూచించారు. బిసి రెసిడెన్షియల్ డిగ్రీ కళాశాలలలో (ఇంగ్లీష్ మీడియం) మొదటి సంవత్సరంలో బిఎస్‌సి(ఫిజికల్ అండ్ లైఫ్ సైన్సెస్), బికామ్, బిఏ, బిబిఏ, బిఎఫ్‌టి, యానిమేషన్ అండ్ విఎఫ్ఎక్స్ కోర్సుల్లో ప్రవేశాల కోసం ఆన్‌లైన్‌లో బిసి గురుకుల సొసైటీ అధికార వెబ్‌సైట్‌లో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. పూర్తి వివరాలు వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉన్నాయని సొసైటీ కార్యదర్శి సైదులు ప్రకటనలో స్పష్టం చేశారు. ఇప్పటికే ఎంజెపి జూనియర్ కళాశాలలో చదివిన ఇంటర్మీడియట్ విద్యార్థులు దరఖాస్తు చేయనవసరం లేదని.. వారు సంబంధిత కాలేజీ ప్రిన్సిపాల్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. మరిన్ని వివరాల కోసం 040-23328266 ఫోన్ నంబర్‌లో సంప్రదించాలని సొసైటీ కార్యదర్శి సైదులు పేర్కొన్నారు.

## అంగన్‌వాడీ కోడిగుడ్ల సరఫరా పిటిషన్లు కొట్టివేత

### హైకోర్టు కీలక తీర్పు

**హైదరాబాద్, మే 15, ప్రభాతవార్త:** తెలంగాణలోని అంగన్వాడీలకు కోడిగుడ్ల సరఫరా టెండర్లపై ప్రభుత్వం విధించిన ఆంక్షలకు వ్యతిరేకంగా దాఖలైన అన్ని పిటిషన్లను కొట్టివేస్తూ తెలంగాణ హైకోర్టు కీలక తీర్పువెలువరించింది. కోడిగుడ్ల టెండర్‌లో నాణ్యత కోసం ప్రభుత్వం విధించిన షరతులను హైకోర్టు సమర్థించింది. చిన్నారులు, గర్భిణీలు, బాలింతలకు పంపిణీ అయ్యే కోడిగుడ్ల నాణ్యతను నిర్ధారించేందుకు షరతులు అవసరమన్న ప్రభుత్వ వాదనతో ఏకీభవించిన కోర్టు టెండర్ ప్రక్రియను సవాల్ చేస్తూ దాఖలైన అన్ని పిటిషన్లను గురువారం కొట్టివేసింది. కాగా తెలంగాణలోని అంగన్వాడీల్లో చదివే పిల్లలకు నాణ్యమైన, పౌష్టికమైన ఆహారాన్ని అందించాలనే ఉద్దేశంతో అంగన్వాడీలకు కోడిగుడ్ల సరఫరా టెండర్లపై రాష్ట్ర ప్రభుత్వం పలు ఆంక్షలు విధించింది. ఆగ్‌మార్క్ రిజిస్ట్రేషన్ సీరియల్ నంబర్ కలిగిన వారే టెండర్ల కోసం దరఖాస్తు చేసుకోవాలని నిర్దేశించింది. అయితే ఈ టెండర్లపై ప్రభుత్వం విధించిన ఆంక్షలను సవాల్ చేస్తూ కొందరు హైకోర్టును ఆశ్రయించారు. ప్రభుత్వ ఆంక్షలకు వ్యతిరేకంగా దాఖలైన పిటిషన్లపై తెలంగాణ హైకోర్టు ఇటీవల విచారణ చేపట్టింది. టెండర్ షరతులను సవాల్ చేస్తూ దాఖలైన అన్ని పిటిషన్లపై విచారణ జరిపిన తెలంగాణ హైకోర్టు ఇరువైపు వాదనలు విన్న తర్వాత ఆ పిటిషన్లను కొట్టివేస్తూ కీలక తీర్పును వెలువరించింది. ఈ విచారణ సందర్భంగా తెలంగాణ హైకోర్టు కీలక వ్యాఖ్యలు చేసింది.

# గాజా నగరంపై విరుచుకుపడిన ఇజ్రాయెల్ సేనలు

### 54 మంది మృతి, అనేక మందికి తీవ్రగాయాలు

**గాజాసిటీ, మే 15:** గాజా నగరంపై ఇజ్రాయెల్ మరోసారి భీకర దాడులతో విరుచుకుపడింది. దక్షిణ గాజాలో గురువారం రాత్రి జరిగిన వైమానిక దాడుల్లో 54 మంది మరణించారు. దక్షిణ గాజాలోని ఖాన్ యూనిస్ నగరంపై ఇజ్రాయెల్ దళాలు రాత్రిపూట 10 వైమానిక దాడులు జరిపాయి. ఈ దాడుల్లో 54 మంది మరణించినట్లు అధికారులు తెలిపారు. వందలాది మంది గాయపడినట్లు చెప్పారు. క్షతగాత్రులను నగరంలోని నాజర్ ఆసుపత్రికి తరలించినట్లు వెల్లడించారు. అలాగే మృతదేహాలను ఆసుపత్రి మార్చురీకి తరలించినట్లు పేర్కొన్నారు. మరోవైపు ఉత్తర, దక్షిణ గాజాపై బుధ వారం జరిగిన వైమానిక దాడుల్లో 22 మంది చిన్నారులు సహా 70 మంది ప్రాణాలు కోల్పోయిన సంగతి తెలిసిందే. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ పశ్చిమాసియా పర్యటనలో ఉన్న సమయంలో ఇజ్రాయెల్ దళాలు గాజాపై విరుచుకుపడటం గమనార్హం. ప్రస్తుతం ట్రంప్ గల్ఫ్ దేశాల్లో పర్యటిస్తున్న విషయం తెలిసిందే. ట్రంప్ ప్రాంతీయ పర్యటన కాల్పుల విరమణ ఒప్పందానికి లేదా గాజాకు మానవతా సహాయాన్ని పునరుద్ధరించడానికి దోహదపడుతుందని భావిస్తున్నారు. మంగళవారం రాత్రి ఉత్తర గాజాపై ఇజ్రాయెల్ జరిపిన వైమానిక దాడుల్లో 22 మంది పిల్లలు సహా కనీసం 48 మంది మరణించారని ఆసుపత్రి అధికారులు తెలిపారు. జబాలియాలోని నివాస ప్రాంతాలపై ఈ దాడులు జరిగాయి. ఈ దాడుల్లో గాయపడిన క్షతగాత్రులు ప్రస్తుతం ఇండోనేషియా ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నట్టు తెలుస్తోంది. అయితే క్షతగాత్రుల్లో కొంతమంది పరిస్థితి విషమంగా ఉండడంతో మృతుల సంఖ్య పెరిగే అవకాశం ఉందని ఆస్పత్రి వర్గాలు చెబుతున్నాయి. ఇజ్రాయెల్ సైన్యం జబాలియా నివాసితులకు ఖాళీ చేయమని హెచ్చరికలు జారీ చేసింది. ఆ ప్రాంతంలో హమాస్ సైనికమౌలిక సదుపాయాలు, రాకెట్ లాంచర్లు కూడా ఉన్నాయని పేర్కొంది. అయితే, చాలా మంది పౌరులు జనసాంద్రత కలిగిన ప్రాంతంలోనే ఉండిపోవడంతో ఎక్కువ ప్రాణనష్టం జరిగినట్లు అర్థమవుతుంది. కాల్పుల విరమణ కోసం చేసిన పిలుపులను తోసిపుచ్చిన ఇజ్రాయెల్ ప్రధాని బెంజమిన్ నెతన్యాహు గాజాలో యుద్ధాన్ని ఆపడానికి ఎలాంటి మార్గం లేదని చెప్పారు. అమెరికా మధ్యవర్తిత్వం వహించిన ఒప్పందంలో హమాస్ ఒక ఇజ్రాయెల్‌అమెరికన్ బందీని విడుదల చేసిన ఒక రోజు తర్వాత ఈ దాడులు జరిగాయి.



## తరుగు పేరుతో రూ.6,000 కోట్ల దోపిడీ

### సిఎంఆర్ ఇవ్వని మిల్లర్లపై చర్యలు ఏవి?

### బిజెఎల్పీ నేత ఏలేటి మహేశ్వర్‌రెడ్డి

**హైదరాబాద్, మే 15, ప్రభాతవార్త:** రాష్ట్రంలో ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో మిల్లర్ల దోపిడీ ప్రభుత్వానికి తెలిసే జరుగుతున్నదా? లేదంటే ప్రభుత్వం కళ్లుగప్పి ఈ తతంగం నడుస్తున్నదా? రాష్ట్ర ప్రభుత్వం వెల్లడించాలని బిజెఎల్పీ నేత ఏలేటి మహేశ్వర్‌రెడ్డి అన్నారు. గురువారం బిజెపి రాష్ట్ర కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో మాట్లాడారు. వరి ధాన్యం కొనుగోలు విషయంలో రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్య వైఖరి స్పష్టంగా కనిపిస్తుందన్నారు. ఓవైపు అకాల వర్షం, మరోవైపు 15 రోజుల్లో వర్షాలు మొదలయ్యే అవకాశం ఉందన్నారు. చాలాచోట్ల కొనుగోలు కేంద్రాలు ఇప్పుడిప్పుడే మొదలవుతున్నాయన్నారు. గత 15 రోజులుగా వరి ధాన్యం కొనుగోలు వ్యవహారం చాలా మందగించిందన్నారు. వర్షాల సమయంలో రైతుల నుంచి మిల్లర్ల దోపిడీ



మొదలైందనేది స్పష్టంగా కనిపిస్తుంది. గతంలో వరి కొనుగోలు కార్యక్రమాలు ఐకెపి కేంద్రాల ద్వారా జరిగేవి, కానీ ఇప్పుడు కొత్తగా పిఏసిఎస్, డిసిఎంఎస్‌లకు అప్పగించి, రాజకీయ అన్ ఎంప్లాయిమెంట్‌తో అవి దోపిడీ కేంద్రాలుగా మారాయన్నారు. ఈ విషయాన్ని మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి తెలియజేసినా ఆయన స్పందించకపోవడం దారుణంగా ఉందన్నారు. రెండు సీజన్లకు రైతుల నుంచి కుట్టిన తరుగులో 6 వేల కోట్ల రూపాయల మోసం జరుగుతున్నది, ఇది ఎవరి ఖాతాల్లో చేరుతోంది? రైతులకు ఇవ్వాల్సిన రూ. 760 కోట్లు బోనస్ ఎగవేసినట్లేనా? బ్లాక్ లిస్ట్‌లో పెట్టిన రైస్ మిల్లర్లు ఎన్ని? ఇంకా బ్లాక్ లిస్ట్ ఉన్న మిల్లర్లకు ఎందుకు ధాన్యం పంపుతున్నారు? లక్షల టన్నుల ధాన్యం నిల్వ ఉన్న మిల్లర్ల నుంచి రికవరీ ఎందుకు చేయడం లేదు? గతంలో ధాన్యం తీసుకుని సిఎంఆర్ ఇవ్వని రైస్ మిల్లర్లపై ఎలాంటి చర్యలు తీసుకున్నారు? అంటూ ప్రశ్నించారు.ప్రభుత్వం సిబిఐ దర్యాప్తుకు ఎందుకు సిఫార్సు చేయడం లేదు? బిఆర్ఎస్ పాలనలో సివిల్ సప్లై శాఖలో అవినీతి జరిగిందని రేవంత్, ఉత్తమ్ ఆరోపించినప్పటికీ, దర్యాప్తు జరగడం లేదన్నారు.

## జెఎన్‌టియులో కొనసాగుతున్న లీజ్ స్థలాన్ని వర్సిటీకి కేటాయించాలి

### విసి ప్రొఫెసర్ కిషన్‌కుమార్‌రెడ్డి

**హైదరాబాద్, మే 15, ప్రభాతవార్త:** రాష్ట్రంలో సాంకేతిక విశ్వవిద్యాలయంగా కొనసాగుతున్న జవహర్‌లాల్ నెహ్రూ సాంకేతిక విశ్వవిద్యాలయానికి సొంత స్థలాన్ని కేటాయించేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని విసి ప్రొఫెసర్ కిషన్ కుమార్ రెడ్డి కోరారు. ప్రస్తుతం యూనివర్సిటీ కొనసాగుతున్న 89 ఎకరాల లీజు స్థలాన్ని ప్రభుత్వం యూనివర్సిటీకి కేటాయించాలన్నారు. రాష్ట్రంలో అటానమస్ హోదా పొందిన తరువాత ఉత్తీర్ణతా శాతం పెరిగిన ప్రైవేటు ఇంజనీరింగ్ కాలేజీల ఉత్తీర్ణతపై దృష్టి పెట్టామని.. పరిశీలించిన అనంతరం అందుకు సంబంధించిన చర్యలపై ఆలోచిస్తామన్నారు. అలాగే 2025-26 విద్యా సంవత్సరానికి సంబంధించిన అనుబంధ గుర్తింపు ప్రక్రియను త్వరలోనే పూర్తి చేస్తామని తెలిపారు. రాబోయే మూడు సంవత్సరాల్లో యూనివర్సిటీ చేపట్టబోయే కార్యక్రమాల గురించి విసి కిషన్ కుమార్ రెడ్డి, వర్సిటీ రెక్టార్ డాక్టర్ విజయ్‌కుమార్ రెడ్డి, రిజిస్ట్రార్ ప్రొఫెసర్ వెంకటేశ్వరరావుతో కలిసి గురువారం మీడియాతో మాట్లాడారు. హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ 1,700 ఎకరాల్లో కొనసాగుతుండగా, జెఎన్‌టియు హైదరాబాద్ మాత్రం కేవలం 89 ఎకరాల్లో లీజుకు తీసుకున్న భూమిలో కొనసాగుతోందని విసి తెలిపారు. తాము ఇప్పటి వరకు లీజు అద్దెగా రూ.90 కోట్లు చెల్లించామని.. గత కొన్ని సంవత్సరాలుగా యూనివర్సిటీ కొనసాగుతున్న లీజ్ భూమిని విశ్వవిద్యాలయానికి అప్పగించాలని తాము ప్రభుత్వాన్ని అడుగుతున్నామన్నారు. విశ్వవిద్యాలయానికి త్వరలో సొంత భూమి లభిస్తుందని ఆశిస్తున్నామన్నారు. దేశంలోనే మొట్టమొదటి సాంకేతిక విశ్వవిద్యాలయంగా గుర్తింపు జేఎన్‌టియు హైదరాబాద్‌కి సొంత భూమి లేదన్నారు. విశ్వవిద్యాలయం ఇప్పటికే రూ.90 కోట్లు చెల్లించినందున.. అధ్యాపకులు, విద్యార్థులు ప్రభుత్వానికి చెల్లించిన మొత్తాన్ని భూమి విలువగా పరిగణించి.. భూమి హక్కును వర్సిటీకి అప్పగించాలని ప్రభుత్వాన్ని కోరుతున్నారు. దీనిపై విశ్వవిద్యాలయం రాష్ట్ర ప్రభుత్వానికి ఒక లేఖ కూడా పంపింది. యూనివర్సిటీ పరిధిలోని ప్రైవేటు ఇంజనీరింగ్ కాలేజీలు అటానమస్ హోదా రాకముందు ఉన్న ఉత్తీర్ణతా శాతానికి.. అటానమస్ హోదా వచ్చిన తరువాత ఉత్తీర్ణతా శాతం విపరీతంగా పెరిగిందనే ఫిర్యాదులు వచ్చాయని వాటిపై పరిశీలిస్తున్నామని తెలిపారు.

## చెరువులో దూకి కుటుంబం ఆత్మహత్య

### తల్లి, కుమార్తె మృతి.. ఇద్దరు పిల్లల పరిస్థితి విషమం

### దంపతుల నడుమ గొడవలే కారణమని పోలీసులు వెల్లడి

మేడిపల్లి, 15, ప్రభాతవార్తకుటుంబ కలహాలతో విసుగు చెందిన సుజాత తన ముగ్గురు కుమార్తెలతో కలిసి చెరువులోకి దూకి ఆత్మహత్యకు పాల్పడిన ఘటన మేడిపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో గురువారం చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. మహబూబ్ నగర్ జిల్లా అడ్డాకుల మండలం కన్మనూరుకు చెందిన లోకమని నాగరాజు (35) లోకమని సుజాత (32) ఇద్దరు 15 సంవత్సరాల క్రితం ప్రేమ వివాహం చేసుకున్నారు. వీరికి అక్షి త (13) ఉదయశ్రీ (11) వర్షిని(6) ముగ్గురు కూతుర్లతో కలిసి హైదరాబాదులోని నారపల్లి రోడ్లపై చెరుకు రసం అమ్ముతూ జీవనోపాధి గడుపుతున్నారు.ఆటో డ్రైవర్ గా పనిచేస్తున్న నాగరాజు ఇటీవల తరచు గొడవలు జరుగుతుండడం వల్ల వారి వైవాహిక సంబంధం దెబ్బతింది.నిన్న రెండు వైపులా పెద్దలు తమ సమస్యలను పరిష్కరించడానికి పంచాయతీని ఏర్పాటు చేశారు.అయితే నిన్న రాత్రి దంపతులు గొడవ పడుతూనే ఉండడంతో నిరాశ చెందిన సుజాత గురువారం మధ్యాహ్నం రెండు గంటలకు నారపల్లి చెరువుకు తీసుకెళ్లి వారితోపాటు నీటిలోకి దూకింది.కొంతమంది స్థానికులు ఈ సంఘటనను చూసి ఇద్దరు పిల్లలను రక్షి ంచగలిగారు. దురదృష్టవశాత్తు ఆ మహిళ తన చిన్న కుమార్తె వర్షిని నీటిలో మునిగి చనిపోయారు.వారి మృతదేహాలను వెలికి తీసి గాంధీ ఆసుపత్రికి తరలించారు. ఇద్దరు పిల్లలను వారి పరిస్థితి విషమంగా ఉన్నట్లు బంధువులు తెలిపారు. మేడిపోలి పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేయడంతో కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని పోలీసులు తెలిపారు.

## అంగన్‌వాడీ కేంద్రాలను పూర్తిస్థాయిలో సిద్ధం చేయండి

### పంచాయతీరాజ్‌శాఖ మంత్రి సీతక్క

**హైదరాబాద్, మే 15, ప్రభాతవార్త :** మూడేళ్ల నుంచి ఆరేళ్ల పిల్లలను అంగన్వాడీ కేంద్రాల్లో చేరేలా అవగాహన కార్యక్రమాలు చేపట్టాలిఅమ్మ మాట అంగన్వాడి బాట నినాదంతో క్యాంపెయిన్ చేయాలని,బడి ఈడు పిల్లలు బడిలో ఉండాలని, పంచాయతీరాజ్‌శాఖ మంత్రి సీతక్క అధికారులను ఆదేశించారు. గురువారం సచివాలయంలో అంగన్ వాడీలపై జరిగిన సమీక్షా సమావేశంలోఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ..అంగన్వాడి వయసు పిల్లలు అంగన్వాడి కేంద్రాల్లో ఉండేవిధంగా అధికార యంత్రాంగం పనిచేయాలన్నారు.

ప్రయివేట్ ప్లే స్కూలకు దీటుగా అంగన్వాడీలను తీర్చిదిద్దాలని, అంగన్వాడీల్లో ఫర్నిచర్,ఆట వస్తువులు,ప్రీ ప్రైమరీ విద్యను,యూనిఫాములను ఇస్తున్న విషయాన్ని ప్రజలకు తెలియ చెప్పాలన్నారు.అంగన్వాడి కేంద్రాలపై పేరెంట్స్ కు నమ్మకం కలిగించేలా గ్రామాల్లో అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని, అక్షరజ్ఞానంతో పాటు వికాసం, ఉల్లాసం, పోషకాహార కేంద్రాలుగా అంగన్వాడీలు ఉన్నా యన్న విషయాన్ని ప్రజలకు తెలియ చెప్పా లన్నారు.

అంగన్వాడీ ల పనితీరును ప్రజలకు తెలియచెప్పే విధంగా వీడియోలు ఫోటోలతో ప్రచారం చేపట్టాలి పోషకాహారలోపం లేకుండా చూసుకోవాల్సిన బాధ్యత డీ డబ్ల్యూవోలదే అన్నారు. సరైన పోషకాహారం కలిగితేనే పిల్లలు ఆరోగ్యంగా ఉంటారని,చిన్నారులు సరైన ఆరోగ్యంతో ఉంటేనే చదువు వంట పడుతుందని, అన్ని కేంద్రాల్లో మౌలిక వసతులు,తాగునీరు, టాయిలెట్లు ఉండేలా చూసుకోవాలన్నారు.

సరైన వసతులు లేని అంగన్వాడీ కేంద్రాలను సమీపంలోని ప్రభుత్వ భవనాల్లోకి మార్చాలన్నారు .ప్రభుత్వ పాఠశాలలు అందుబాటులో ఉంటే ఆక్కడికి మార్చాలని,డీఈవో ఎంఈఓలతో బిడబ్ల్యుఓలు మాట్లాడి షిఫ్టింగ్ పూర్తి చేయలన్నారు.

ఇరుకు గదుల్లో అంగన్వాడి కేంద్రాలు ఉండటం వల్ల ఇబ్బందులు వస్తున్నాయని,ఒక్క అంగన్వాడి కేంద్రాల నిర్మాణం కోసం 12 లక్షలు మంజూరు చేశామన్న మంత్రి సీతక్కతక్షణం నిర్మాణ పనులు ప్రారంభించాలన్నారు.

## ఛత్తీస్‌గఢ్‌కు 5 లక్షల టన్నుల బొగ్గు

### సింగరేణితో ఎన్‌ఎస్పీసిఎల్ ఒప్పందం

**హైదరాబాద్, మే 15, ప్రభాతవార్త:** ఛత్తీస్‌గఢ్‌కు ప్రస్తుత 2025-26లో ఐదు లక్షల టన్నుల బొగ్గు సరఫరాకు సింగరేణి అంగీకరించింది. ఈ మేరకు దీనికి సంబంధించి సింగరేణితో ఛత్తీస్‌గఢ్ రాష్ట్రం దుర్గాపూర్‌లో ఉన్న ఎన్‌ఎస్పిసిఎల్ గురువారం ఒప్పందం కుదుర్చుకుంది. సింగరేణి తరపున సంస్థ ఇడి ఎస్డీఎం సుభాని సమక్షంలో జిఎం ఎన్ వి రాజశేఖర్ రావు, ఎన్‌ఎస్పిసిఎల్ సీఈవో దివాకర్ కౌశల్, జిఎంలు నీల్‌కమల్, పలాష్ అగ్రిమెంట్‌పై సంతకాలు చేసారు. విద్యుత్ ఉత్పత్తి సంస్థ ఆయన ఎన్టీపీసీ, స్టీల్ అథారిటీ ఆఫ్ ఇండియా సంయుక్తంగా ఏర్పాటు చేసుకున్న జాయింట్ వెంచర్ కంపెనీ అయిన ఎన్ఎస్పి సిఎల్, ఛత్తీస్‌గఢ్‌లో దుర్గాపూర్ వద్ద ఏర్పాటు చేసిన థర్మల్ విద్యుత్ కేంద్రానికి ఈ బొగ్గును సరఫరా చేయనున్నారు. సింగరేణి ప్రాంత నిరుద్యోగ యువతకు వివిధ ప్రైవేట్ కంపెనీలలో ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించడానికి గోదావరిఖనిలో 18న మెగా ఉద్యోగ మేళా నిర్వహించనున్నట్లు సిఎండి బలరామ్ తెలియజేశారు.

## చిన్నారి వేదవల్లి కుటుంబానికి సిఎం ఆర్థిక చేయూత

### బ్లడ్ కేన్సర్‌తో పోరాడి ఓడిన వేదవల్లి

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, మే 15:** అల్లారుముద్దుగా పెంచుకున్న పాప ఒక్కసారిగా అనారోగ్యానికి గురైంది. ఆసుపత్రికి తీసుకెళితే బ్లడ్ క్యాన్సర్ అని పరీక్షల్లో తేలింది. పాపను రక్షించుకునేందుకు తల్లిదండ్రులు రూ.లక్షలు వెచ్చించారు. విషయం ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి దృష్టికి రావడంతో పాప చికిత్సకు రూ. 8 లక్షలు మంజూరు చేశారు. వ్యాధి ముదరడంతో పాప ప్రాణాలు కోల్పోయింది. ఆమె చికిత్సకు గతంలో చేసిన వ్యయానికి సంబంధించి మరో రూ.7 లక్షలను సీఎంఆర్‌ఎఫ్ నుంచి విడుదల చేయాలని సీఎం రేవంత్ రెడ్డి ఆదేశించడంతో అధికారులు ఆ మొత్తాన్ని విడుదల చేశారు. వివరాల్లోకి వెళితే హైదరాబాద్ ఎల్బీనగర్‌కు చెందిన రఘు, మంజుల దంపతులు. రఘు ఓ ప్రైవేటు కంపెనీలో ఉద్యోగి.రఘు దంపతులకు ఇద్దరు కుమార్తెలు. పెద్ద కుమార్తె వేదవల్లికి (5) 2022లో తీవ్ర జ్వరం రావడంతో ఆసుపత్రికి తీసుకెళ్లారు. పరీక్షించిన వైద్యులు ఆమెకు బ్లడ్ క్యాన్సర్ (అనాప్లాస్టిక్ లార్జ్ సెల్ లార్జ్ లింఫోమా) అని తేల్చారు. పాపను రక్షించుకునేందుకు రెండేళ్ల పాటు తల్లిదండ్రులు పలు ఆసుపత్రుల చుట్టూ తిప్పారు. చికిత్స వ్యయం నానాటికీ భారమవడంతో 2024లో ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకువచ్చారు. స్పందించిన ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి బసవతారకం క్యాన్సర్ ఆసుపత్రిలో వేదవల్లి చికిత్సకు అవసరమైన రూ.8 లక్షలను మంజూరు చేశారు. చికిత్స అందించినప్పటికీ అప్పటికే వ్యాధి తీవ్రత పెరగడంతో గతేడాది చివరలో వేదవల్లి మరణించింది. ఆమె చికిత్సకు గతంలో ఆ కుటుంబం పెద్ద మొత్తంలో ఖర్చు చేసింది. దీంతో ఆ కుటుంబాన్ని ఆర్థికంగా ఆదుకునేందుకు రూ.7 లక్షలు మంజూరు చేయాలని ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. ముఖ్యమంత్రి ఆదేశం మేరకు మంజూరు చేసిన రూ.7 లక్షల చెక్కును సీఎం ఓఎస్డీ వేముల శ్రీనివాసులు వేదవల్లి తండ్రి రఘుకు గురువారం సచివాలయంలో అందజేశారు.

## 44 మంది తహసీల్దార్ల బదలీ

### ఉత్తర్వులు జారీ చేసిన నవీన్‌మిట్టల్

**హైదరాబాద్, మే 15, ప్రభాతవార్త :** ఎన్నికల సమయంలో పలు ప్రాంతాల్లో పని చేస్తున్న 44 తహసీల్దార్లను తిరిగి స్వస్థలాలకు బదిలీ చేస్తూ సిసిఎల్‌ఏ కమిషనర్ నవీన్ మిట్టల్ గురువారం ఈ మేరకు ఉత్తర్వులు జారీ చేశారు.అయితే బదిలీ సమయంలో ఎటువంటి ట్రావెల్స్ అలవెన్స్‌లు చెల్లించేది లేదని ఈ ఉత్తర్వుల్లో స్పష్టం చేశారు. గురువారం బదిలీల అంశంపై రెవెన్యూ ఉద్యోగ సంఘాల అధ్యక్షుడు లచ్చిరెడ్డి ఆధ్వర్యంలో సమావేశం జరిగిన వెంటనే ఇందుకు సంబంధించి బదిలీ ఉత్తర్వులు విడు దల కావ డం పట్ల ఉద్యోగ సంఘాల నాయకులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# 61.45 శాతం యాసంగి వడ్ల కొనుగోళ్లు

**హైదరాబాద్, మే 15, ప్రభాతవార్త:** రాష్ట్రంలో ధాన్యం కొనుగోళ్ల ప్రక్రియ వేగంగా సాగుతోంది, రాష్ట్రవ్యాప్తంగా ఇప్పటి వరకు 61.45 శాతం యాసంగి వడ్ల కొనుగోళ్లు పూర్తయ్యాయి,

### అబద్ధాలతో ప్రజలను మోసం చేస్తున్న హరీశ్‌రావు

### దేవరకద్ర ఎమ్మెల్యే జి. మధుసూదన్‌రెడ్డి, వనపర్తి ఎమ్మెల్యే మేఘారెడ్డి

హరీశ్‌రావు అబద్ధాలతో ప్రజలను మోసం చేసే ప్రయత్నాలను మానుకోవాలని మహబూబ్ నగర్ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు, దేవరకద్ర ఎమ్మెల్యే జి. మధుసూదన్ రెడ్డి, వనపర్తి ఎమ్మెల్యే మేఘా రెడ్డి అన్నారు. గురువారం సిఎల్‌పిలో విలేఖరులతో ఎమ్మెల్యేలు మాట్లాడుతూ మే 12వ తేదీ నాటికి రాష్ట్రవ్యాప్తంగా చరిత్రలో ఎన్నడు లేని విధంగా రికార్డు స్థాయిలో 43.10 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని ప్రభుత్వం కొనుగోలు చేసిందని వివరించారు. ఈ ఏడాది యాసంగిలో రాష్ట్రవ్యాప్తంగా రికార్డు స్థాయిలో 60.14 లక్షల ఎకరాల్లో వరి సాగయింది. మొత్తం 1.29 కోట్ల మెట్రిక్ టన్నుల ధాన్యం దిగుబడి వస్తుందని వ్యవసాయ శాఖ క్రాప్ కటింగ్ ఎక్స్‌రమెంట్ చూపగా,మొత్తం 70.13 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు కేంద్రాలకు వస్తుందని ప్రభుత్వం అంచనా వేసిందని వారు తెలిపారు. ఈసారి కొనుగోలు కేంద్రాలకు వచ్చిన సన్న రకం ధాన్యానికి క్వింటాలుకు రూ.500 చొప్పున ప్రభుత్వం బోనస్‌గా చెల్లించింది. యాసంగిలో ఇప్పటివరకు సన్న రకం ధాన్యం అమ్మిన రైతులకు ప్రభుత్వం రూ.767 కోట్లు బోనస్ చెల్లించనుందని ఎమ్మెల్యేలు తెలిపారు.పదేళ్ల పాటు కాళేశ్వరం మాయలో పడి పాలమూరు రంగారెడ్డి పడవు పెట్టారని విమర్శించారు ఎస్ఎల్‌బీసీ ని పట్టించుకోలేదు, డిండిని వదిలేశారు, సీతారామ ప్రాజెక్టు ను పూర్తి చేయలేదు, దేవాదుల జోలికే వెళ్లలేదు. ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లాలో గత కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన అనేక ప్రాజెక్టులను పూర్తి చేయకుండా గాలికి వదిలేశారని ఆరోపించారు. ఇరిగేషన్ గురించి మాట్లాడే ముందు హరీష్ రావు ముందు చెంపలేసుకుని రాష్ట్ర ప్రజలకు క్షమాపణ చెప్పాలి. కాళేశ్వరం కూలినందుకు కేసీఆర్‌తో ముక్కు నేలకు రాయించాలి అనిమధుసూదన్‌రెడ్డి మేఘారెడ్డి నిలదీశారు.




## కాళేశ్వరం అవినీతి కారకులపై చర్యలు తీసుకోవాల్సిందే

### పిసిసి ప్రచార కమిటీ చైర్మన్ మధుయాష్కీగౌడ్

**హైదరాబాద్, మే 15,ప్రభాతవార్త:** కాళేశ్వరం ప్రాజెక్టు అవినీతి, ఫార్ములా ఈ కార్‌రేస్ కేసులో గత ముఖ్యమంత్రి కేసీఆర్, మాజీ మంత్రి కేటీఆర్‌ను అరెస్టు చేయకుంటే కాంగ్రెస్‌కు ఇబ్బందులు తప్పవని ప్రచార కమిటీ చైర్మన్, మాజీ ఎంపీ మధుయాష్కీ గౌడ్ వ్యాఖ్యానించారు. అవినీతిలో ఇంజినీర్లను అరెస్టు చేసి శిక్షి ంచినంత మాత్రాన సరిపోదని వారికి ఆదేశాలిచ్చిన మంత్రి, ముఖ్యమంత్రిని శిక్షి ంచాల్సిన అవసరం ఉందన్నారు. కాళేశ్వరం ప్రాజెక్ట్ కుంగుబాటుపై నేషనల్ డ్యామ్ సేఫ్టీ అథారిటీ ఇచ్చిన నివేదిక, ప్రాజెక్టు నిర్మాణంలో జరిగిన అవినీతి, అక్రమాలపై జలసాధన సమితి ఆధ్వర్యంలో సోమాజిగూడ ప్రెస్ క్లబ్ లో నిర్వహించిన రౌండ్ టేబుల్ సమావేశంలో మధుయాష్కీ గౌడ్ పాల్గొని మాట్లాడారు. నీళ్లు, నిధులు నియామకాల నినాదంతో తెలంగాణ ఉద్యమం కొనసాగిందని పదేళ్ల కేసీఆర్ పాలన అవినీతియే లక్ష్యంగా సాగిందని విమర్శించారు. కేంద్రంలో నరేంద్ర మోడీ ప్రభుత్వ అవినీతిపై రాహుల్ గాంధీ పోరాటం చేస్తున్నారని ఇక్కడ కాంగ్రెస్ ప్రభుత్వం ఉన్నందున గత ప్రభుత్వం అవినీతిని బయటకు తీయాల్సిన సామాజిక బాధ్యత కాంగ్రెస్ ప్రభుత్వం, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై ఉందని మధుయాష్కీ అన్నారు. ఈ విషయాన్ని మా ప్రభుత్వానికి గుర్తు చేయడానికి గతంలో వెనుకాడలేదని ఇప్పుడు వెనకాడబోనన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణంలో జరిగిన అవినీతి పై కాంగ్రెస్ ప్రభుత్వం తప్పకుండా చర్యలు తీసుకునే విధంగా ప్రభుత్వంతో మాట్లాడుతానని చెప్పారు. రౌండ్ టేబుల్ సమావేశంలో ఎమ్మెల్సీ ప్రొఫెసర్ కోదండరాం, మాజీ మంత్రి విజయ రామారావు, రిటైర్డ్ న్యాయమూర్తి జస్టిస్ చంద్రకుమార్, జలసాధన సమితి కన్వీనర్ నైనాల గోవర్ధన్, ఇంజనీరింగ్ నిపుణులు తదితరులు హాజరయ్యారు.

# అకాల వర్షాలతో అస్తవ్యస్తం

### లోతట్టు ప్రాంతాలు జలమయం

### పిడుగుపాటుకు ఒకరు మృతి

### కొట్టుకుపోయిన ధాన్యం, మొక్కజొన్న

**హైదరాబాద్, మే 15, ప్రభాతవార్త:** నడి వేసవిలో రాష్ట్ర వ్యాప్తంగా పలు జిల్లాల్లో కురిసిన అకాల వర్షాలతో జన జీవనానికి ఆటంకం ఏర్పడింది. పలు పంటలు తెబ్బతినగా, కోసిన ధాన్యం నీటిపాలైంది. అలాగే మొక్కజొన్న కొట్టుకుపోయింది. పిడుగు పాటుకు ఒకరు మృతి చెందారు. గత కొద్ది రోజుల నుంచి మండే ఎండలతో అల్లాడుతున్న జనానికి ఊరట లభించింది. హైదరాబాద్ నగరంలో గురువారం భారీ వర్షం పడింది. జూబ్లీహిల్స్, బంజారాహిల్స్, ఫిలింనగర్, షేక్‌పేట్, గోల్కొండ, టోలిచౌకి, మెహిదీ పట్నంలో వర్షం పడింది. లోతట్టు ప్రాంతాలన్నీ జలమయం అయ్యాయి. రోడ్లపై ఎక్కడికక్కడ వర్షపు నీరు నిలిచిపోయింది. ఇక రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల్లో బుధవారం అర్ధరాత్రి నుంచి గురువారం వరకు పలు జిల్లాల్లో వానలు కురిశాయి. రంగారెడ్డి జిల్లాలోని వివిధ వ్యవసాయ మార్కెట్లలోనూ ధాన్యం కొట్టుకుపోయింది. షాబాద్ మండలంలోని వ్యవసాయ మార్కెట్ యార్డులో ఆరబోసిన మొక్కజొన్న, వరి ధాన్యం కళ్ల ముందే కొట్టుకుపోవడంతో రైతులు కన్నీరుమున్నీర య్యారు. ఆమనగల్లు, చేవెళ్ల, మొయినాబాద్ మండలాల్లో ఉరుములు, ఈదురుగాలులతో కూడిన వర్షం కురిసింది. వికారాబాద్ జిల్లా కోట్‌పల్లి, నవాబ్‌పేట మండలాల్లో సాయంత్రం భారీ వర్షం కురిసింది. రోడ్లపై వరద పారింది. ఇక సంగారెడ్డి జిల్లా కోహీర్ మండలం నాగిరెడ్డిపల్లిలో పొలం పనికి వెళ్లిన ఎడ్ల రత్నమ్మ (50) పిడుగపాటుకు మరణించింది.

00 ఎకరాల్లో 30 మంది రైతులు సాగు చేసిన రెండు వేల బస్తాల ధాన్యం తడిసిపోయింది. ఓదెల మండలం మడకలో ఈదురుగాలులకు విద్యుత్తు వైర్లు తెగిపడి 25 గొర్రెలు మృతి చెందాయి. సిరిసిల్ల జిల్లాలో పిడుగుపాటుకు కోనరావుపేటలో ఎద్దు మృతి చెందగా, కొనుగోలు కేంద్రాల వద్ద ధాన్యం తడిసి రైతులు ఇబ్బందులు పడ్డారు. ఆసిఫాబాద్ జిల్లా పెంచికలపేట, బెజ్జూరు మండలాల్లోనూ వర్షం కురిసింది.

### టిజి, ఎపిల్లో 3రోజులు భారీ వర్షాలు

### 12 జిల్లాలకు ఆరెంజ్ అలర్ట్

నైరుతి బంగాళాఖాతంలో ఉపరితల ఆవర్తనం ఏర్పడింది. ఈ నేపథ్యంలో భారత వాతావరణ శాఖ కీలక ప్రకటనలు చేసింది. తెలంగాణలోని 12 జిల్లాలకు ఆరెంజ్ అలర్ట్ జారీ చేసింది. పలుచోట్ల ఉరుములు, మెరుపులతో కూడిన వర్షాలు పడే అవకాశం ఉందని తెలిపింది. మిగిలిన జిల్లాలకు ఎల్లో అలర్ట్ జారీ చేసింది. ఇక, పక్క రాష్ట్రం ఆంధ్రప్రదేశ్‌లోని కోస్తాలో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని తెలిపింది. పలుచోట్ల ఉరుములు, మెరుపులతో కూడిన వర్షాలు పడతాయని వెల్లడించింది. రానున్న 3 రోజులపాటు ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని భారత వాతావరణ శాఖ (ఐఎండి) వెల్లడించింది. ఈ సమయంలో పిడుగులు పడతాయనీ, ఉరుములు, మెరుపులు బాగా వస్తాయని తెలిపింది. రాత్రి 11 నుంచి తెల్లవారుజామున 5 వరకు దక్షి ణ తెలంగాణ, మధ్య తెలంగాణ, హైదరాబాద్ పరిసరాల్లో తేలికపాటి నుంచి మోస్తరు వర్షం, అక్కడక్కడ భారీ వర్షం కురిసే అవకాశం ఉంది.

# చార్‌ధామ్‌యాత్రకు పోటెత్తిన రిజిస్ట్రేషన్లు

### 150 దేశాల నుంచి యాత్రికుల నమోదు

**డెహ్రాడూన్, మే 15:** చార్‌ధామ్ యాత్రకు ప్రపంచం నలుమూలల నుంచి స్పందన వస్తున్నది. ఇప్పటి వరకు దాదాపు 28లక్షల మంది రిజిస్ట్రేషన్ చేసుకున్నది. 150కిపైగా దేశాల నుంచి 31,581 మంది తమ పేర్లను నమోదు చేసుకున్నారు. ఇందులో ఎక్కువ మంది అమెరికా, నేపాల్, మలేషియా, యూకే, ఆస్ట్రేలియా, కెనడా నుంచే ఎక్కువగా పేర్లు రిజిస్ట్రేషన్ చేసుకున్నారు. ఉత్తరాఖండ్ హిమాలయ ప్రాంతాల్లో ఉన్న కేదార్‌నాథ్, బద్రీనాథ్, గంగోత్రి, యమునోత్రి ధామ్‌లతో పాటు హేమకుండ్ సాహిబ్ సందర్శించుకునేందుకు పర్యాటకులు ఆసక్తి చూపిస్తున్నట్లుగా పర్యాటశాఖ రిజిస్ట్రేషన్ గణాంకాలు చూపిస్తున్నారు. నేపాల్ నుంచి 5,728 మంది ప్రయాణికులు రిజిస్టర్ చేసుకున్నారు. అలాగే, 150 కిపైగా దేశాల నుండి ప్రయాణికులు రిజిస్టర్ చేసుకున్నారని అధికారులు తెలిపారు. అమెరికా నుంచి 5,864, యూకే నుంచి 1,559, మారిషస్ నుంచి 837, ఇండోనేషియా నుంచి 327, కెనడా నుంచి 888, ఆస్ట్రేలియా నుంచి 1,259 పేర్లను నమోదు చేసినట్లుగా పేర్కొన్నారు. రిజిస్ట్రేషన్ నోడల్ అధికారి



యోగేంద్ర గంగ్వార్ మాట్లాడుతూ.. ప్రపంచంలోని ప్రతి దేశం నుంచి ప్రజలు చార్‌ధామ్ యాత్రకు రావడానికి నమోదు చేసుకుంటున్నారని తెలిపారు. చార్‌ధామ్ యాత్ర ఏప్రిల్ 30న ప్రారంభమైంది. మే 14 వరకు 7.18 లక్షలకుపైగా భక్తులు చార్‌ధామ్‌ను సందర్శించారు. ఆన్‌లైన్ రిజిస్ట్రేషన్ కోసం స్లాట్‌లు అందుబాటులో లేకపోవడంతో ఆఫ్‌లైన్ రిజిస్ట్రేషన్ల సంఖ్య పెరుగుతోంది. హరిద్వార్, రిషికేశ్, హెర్బర్ట్‌పూర్, వికాస్‌నగర్‌లో ఒక రోజులో 18 వేలకుపైగా రిజిస్ట్రేషన్లు జరుగుతున్నాయన్నారు. చార్‌ధామ్ యాత్రలో కేదార్‌నాథ్‌ను దర్శించుకునేందుకు 11,576, బద్రీనాథ్ 9,320, గంగోత్రి 5,542, యమునోత్రి 4869, హేమకుండ్ సాహిబ్ దర్శనం కోసం 274 మంది విదేశీయులు పేర్లు నమోదు చేసుకున్నారని అధికారులు వివరించారు.

## ఆసియా దేశాల్లో పెరుగుతున్న కొవిడ్ కేసులు

### సింగపూర్, హాంకాంగ్‌లలో విజృంభణ

**సింగపూర్, మే 15:** ఆసియా దేశాల్లో కొవిడ్ మహమ్మారిమళ్లీ పెరుగుతోంది. ఆసియా అంతగా కొవిడ్ న్యూవేవ్ ఆందోళన కలిగిస్తోంది. హాంకాంగ్, సింగపూర్‌లలో కొవిడ్ కేసులు పెరుగుతున్నాయి. కొన్ని చోట్ల మరణాలు కూడా నమోదవుతున్నాయి. వాతావరణం వేడిగా ఉన్నప్పటికీ వైరస్ వ్యాప్తి కనిపిస్తుండటం మరింత ఆందోళనకరంగా మారింది. ఆసియాలోని ఈ రెండు అతిపెద్ద నగరాల్లో వైరస్ కేసులు క్రమేపీ పెరుగుతుండటంతో బూస్టర్‌షాట్లు తీసుకోవాలని ఆరోగ్య అధికారులు సూచనలు చేసునతన్నారు. జనసాంద్రత ఎక్కువ ఉన్న హాంకాంగ్, సింగపూర్‌లలో కొవిడ్ 19 కేసులు పెరుగుతున్నట్లు ఆరోగ్యశాఖ హెచ్చరించింది. హాంకాంగ్‌లో వైరస్ వ్యాపినత ఎకునకవగా ఉందని నగరంలోని సెంటర్‌ఫర్ హెల్త్‌ప్రొటెక్షన్ కమ్యూనికేషన్ డిసీజ్‌బ్రాంచ్ అధిపతి అలర్బర్ట్ ఆయువెల్లడించారు. ఈనెల 3వ తేదీనుంచి వారంలో మరణాలతోసహా తీవ్రమైన కేసులు వచ్చాయని,ఈ ఏడాదిలో అత్యధిక స్థాయికి చేరుకుని 31కి చేరాయని అన్నారు. ఏడు మిలియన్ల జనాభా ఉన్న నగరంలో గడచిన రెండేళ్లలోకనిపించిన కేసులతోపోలిస్తే తక్కువే అయినా వైరల్ లోడ్ కొవిడ్ సంబంధిత అనారోగ్యం ఆసుపత్రిలో చేరికలు బాగా ఉన్నట్లు తెలిపారు.

## 'వచ్చిన వాడు గౌతమ్' యాక్షన్ ప్యాక్డ్ టీజర్

డిఫరెంట్ సబ్జెక్ట్స్‌తో ప్రేక్షకులని అలరిస్తున్న యంగ్ ట్యాలెంటెడ్ హీరో అశ్విన్ బాబు మరో ఎక్సయిటింగ్ మూవీ వచ్చినవాడు గౌతమ్ రాబోతున్నారు. మెడికో థ్రిల్లర్‌గా తెరకెక్కుతున్న ఈ చిత్రానికి మామిడాల ఎం.ఆర్.కృష్ణ దర్శకత్వం వహిస్తున్నారు. అరుణశ్రీ ఎంటర్టైన్మెంట్స్ ప్రొడక్షన్ నెంబర్ 3గా రూపొందుతున్న ఈ చిత్రాన్ని నిర్మాత టి. గణపతి రెడ్డి లావిష్‌గా నిర్మిస్తున్నారు. ప్రవల్లిక యోగి కో ప్రొడ్యూసర్. ఇప్పటికే విడుదలైన పవర్ ఫుల్ ఫస్ట్ లుక్‌కి మంచి రెస్పాన్స్ వచ్చింది. మ్యూజిక్ సెన్సేషన్ ఎస్ఎస్ తమన్, హిట్ డైరెక్టర్ శైలేష్ కొలను ఈ



సినిమా టీజర్‌ని లాంచ్ చేశారు. ఈ కార్యక్రమంలో పహల్గామ్ ఉగ్రదాడి తర్వాత భారతదేశం నిర్వహించిన ఆపరేషన్ సిందూర్‌లో పాల్గొని పాక్‌ఆక్రమిత కాశ్మీరులో శత్రువులతో వీరోచితంగా పోరాడి వీర మరణం పొందిన వీర జవాన్ మురళి నాయక్ కుటుంబానికి నిర్మాత చెక్ అందించారు. దర్శకుడు మామిడాల ఎం.ఆర్.కృష్ణ ఈ చిత్రాన్ని ఓ రొటీన్ యాక్షన్ ఎంటర్టైనర్‌గా కాకుండా, కొత్త కాన్సెప్ట్‌తో తెరపై తీసుకురావాలని టీజర్ నుంచే అనిపిస్తున్నారు. టీజర్ విజువల్స్‌ని మించిపోయేలా ఎం.ఎన్. బాల్ రెడ్డి సినిమాటోగ్రఫీ యాక్షన్ థ్రిల్‌ని కలిపి చూపిస్తుంది. గౌర హరి అందించిన నేపథ్యసంగీతం టీజర్‌కు ఇంటెన్స్‌ని ఇచ్చింది. టెక్నికల్‌స్టాండర్డ్స్ చూస్తేనే సినిమా నిర్మాణ విలువలు ఎంత ఉన్నతంగా ఉన్నాయో స్పష్టమవుతోంది. మొత్తానికి టీజర్ సినిమాపై అంచనాలు పెంచింది. టీజర్ లాంచ్ ఈవెంట్లో మ్యూజిక్ డైరెక్టర్ తమన్ మాట్లాడుతూ.. అందరికీ నమస్కారం. అశ్విన్ నేను ప్రతి రోజు సాయంత్రం క్రికెట్ ఆడకపోతే ఆరోజు గడవదు. నిజానికి అశ్విన్ గ్రౌండ్‌లోకి వస్తే నాకు చాలా అసలు నచ్చదు. తను బాదుడుకి బాలు పట్టుకుంటే చేతులు నొప్పిపుడతాయి (నవ్వుతూ) మేము ఎమోషనల్‌గా చాలా బాండ్ అయ్యాం. తను పాజిటివ్‌గా ఉంటాడు.

## 'థగ్ లైఫ్' 17న ట్రైలర్ లాంచ్



ఈ సంవత్సరం భారత సినీప్రేక్షకులు ఎంతో ఆసక్తిగా ఎదురు చూస్తున్న సినిమాల్లో థగ్ లైఫ్ ఒకటి. కమల్ హాసన్ హీరోగా, లెజెండరీ దర్శకుడు మణిరత్నం దర్శకత్వంలో తెరకెక్కుతున్న ఈ హైఒక్టేన్ గ్యాంగ్‌స్టర్ డ్రామా జూన్ 5న థియేటర్లలో విడుదలకు సిద్ధమవుతోంది. టీం ఇప్పుడు పూర్తి స్థాయి ప్రమోషన్లతో ప్రేక్షకుల ముందుకు రానుంది. ఏఆర్ రెహ్మాన్ సంగీతం అందించిన ఈ చిత్రంలో ఇప్పటికే విడుదలైన మొదటి సాంగ్ ఘన విజయాన్ని సాధించింది. ఈ ఉత్సాహాన్ని కొనసాగించేందుకు మూవీ టీం ఇప్పుడు ప్రొమోషన్లకు స్పెషల్ ప్లాన్ రూపొందించింది. మే 17న థగ్ లైఫ్ ట్రైలర్ ఆన్‌లైన్‌లో విడుదల కానుంది. మే 24న హైదరాబాద్‌లో గ్రాండ్‌గా ఆడియో లాంచ్ జరగనుంది. మే 29న విశాఖపట్నంలో తెలుగు వెర్షన్ ప్రీరిలీజ్ ఈవెంట్‌ను నిర్వహించనున్నారు. అంతకు ముందు, చెన్నైలోని సాయిరామ్ కాలేజీలో సంగీత దర్శకుడు ఏఆర్ రెహ్మాన్ లైవ్ పెర్ఫార్మెన్స్ ఇస్తూ ఆడియో లాంచ్ ఈవెంట్ నిర్వహించనున్నారు. తెలుగులో కమల్ హాసన్‌కి హ్యూజ్ ఫ్యాన్ ఫాలోయింగ్ ఉంది. తెలుగు ఆడియన్స్ అందరినీ కలవాలని కమలహాసన్ ఈ సినిమాని అగ్రెసివ్‌గా ప్రమోట్ చేయబోతున్నారు. ఇప్పటికే విడుదలైన ప్రతి ప్రమోషనల్ మెటీరియల్‌కి తెలుగులో సెన్సేషనల్ రెస్పాన్స్ వచ్చింది. హీరో నితిన్ ఫాదర్ ఎన్ సుధాకర్ రెడ్డి శ్రేష్ఠ్ మూవీస్ ద్వారా ఈ సినిమా తెలుగులో విడుదల కానుంది. గతంలో విక్రమ్, అమరన్ లాంటి బ్లాక్‌బస్టర్లు అందించిన ఈ సంస్థ ఇప్పుడు థగ్ లైఫ్ భారీగా విడుదల చేయబోతోంది. మల్టీ స్టేట్స్ ప్రొమోషన్‌లతో థగ్ లైఫ్‌ని ట్రూ పాన్‌ఇండియా బ్లాక్‌బస్టర్‌గా నిలిపేందుకు టీమ్ కాంప్రమైజ్ కాకుండా అన్ని విధాలుగా కృషి చేస్తోంది.



## 'వృశ్చికం' సాంగ్ రికార్డింగ్ ప్రారంభం

శ్రీరామ్ ఫిలిమ్స్ సమర్పణలో మంగపుత్ర, యశ్విక జంటగా నటిస్తున్న సినిమా వృశ్చికం. ఈ చిత్రాన్ని శ్రీ ఆద్య నిర్మాణం బ్యానర్‌పై శివరామ్ నిర్మిస్తున్నారు. మంగపుత్ర దర్శకత్వం వహిస్తున్నారు. ఇటీవల హైదరాబాద్ ఫిలింనగర్ దైవసన్నిధానంలో పూజా కార్యక్రమాలతో వృశ్చికం సినిమా ఘనంగా ప్రారంభమైంది. ఈచిత్ర హీరో, దర్శకుడు మంగపుత్ర 15ఏళ్లుగా ఇండస్ట్రీలో ఉన్నారు, నటుడిగా పవన్ కల్యాణ్ జల్సా, గబ్బర్ సింగ్, సర్దార్ గబ్బర్ సింగ్ మూవీస్‌తో పాటు బాహుబలి 1, 2 చిత్రాల్లో నటించారు. రాజమౌళిని చూసి ఆయన దర్శకత్వానికి ఏకలవ్య శిష్యుడిగా మారారు. వృశ్చికం మూవీతో హీరోగా నటిస్తూ దర్శకుడిగా మారారు. ఈ చిత్ర పాటల రీ రికార్డింగ్ ప్రారంభం అయ్యింది, ప్రమోద్ ఈ సినిమాకు సంగీతం అందిస్తున్నారు. ప్రముఖ రచయితలు ఈ సినిమా కోసం సాహిత్యం అందిస్తున్నారు. ఈ సినిమా సస్పెన్స్ థ్రిల్లర్ హారర్ ఎలిమెంట్స్‌తో ఆకట్టుకోబోతోంది. 3షెడ్యూల్స్‌లో 45 రోజుల్లో సినిమాను పూర్తి చేయాలని ప్లాన్ చేస్తున్నారు. రామచంద్రాపురం, మోతు గూడెం, హైదరాబాద్‌లో షెడ్యూల్స్ ప్లాన్ చేశారుమంగపుత్ర, యశ్విక, క్రాంతి బలివాడ, కోర్టు శ్రీనివాస్, మంజు ఆర్య, రవి, కోసూరి సుబ్రహ్మణ్యం, తదితరులు నటించారు.



ఆకాంక్ష శర్మ నయా లుక్

సెన్సేషనల్ హీరో విజయ్ దేవరకొండ క్రేజ్ ను హాలీవుడ్ మేగజైన్స్ సైతం క్యాప్చర్ చేస్తున్నాయి. ది హాలీవుడ్ రిపోర్టర్ ఇండియా మేగజైన్ విజయ్ దేవరకొండను తన కవర్ పేజీగా పబ్లిష్ చేసింది. విజయ్ దేవరకొండ ది మ్యాన్ ఆన్ ఎ మిషన్ అనే టైటిల్‌తో వచ్చిన ఈ మేగజైన్ ఆకట్టుకుంటోంది. ఆత్మవిశ్వాసం, ఆకర్షణ ఉట్టిపడే విజయ్ దేవరకొండను మేము క్యాప్చర్ చేశాం. తన కొత్త సినిమా కింగ్డమ్‌తో విజయ్ ఒక లక్ష్యంతో సాగుతున్నారు.. అంటూ ది హాలీవుడ్ రిపోర్టర్

## మేగజైన్ కవర్ పేజీపై విజయ్ దేవరకొండ



ఇండియా మేగజైన్ సోషల్ మీడియా పోస్ట్‌లో పేర్కొంది. తన కొత్త సినిమా కింగ్డమ్‌తో పాన్ ఇండియా స్థాయిలో ప్రేక్షకుల్ని అలరించేందుకు విజయ్ దేవరకొండ రెడీ అవుతున్నారు. ఈ చిత్రాన్ని శ్రీకరస్టూడియోస్ సమర్పణలో సితార ఎంటర్ టైన్ మెంట్స్, ఫార్చ్యూన్ ఫోర్ సినిమాస్ బ్యానర్స్‌పై నాగవంశీ, సాయి సౌజన్య నిర్మిస్తున్నారు. టాలెంటెడ్ డైరెక్టర్ గౌతమ్ తిన్ననూరి స్పై యాక్షన్ థ్రిల్లర్ మూవీగా రూపొందిస్తున్నారు. ఈ సినిమా మీద పాన్ ఇండియా స్థాయిలో ఇప్పటికే భారీ అంచనాలు ఏర్పడుతున్నాయి. కింగ్డమ్ జూలై 4వ తేదీన వరల్డ్ వైడ్ గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్‌కు రెడీ అవుతోంది.

ఫేమస్ నటుడు విజయ్ ఆంటోని నటిస్తున్న కొత్త సినిమా మార్గన్. లియో జాన్ పాల్ దర్శకత్వం వహిస్తున్న ఈచిత్రాన్ని విజయ్ ఆంటోని ఫిలింస్ కార్పొరేషన్ నిర్మిస్తుండగా, మీరా విజయ్ ఆంటోని సగర్వంగా సమర్పిస్తున్నారు. మర్డర్ మిస్టరీక్రైమ్ థ్రిల్లర్‌గా రాబోతున్న ఈ సినిమా నుంచి ఇప్పటికే రిలీజ్ చేసిన విజయ్ ఆంటోనీ ఫస్ట్‌లుక్ పోస్టర్‌కు అద్భుతమైన రెస్పాన్స్ వచ్చింది. ఈ సినిమా ద్వారా విజయ్ ఆంటోని మేనల్లుడు అజయ్ ధీషన్‌ను విలన్‌గా పరిచయం చేస్తుండటం విశేషం.

## 'మార్గన్' విడుదలకు రెడీ



యాక్షన్‌ప్యాక్డ్ పోస్టర్‌ను చూస్తుంటే విజయ్ ఆంటోనీ, అజయ్ మధ్య భారీ యాక్షన్ సీక్వెన్స్‌లు ఉండేలా కనిపిస్తోంది. ఈ రెండు పాత్రలు తలపడే సీన్లు ప్రేక్షకులకు అడ్రినలిన్ రష్ ఇచ్చేలా ఉంది. ఇందులో సముద్రఖని, మహానటి శంకర్, ప్రితిక, బ్రిగిడా, వినోద్ సాగర్, అజయ్ ధీషన్, దీప్శిఖ, కలక్క పోవదు యారు అర్చన, కనిమొళి, అంతగారం నటరాజన్ తదితరులు కీలక పాత్రలు పోషిస్తున్నారు. కాగా, ఇప్పటికే మేజర్ పార్ట్ పనులు పూర్తి చేసుకున్న ఈ సినిమాను జూన్ 27న విడుదల చేయబోతున్నట్లు మేకర్స్ అధికారిక ప్రకటన చేశారు. ఈ మేరకు వదిలిన కొత్త పోస్టర్ సినిమాపై మరింత క్యూరియాసిటీ పెంచేస్తోంది. అన్ని వర్గాల ప్రేక్షకులను ఆకట్టుకునే హృద్యమైన కుటుంబ చిత్రంగా రానున్న ఈ చిత్రానికి యువ.ఎస్ సినిమాటోగ్రఫర్‌గా, విజయ్ ఆంటోని స్వయంగా సంగీతం సమకూర్చుతుండగా, రాజా.ఎ ఆర్ట్ డైరెక్టర్‌గా పని చేస్తున్నారు. తారాగణం: విజయ్ ఆంటోని, అజయ్ ధీషన్, సముద్రఖని, మహానటి శంకర్, ప్రితిక, బ్రిగిడా, వినోద్ సాగర్, దీప్శిఖ, కలక్క పోవదు యారు అర్చన, కనిమొళి మరియు అంతగారం నటరాజన్, సాంకేతిక సిబ్బంది: రచయిత, దర్శకుడు: లియో జాన్ పాల్ నిర్మాత: విజయ్ ఆంటోని ఫిల్మ్స్ కార్పొరేషన్, ప్రెజెంట్స్: మీరా విజయ్ ఆంటోని సంగీతం: విజయ్ ఆంటోని సినిమాటోగ్రఫీ: యువ ఎస్, ఆర్ట్ డైరెక్టర్: రాజా ఎ.

## 'ఆంధ్ర కింగ్ తాలూకా' టైటిల్ గ్లింప్స్

ఎనర్జిటిక్ స్టార్ రామ్ పోతినేని మోస్ట్ అవైటెడ్ మూవీ ఆర్ఎపిఒ22తో అలరించబోతున్నారు. మిస్ శెట్టి మిస్టర్ పొలిశెట్టితో సక్సెస్ అందుకున్న మహేష్ బాబు పి దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రాన్ని మైత్రీ మూవీ మేకర్స్ బ్యానర్‌పై నవీన్ యెర్నేని, వై.రవిశంకర్ భారీ బడ్జెట్‌తో నిర్మిస్తున్నారు. ఇందులో హీరోయిన్‌గా భాగ్యశ్రీ బోర్సే నటిస్తున్నారు. కన్నడ సూపర్‌స్టార్ ఉపేంద్ర ఒక ముఖ్యమైన పాత్రలో నటిస్తున్నారు. రామ్‌కు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలుపుతూ, మేకర్స్ ఈ సినిమా టైటిల్‌ను అద్భుతమైన గ్లింప్స్ ద్వారా రిలీజ్ చేశారు. 2000లో ప్రారంభంలో సెట్ అయిన ఈ క్లిప్ హౌస్ ఫుల్ థియేటర్ వెలుపల అభిమానుల సందడితో ప్రారంభమవుతుంది. ఆ సమయంలో థియేటర్ యజమాని, ఆంధ్రా కింగ్ సూర్య కుమార్ లేటెస్ట్ సినిమాకు టికెట్ల కోసం వచ్చే కాల్స్‌తో బిజీగా ఉంటాడు. మొదటిగా అతను విఐపి రిఫరెన్స్ ఉన్నవారికి టికెట్లు కేటాయిస్తాడు. కానీ తర్వాత విసిగిపోయి ఫోన్‌ను పక్కన పెడతాడు. అప్పుడే, రామ్ సూర్య కుమార్ కు స్పెషల్ స్టయిల్‌ని అనుసరిస్తూ, బైసికల్‌పై స్టైలిష్ ఎంట్రీ ఇస్తాడు. ఆంధ్రా కింగ్ ఫ్యాన్స్ అంటూ ధైర్యంగా 50 టికెట్లు అడుగుతాడు. అతని ఆత్మవిశ్వాసాన్ని చూసి థియేటర్ యజమాని మాటలేకుండా టికెట్లు ఇస్తాడు. రామ్, ఫ్యాన్స్‌తో కలిసి సంబరంగా వేడుక చేసుకుంటాడు, తన అభిమాన హీరో భారీ కటౌట్ ముందు హీరోయిక్ పోజ్ ఇస్తాడు, పేలుతున్న పటాకులతో ఆంధ్రా కింగ్ తాలూకా టైటిల్ రివిల్ కావడం అదిరిపోయింది. స్టార్ హీరో అయినప్పటికీ రామ్ ఈ ప్రత్యేక పాత్రలో ఒక గొప్ప అభిమాని పాత్రను పోషించడం విశేషం. అభిమాని పాత్రలో అతని స్టైల్, ఎమోషన్ గొప్పగా కనిపిస్తున్నాయి. ముఖ్యంగా అతను సైకిల్‌ను స్టైలిష్‌గా పార్క్ చేసే దృశ్యం ప్రత్యేకంగా నిలుస్తుంది. ఈ పాత్ర కోసం రామ్‌కు స్పెషల్‌గా మేకోవర్ కూడా అయ్యారు.



కథలో సూపర్‌స్టార్ కేవలం కటౌట్ రూపంలోనే కనిపించడమే కాక, ఉపేంద్రను స్క్రీన్‌పై ఐకాన్‌గా పరిచయం చేశారు. మహేష్ బాబు పి తన స్పెషల్ హ్యూమర్‌తో పాటు హృదయాన్ని హత్తుకునే కథనాన్ని అందించారు. ఫస్ట్ డే ఫస్ట్ షోలో అభిమానులకు ఇచ్చే ప్రాధాన్యతను చూపించడంలో రైటింగ్ అదిరిపోయింది. ఇది ఓ నాస్టాల్జిక్ ఎక్స్‌పీరియన్స్, అభిమానుల మనసును తాకే ఎమోషన్‌తో నిండిన జర్నీగా నిలుస్తుంది. సిద్దార్థ నూని తీసిన విజువల్స్ ప్రతి సన్నివేశానికి జీవం పోస్తాయి. వివేక్-మెర్విన్ అందించిన సంగీతం ఈ అనుభవాన్ని మరింత ఎక్సయిటింగ్‌గా మార్చుతుంది.

కరుణ కుమార్, పలాస 1978, శ్రీదేవి సోడా సెంటర్ మరియు మట్కా వంటి చిత్రాలతో తనదైన గుర్తింపు సంపాదించిన దర్శకుడు, ఈ చిత్రంలో తన సహజ శైలితో పాటు కొత్త ప్రయోగాలను చేయనున్నారు. నవీన్ చంద్ర, తన సహజమైన నటనతో ప్రేక్షకులను ఆకట్టుకునే ఒక సవాల్‌తో కూడిన పాత్రలో కనిపించనున్నారు. కంటెంట్ ఓరియెంటెడ్ సినిమాలతో ప్రేక్షకులను అలరిస్తున్న నవీన్ చంద్ర, రియలిస్టిక్ అప్రోచ్‌తో సినిమాలను రూపొందించే దర్శకుడు కరుణ్ కుమార్ కాంబినేషన్ లో శేఖర్ స్టూడియో బ్యానర్‌పై హానీ అనే చిత్రం లాంఛనంగా ప్రారంభమైనది. సైకలాజికల్ థ్రిల్లర్ జానర్‌లో తెరకెక్కుతున్న ఈ చిత్రంలో నవీన్ చంద్రతో పాటు దివ్యా పిళ్ళై, దివి, రాజా రవీంద్ర, కళ్యాణి మాలిక్, బేబీ జయని ఇతర ముఖ్య పాత్రలు పోషిస్తున్నారు. ఇప్పటివరకూ భారతీయ సినిమా తెరపై చూడని కథ, కథనాలతో ఈ చిత్రం రూపొందబోతుంది. షూటింగ్ ప్రారంభించిన రోజే పోస్టర్‌ని రిలీజ్ చేసింది చిత్ర యూనిట్. పోస్టర్ లో కనిపించే పిల్లి, పాప ఈ సినిమా మూడ్‌ని ఎలివేట్ చేసాయి. పోస్టర్ కనిపించే డార్క్‌నెస్ మనసులో బలమైన ముద్రను వేసింది. ఈ సందర్భంగా నవీన్ చంద్ర మాట్లడుతూ, విభిన్నమైన పాత్రలు నా కెరియర్‌లో చాలా ఉన్నాయి. కానీ ఈ మూవీలో పాత్ర గురించి దర్శకుడు కరుణ కుమార్ చెప్పినప్పుడు కాస్త భయపడ్డాను. ఇలాంటి క్యారెక్టర్ గురించి నేనెప్పుడూ వినలేదు, కానీ ఇలాంటి పాత్రలు ఏ నటుడికైనా అరుదుగా వస్తాయి. ఈ పాత్ర నాకు కొత్త సవాల్, మరియు

## 'హానీ' షూటింగ్ షురూ




కరుణ కుమార్ దర్శకత్వంలో ఈ కథలో భాగం కావడం ఆనందంగా ఉంది. ఈ సినిమాలో చాలా కొత్తగా చూడబోతున్నారు అన్నారు. దర్శకుడు కరుణ కుమార్ మాట్లాడుతూ, హానీ కథకు సమాజంలో చాలా రిఫరెన్స్ లున్నాయి. మనిషిలోని ఆశ తీసుకెళ్లే చీకటి ప్రపంచాన్ని చాలా బోల్డ్‌గా తెరమీదకు తీసుకురాబోతున్నాను. నవీన్ చంద్ర నటన, కథ యొక్క లోతు ఈ సినిమాను ప్రత్యేకంగా నిలిపే అంశాలు అని దర్శకుడు కరుణ కుమార్ తెలిపారు. ప్రేక్షకులకు కొత్త ఎక్స్ పీరియన్స్‌గా హానీ రూపొందిస్తాను. నవీన్ చంద్ర, దివ్యా పిళ్ళై పాత్రలకు సమాజంలో చాలా రిలేటబిలిటీ ఉంటుంది అన్నారు. నిర్మాతలు శేఖర్ మాస్టర్, రవి పీట్ల మాట్లాడుతూ, దర్శకుడు కరుణకుమార్ చెప్పిన కథ మమ్మల్ని చాలా కదిలించింది. నవీన్ చంద్ర, దివ్యాపిళ్ళైల పాత్రలు చాలా ఇంపాక్ట్‌ఫుల్‌గా ఉంటాయి. రెగ్యులర్ షూటింగ్ మొదలైంది.

మల్లేశం, 8 ఎ.ఎం. మెట్రో చిత్రాలతో ప్రశంసలు పొందిన దర్శకుడు రాజ్ ఆర్ నిజమైన సంఘటనల నుంచి ప్రేరణ పొందిన మరో ఆసక్తికరమైన ప్రాజెక్ట్ 23 తో వస్తున్నారు. స్టూడియో 99 నిర్మించిన ఈ చిత్రంలో తేజ, తన్మయి ప్రధాన పాత్రలు పోషించారు. వెంకట్ సిద్దారెడ్డి ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్. ఈ సినిమా ప్రమోషనల్ కంటెంట్ ఇప్పటికే సంచలనం సృష్టించింది. ఈ సినిమాని స్పిరిట్ మీడియా డిస్ట్రిబ్యూషన్ చేస్తుంది. సినిమా మే 16న గ్రాండ్‌గా రిలీజ్ కానుంది. ఈ సందర్భంగా దర్శకుడు రాజ్ ఆర్ విలేకరుల సమావేశంలో సినిమా విశేషాలు పంచుకున్నారు.

**23 లాంటి కథతోనే ఎందుకు రావాలనిపించింది?** ఇది కోఇన్సిడెంట్లుగా జరిగింది. ప్లాన్ చేసుకున్నది కాదు. 8 ఎ.ఎం. మెట్రో తర్వాత బ్రేక్ తీసుకుందామని అనుకున్నాను. ఒక జర్నలిస్ట్ ఫ్రెండ్ ని కలిసినప్పుడు ఆయన చిలకలూరిపేట ఇన్సిడెంట్ గురించి చెప్పారు. ఆ సంఘటన గురించి నాకు తెలుసు. అప్పుడు నాకు 19 ఏళ్ళు. అయితే ఆ సంఘటన ఆ ఘటన గురించి ఇప్పుడు విన్న తర్వాత అందులో చాలా కథలు కనిపించాయి. అయితే చేసిన తప్పుని అప్పుడు సమర్ధించడం లేదు సినిమాలో కూడా సమర్ధించలేదు. కానీ అది సినిమా ఫార్మెట్‌కి పనికొచ్చే కథ కాదనిపించింది. అదే రాత్రి ఫ్రెండ్ కాల్ చేసి చుండూరు ఘటన గురించి చెప్పాడు. ఆ ఇన్సిడెంట్ లో కూడా సినిమాకి పనికొచ్చే కథ లేదు. అయితే ఈ రెండు కథలని కాంట్రాస్ట్ చేసి చూస్తే సినిమాకి పనికొచ్చే కథ కనిపించింది. ఈ రెండు కథలతో పాటు జూబ్లీ హిల్స్ స్టోరీ కూడా ఉంటుంది. అలాగే అమ్మాయి

## '23' మూవీ ఆడియన్స్‌కి రీచ్ అవుతుందనే నమ్మకం

అబ్బాయి ప్రేమ కథ చాలా కీలకం. ఇది చాలా సెన్సిటివ్ టాపిక్. తెలిసి చేసిన తెలియక చేసిన తప్పు తప్పే. ఆ ఘటనల వల్ల ఎన్నో జీవితాలు నాశనం అయిపోయే. చాలా కుటుంబాలు రోడ్డున పడ్డాయి. **ఇందులో రియల్ లైఫ్ ఇన్సిడెంట్‌లో ఉన్న వ్యక్తి నటించాడు కదా.. ఆయనలో ఎలాంటి మార్పు గమనించారు?** 19 ఏళ్ల వ్యక్తికున్న ఆలోచనలు 35 ఏళ్లప్పుడు ఉండవు. మనిషి ఆలోచనలు అతను తీసుకునే నిర్ణయాలు ఎప్పుడు కూడా వయసుకు తగ్గట్టు మారుతూ ఉంటాయి. దీని వెనుక న్యూరో సైన్స్ ఉంటుంది. ఒకప్పుడు ఒఒక్తి కరెక్ట్ అని అనుకున్న వ్యక్తి ఒక 20 ఏళ్ల తర్వాత రాంగ్ అని అనిపించొచ్చు. చేసిన తప్పులపై పశ్చాత్తాపం ఉంటుంది. **మీ గత సినిమాలు ఆహ్లాదకరంగా ఉంటాయి కదా.. ఇలాంటి సినిమా తీయడం వెనక కారణం?** నేను ప్రతి కథని ఏదో ఐడెంటిపై చేసుకుని చేసిందే. మల్లేశం కథ కూడా నేను అలా ఐడెంటిపై చేసుకునే తీశాను. అయితే ఆ సినిమాని అంతమంది ఆడియన్స్ చూస్తారని నేను అనుకోలేదు. మనిషి ఫెయిల్ అయిన పరవాలేదు అనుకుని తీసిన సినిమా. కోవిడ్ తర్వాత అందరం కూడా మెంటల్ హెల్త్‌కి గురయ్యాము. 23 సినిమా తీయడానికి కారణం నేను ఓ ఏజ్‌లో కొన్ని తప్పులు చేశాను. ఇప్పటికీ కొన్ని గుచ్చుకుంటాయి. ఈ సినిమా టార్గెట్ ఆడియన్స్‌కి రీచ్ అయితే హ్యాపీ. **ఈ సంఘటనలన్నీ చాలా డీప్ సబ్జెక్టు కదా.. దాన్ని సినిమాగా చెప్పినప్పుడు ఎలా అనిపించింది?** నిజానికి ఇది చాలా టఫ్ సబ్జెక్టు. ప్రొడక్షన్ పరంగా రైటింగ్ పరంగా అన్నిటిపరంగా ఇది చాలా టఫ్. ఇలాంటి సబ్జెక్టు తీయడం వెరీ చాలెంజింగ్. ఇన్ని లొకేషన్స్ ఇన్ని టైం ఫ్రేమ్స్‌లో రాయడం దాన్ని తీయడం దాన్ని అర్థం చేసేలా చూపించడం కూడా చాలా కష్టం. ఏకగ్రతతో చూడాల్సిన సినిమా ఇది. ఆడియన్స్ కాస్త కాన్సెంట్రేట్ చేసి చూడాలి. **ఈ కథలో ఎలాంటి విషయాలు చర్చించారు?** ఇందులో మల్టిపుల్ థీమ్స్ ఉన్నాయి. అబ్బాయి అమ్మాయి లవ్ స్టోరీ 90. ఇది స్టార్ట్ కాక ముందు చుండూరు ఘటన తర్వాత జూబ్లీ హిల్స్ ఘటన చూపించడం జరుగుతుంది.



దర్శకుడు రాజ్ ఆర్

# ఈ సెట్టింగులు ఫోన్‌లో ఉన్నాయా?



ఉదయాన్నే వాకింగ్ చేస్తూ ఇష్టం పాటలు వినడం ఓ అమ్మాయికి అలవాటు. అదే అదునైంది సెల్‌ఫోన్ దొంగలకి. ఎన్నిరోజుల నుంచీ గమనించారో... ఏమో? ఓరోజు బైక్‌పైన వచ్చి... ఫోన్ లాక్కుని పారిపోయారు. పాటలు వింటూ బస్ స్టాండ్‌కు వెళ్తే మరో అమ్మాయిది ఇదే పరిస్థితి. దారి అడుగుతూ మాట కలిపారు. వీలుచూసుకుని ఫోన్ లాక్కొని ఉడయించారు.

ఈ రెండు సంఘటనలు ఇటీవల జరిగినవే రోజుకి కేసులు వందల్లో నమోదు అవుతున్నాయి. దృష్టికి రానివి మరెన్నో. దొంగలతో పెనుగులాడితే గాయాలు తప్పవూ మరి మనవంతు జాగ్రత్తగా ఫోన్‌లో ఈ సెట్టింగులు చేసుకుందామా!

* ఫోన్ దొంగిలించినవారు ముందు స్విచ్ ఆఫ్ చేయడానికే ప్రయత్నిస్తారు. అలాకాకుండా ఉండాలంటే... మీ ఫోన్ సెట్టింగ్స్‌లోకి వెళ్లి... పాస్‌వర్డ్ లేకుండా ఫోన్ ఆఫ్ బటన్ కానీ క్లిక్ చేస్తే చాలు. అది ఆఫ్ అవ్వదు. ఫిర్యాదు చేశాక, పోలీసులకు దొంగను పట్టుకోవడం సులువవుతుంది.
* స్విచ్ ఆఫ్ కానప్పుడు ఫ్లైట్ మోడ్‌లో పెట్టాలనుకుంటారు. కంట్రోల్ సెంటర్ లాక్ చేసుకుంటుంది అది కూడా వీలుకాదు. సెట్టింగ్స్‌లో, నోటిఫికేషన్ అండ్ స్టేటస్ బార్‌లో ఫోన్ ఆన్ కాకుండా నోటిఫికేషన్ లను కనపడని ఆప్షన్‌ని ఎంపిక చేసుకోండి. అంతేకాదు, ఫైండ్ మై డివైజ్‌ని ఆన్ చేసి... అందులో ఫైండ్ యువర్ ఆఫ్ లైన్ డివైజ్ ఆన్ చేసుకుంటే.. దొంగిలించిన ఫోన్ ఎక్కడ ఉందో తెలుసుకోవడమూ సులువే.

అయితే ఈ ఆప్షన్లన్నీ కంపెనీలను బట్టి మారుతూ ఉంటాయి. కాబట్టి సంబంధిత టెక్నీషియన్ల దగ్గరకు వెళ్లి.. అడిగితే వాళ్లే వీటిని కనిపెట్టి ఇస్తారు. అమ్మాయిలూ జాగ్రత్త పడతారు కదూ!

# అందాల పోటీలో మన నందిని

**72వ మిస్ వరల్డ్ పోటీలు వరసగా రెండోసారీ మొత్తంగా మూడోసారీ ఈ ప్రతిష్ఠాత్మక పోటీలు భారత్‌లో జరుగుతుండగా ఈ సారి తెలంగాణ అందుకు వేదిక అయింది. 'అల్ ఐస్ ఆఫ్ ది వరల్డ్ ఆర్ ఆన్ తెలంగాణ' నినాదంతో హైదరాబాద్‌లో ఘనంగా ప్రారంభం అయింది. ఈ పోటీల్లో 120 దేశాలకు చెందిన అందాల రాణులు కిరీటం కోసం పోటీపడుతున్నారు. అందులో మనదేశం తరఫున పోటీల్లో పాల్గొంటోంది నందిని గుప్తా.**

చక్కని రూపం, చెరగని చిరునవ్వు, మెరిసే పలువరస ఆమె అందానికి కొలమానాలైతే.. అణువణువునా ఉట్టిపడే ఆత్మ విశ్వాసం, మృదుమైన మాటతీరు, సహానుభూతి, కష్టపడే తత్వం.. వంటివన్నీ ఆ సౌందర్యానికి పెట్టని ఆభరణాలు. ఇవే.. నందిని గుప్తాను ప్రతిష్ఠాత్మక ఫెమినా మిస్ ఇండియా వరల్డ్‌గా ఎంపికై.. ప్రపంచ సుందరి పోటీల్లో పాల్గొనేలా చేశాయి. 'నువ్వేమవుతావ్' అంటే పిల్లలు డాక్టరో ఇంజినీరో అని చెబుతారు. నాకైతే చిన్నప్పట్నుంచీ రాజకుమారిలా అందాల కిరీటం పెట్టుకోవాలనే కల. పదేళ్ల వయసులో అమ్మతో కలిసి దేవదాస్ సినిమా చూస్తున్నా. అందులో ఐశ్వర్యారాయ్‌ని చూసి ఆమె ఎవరని అడిగా. మిస్ వరల్డ్ అని చెప్పింది. నేనూ అవుతానన్నా. ఆ పోటీకి వెళ్లాలంటే ముందు మిస్ ఇండియాగా గెలవాలి. అందుకోసం ఎంతో కష్టపడాలి. ఎన్నో త్యాగాలు చేయాలి. ఒకప్పుడు నేనూ అందాల పోటీల్లో పాల్గొనాలని కలగన్నా, కాలేకపోయా' అంది. అప్పుడే అనుకున్నా.. అమ్మ కల నెరవేర్చాలని. అలా చిన్నప్పుడే కెరియర్ పట్ల స్పష్టత ఏర్పరచుకున్నా. అలాగని చదువు నిర్లక్ష్యం చేయలేదు. బిజినెస్ అడ్మినిస్ట్రేషన్ డిగ్రీ చేస్తూనే మోడలింగ్‌పై దృష్టి పెట్టా. మిస్ వరల్డ్ కిరీటమే లక్ష్యంగా పెట్టుకున్నా.

**నేర్చుకుంటూనే...** మాది రాజస్థాన్‌లోని కోటా. సాధారణ వ్యవసాయ కుటుంబం. నాన్న సుమిత్ గుప్తా, అమ్మ రేఖ. చెల్లి అనన్య. అందాల పోటీల గురించి నాన్నకేమీ తెలియదు. వేరెవరైనా అయితే మనవల్ల కాదులే అనేస్తారేమో. కానీ ఆయన కూతుర్ని నమ్మి ప్రోత్సహించారు. స్వతహాగా సిగ్గరిని. ఎంతంటే స్టేజీ ఎక్కితే చేతులు వణికేంత, మాటలు తడబడేంత. మిస్ ఇండియా ప్రయాణం నన్నెంతో మార్చింది. 13ఏళ్ల సిగ్గుపడే అమ్మాయి నుంచి ధైర్యం, స్థిరత్వం, వ్యక్తిత్వం ఉన్న అమ్మాయిగా ఎదిగా. కొత్తవి నేర్చుకుంటూ పరిణతి సాధించేందుకు నన్ను నేను నిరంతరం మార్చుకుంటా. ప్రియాంక చోప్రా, ఐశ్వర్యా రాయ్, సినీ శెట్టి... అందరూ నాకు మెంటార్లే. నడక, మాట, స్టైల్... ఇవన్నీ వాళ్ల వీడియోలు చూసే నేర్చుకున్నా ఎల్లప్పుడూ ఉల్లాసంగా ఉత్సాహంగా ఉంటా. నాలో నాకు నచ్చేవి ఇవే నృత్యం, సినిమాలు, ప్రయాణాలు ఇష్టమైన అంశాలు. నామీద అత్యంత ప్రభావం చూపిన వ్యక్తి రతన్ టాటా. ఆయన సంపాదనలో అధిక భాగం దానాలకే వెచ్చించారు.

**సేవ నా బాధ్యత!** 2023లో ఫెమినా మిస్ ఇండియా వరల్డ్ పోటీల్లో... 'ప్రపంచాన్ని మార్చడమా, నువ్వు మారడమా' అని ప్రశ్నించినప్పుడు 'మార్పు కావాలనుకుంటే మనం మారాలి. అప్పుడే ప్రపంచాన్ని మార్చగలం. మనలోని ఆ కొత్త వ్యక్తిని గుర్తించినప్పుడే ప్రపంచాన్ని మార్చే శక్తి వస్తుంది...' అన్న నా సమాధానం న్యాయ నిర్ణేతల్ని ఆకట్టుకుంది. కిరీటాన్ని తెచ్చిపెట్టింది. అప్పటినుంచి సమాజం పట్ల నా బాధ్యత మరింత పెరిగింది. అయితే సేవ చేయాలన్నది నా చిన్ననాటి కలే. కారణం మా బంధువొకరు ఆయనకి మెదడు సరిగ్గా పెరగలేదు. ఎవరూ ఆయన్ని మనిషిగా చూసేవారు కాదు. సైకో, మెంటల్ అని పిలిచేవారు. చాలా బాధనిపించేది. ఆయన్ని చూసుకోవడానికి మేం ఉన్నాం. కానీ మిగిలినవాళ్ల స్థితి ఏమిటి అనిపించేది. అలాంటి వాళ్లమీద చూపించాల్సింది సానుభూతి కాదు, సహానుభూతి. అందుకే 'ప్రాజెక్ట్ ఏక్తా' ద్వారా సేవచేస్తున్నా. ప్రత్యేక అవసరాలు ఉన్నవాళ్లకూ మహిళలకూ ఉపాధి నైపుణ్యాలు నేర్పించడం, ఉద్యోగావకాశాలు కల్పించడం కోసం పనిచేస్తోంది ఎన్జీవో. బ్యూటీ విత్ ఎ పర్పస్‌లో భాగంగా కోటలోని బధిత్ బాల వికాస్ కేంద్ర స్కూల్ 50వ వార్షికోత్సవం సందర్భంగా అక్కడి అంధులు, బధిర పిల్లల్ని కలిసి ఎన్నో విషయాలను పంచుకున్నారు. హైదరాబాద్‌లోని ఆదిత మెహతా ఫౌండేషన్‌లో పారా అథ్లెట్ల నుంచి ఎంతో తెలుసుకున్నా.






**తెలంగాణం... ఆత్మీయం!** ఈ అందాల పోటీలకు వేదికైన హైదరాబాద్, తెలంగాణ వంటలు, సంప్రదాయాలు, చరిత్ర, ఆర్కిటెక్చర్, ఆత్మీయతతో కూడిన ఆతిథ్యం అద్భుతంగా అనిపించాయి. గద్వాల చీర ఎంతో నచ్చింది. ఈ పోటీలకోసం వచ్చేవాళ్లంతా నగరం నుంచి ఎన్నో మధుర జ్ఞాపకాలను తీసుకెళ్లేలా. ఏర్పాట్లు చేస్తోంది రాష్ట్ర ప్రభుత్వం. ఈ పోటీల ద్వారా ప్రపంచం మనదేశ సంస్కృతినీ సాంకేతిక ప్రగతిని చూస్తుంటే గర్వంగా అనిపిస్తోంది.

**విజయం దిశగా...** అనుకున్నంత ఈజీ కాదు అందాలపోటీ. బాహ్య సౌందర్యమే కాదు, అందమైన మనసు ఉండాలనీ, ఉన్నత వ్యక్తిత్వంతో ఎదగాలనీ అక్కడికి వెళ్లాకే తెలిసింది. ఈ వృత్తిలోకి వచ్చేటప్పుడే సవాళ్లను ఎదుర్కోవడానికి సిద్ధపడ్డా. తిరస్కరణలకీ భయపడకూడదనీ నిశ్చయించుకున్నా. అవే పాఠాలుగా భావించి అడ్డంకులను అధిగమించి విజయం సాధించేందుకు అడుగులు వేస్తున్నా. నా సొంతగడ్డమీద ఈ పోటీలో గెలవాలనుకుంటున్నా. ఆ ఆలోచనే నాకెంతో ఉత్సాహానిస్తుంది. 140 కోట్ల భారతీయుల కల నెరవేర్చడం కోసం నన్ను నేను నిత్యం మోటివేట్ చేసుకుంటా. ర్యాంప్ వ్యాక్, ఫిటినెస్, మేకప్ కమ్యూనికేషన్ స్కిల్స్.. అన్నీ మెరుగుపరచుకుంటున్నా. ఇందుకోసం శాయశక్తులా కష్టపడుతున్నా. మిస్ వరల్డ్ కిరీటాన్ని ఇప్పటికే ఆరుసార్లు అలంకరించుకున్నా భరతమాత సిగలో మరో అందాన్ని చేర్చాలి. నాలాంటి సాధారణ అమ్మాయిా అసాధారణ కలలు కనొచ్చన్న స్ఫూర్తిని కలిగించాలన్నదే నా ఆశయం.

# ఆందోళన తగ్గించే రెడ్ డేట్స్



రెడ్ డేట్స్ పండ్ల గురించి ఎప్పుడైనా విన్నారా? ఇవి ఎర్రగా, కోలగా ఉంటాయి. చూడటానికి రేగు పండ్లు, ఖర్జూరాలను పోలి ఉంటాయి. పండ్లు ముగ్గిన కొద్దీ ముడతలు పడతాయి. ఇవి పుట్టింది చైనాలో అయినా.. ఇప్పుడు చాలా దేశాల్లో దొరుకుతున్నాయి. ఈ పండ్లను చైనీస్ డేట్స్ అని కూడా అంటారు. ఈ చెట్లు 16 నుంచి 39 అడుగుల ఎత్తు వరకూ ఎదుగుతాయి. రెడ్ డేట్స్ పండ్లను అలాగే తినొచ్చు. లేదంటే జ్యూస్ చేసి తాగొచ్చు. వీటిలో యాంటీ డిప్రెసెంట్ గుణాలు ఉంటాయి.. ఒత్తిడి ఆందోళనలు తగ్గుతాయి. ఇవి నరాల వ్యవస్థకు రక్షణ కల్పిస్తాయి. నొప్పి, వాపులను తగ్గిస్తాయి. శరీరంలో చేరిన బ్యాక్టీరియాను నశింపచేస్తాయి. రక్తపోటును అదుపులో ఉంచుతాయి. ఇంత మేలు చేసే పండ్లు మనకు కూడా అందుబాటులో ఉంటే బాగుంటుంది కదూ!

# వంటిల్లు సౌకర్యంగా..



**ఇంటి అలంకరణ అంటే.. హాలు, వరండా, పడకగది బాల్కనీ మాత్రమే కాదు.. వంటగది కూడా. ఎందుకంటే ఆడవాళ్లు ఎక్కువ సేపు గడిపేది అక్కడే. కాస్త ఆలోచిస్తే అందంగానే కాదు, సౌకర్యకంగానూ మార్చుకోవచ్చు. అప్పుడే వంట శుచిగా, శుభ్రంగానే కాదు.. మనమూ ఆరోగ్యంగా ఉండొచ్చు.**

✦ వంటగదిలో గోడల రంగుల గురించి పెద్దగా పట్టించుకోం. కానీ, గ్రాస్‌గ్రీన్, పసుపు, గ్రే, బ్రీజీ బ్లూ, సాఫ్ట్‌గ్రే వంటివి ఎంచుకుంటే.. మనసుకి ఉత్తేజాన్ని కలిగిస్తాయి. గది చిన్నగా ఉన్నా విశాలంగా అనిపిస్తుంది. ఇక్కడ వాల్ ఆర్ట్ అంతగా నప్పదు.

✦ వంట సామాన్లు ఎన్ని ఉన్నా.. అవసరానికి ఏదో వెలితిగానే అనిపిస్తుంది. అలాగని ఇల్లంతా వస్తువులతో నింపేయకండి. ఎప్పుడో ఒకసారి వాడే పాత్రల్ని అక్కడి నుంచి తరలించి మరో చోట సర్దండి. పారదర్శకంగా ఉండే కంటైనర్లలో పోస్తే ఏ పప్పు ఎక్కడుందో ఇట్టే తీసుకోవచ్చు. అలానే మీరు వినియోగించే పదార్థాల పరిమాణాన్ని బట్టి వాటికి అవసరమైన డబ్బాలను ఎంచుకుంటే స్థలం సరిపోవడం లేదనే సమస్య ఉండదు.

✦ ఇక, ఇప్పుడు పనిని సులువు చేసే మార్గాలెన్నో ఉన్నాయి. ఇందుకోసం గ్యాసు వెనక గోడపై జిడ్డు చేర కుండా లింట్ ఫ్రీ షీట్స్ దొరుకుతున్నాయి. వాటిని వేసుకుంటే త్వరగా శుభ్రం చేసేయొచ్చు. అలానే షెల్ఫ్ ర్యాకుల్లో వేసుకునేందుకు, ఆయిల్, వాటర్ ఫ్రీ, పేపర్స్‌ని ఎంచుకోండి. ఇవి అందంగా కనిపించడమే కాదు.. తరచూ మార్చాల్సిన అవసరమూ ఉండదు. టీ, కాఫీ పొడులూ, పంచదార వంటివాటితో పాటు పచ్చళ్లు, మసాలాలు వంటి వాటిని వేడివేడిగా పెట్టే బదులు ఆర్గనైజింగ్ ట్రేల్లో పెట్టేస్తే సరి. అవసరమైనప్పుడు అన్నీ ఒకే చోట దొరికేస్తాయి. ఒద్దికగానూ ఉంటాయి.

✦ వంట గదికి అనుకుని బాల్కనీ ఉంటే. అక్కడ చిన్న చిన్న కుండీల్లో మనకు కావాల్సిన కొత్తిమీర, పాలకూర, పుదీనా వంటి మొక్కల్నీ పెంచుకోవచ్చు. ఇవి వేగంగా పెరుగుతాయి. తాజా ఆకులు వంటకాలకు రుచినీ పెంచుతాయి.

# ప్రకృతే గురువు

**హిమాలయమంత ఉన్నతమైంది**, గంగా జలంలా పవిత్రమైంది హిందూధర్మం. అందుకే ఈ ధర్మం యుగయుగాలుగా మనుగడ సాగిస్తూ కొనసాగుతోంది. ఇది వేదాల్లోంచి జన్మించినందువల్లే ఇంతటి శక్తి కలిగుంది.



అందుకే మనదేశాన్ని వేదభూమి, కర్మభూమి, ధర్మభూమి, పుణ్య భూమి అంటూ వర్ణించారు. సమైక్యంగా, ప్రేమభావంతో జీవించమని ఉపదేశిస్తున్నాయి వేదాలు. కుటుంబంలోనూ ఒకరితో ఒకరు ఎలా ప్రవర్తించాలో బోధిస్తాయి. తండ్రిని అనుకరించాలని, తల్లి మనసును నొప్పించకూడదని, భార్యాభర్తలు పరస్పర అవగాహనతో ఉండాలని తెలియజేస్తున్నాయి. తోడపుట్టినవాళ్ల కలహించుకో కూడదని పేర్కొంది అధర్వణవేదం. కుటుంబమే కాదు, సమాజశ్రేయస్సూ ముఖ్యమని, సకల ప్రాణకోటీ ఐక్యతంగా ఉండాలని బోధిస్తుంది రుగ్వేదంలోని సంపన్న సూక్తం. సంపన్న అంటే జయించడం అనే అర్థముంది. అంటే అవసరమైనవి సాధించుకునేలా ప్రేరేపిస్తుంది. ఇలా వేద ఆధారితమైన హిందూధర్మం- 'సర్వేజనాఃసుఖినో భవంతు' అంటూ సర్వ జనావళి సుఖంగా ఉండాలని ఆకాంక్షిస్తుంది. ప్రకృతిలో అణువణువునా పరమాత్మను దర్శిస్తుంది. ప్రకృతినే గురువుగా భావిస్తుంది. ప్రకృతి నుంచే పాఠాలు నేర్చుకోమంటుంది. తులసిమొక్కకి పవిత్ర స్థానం ఇచ్చింది హిందూధర్మం. సర్వతీర్థాలను, దేవతలను కలిగున్న తులసిని తులసీమాతగా కీర్తించింది. హిందూధర్మం ప్రవచించే సూత్రాలన్నింటిలో ఆధ్యాత్మికత ఇమిడి ఉంటుంది. మన ఆచారాలు భక్తిని ప్రేరేపించడమే కాదు, ప్రశాంతతనిచ్చి, అభ్యున్నతి దిశగా నడిపిస్తాయి.

ఆధ్యాత్మికం

# పిల్లలకు ఎసి వినియోగంలో జాగ్రత్తలు



భానుడి భగభగల నుంచి తప్పించుకోవడానికి ఎసిల వినియోగం ఎక్కువై పోయింది. మరి చిన్నపిల్లలు ఉండే ఇళ్లలో వీటిని వాడొచ్చా... వాడితే ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలి? ..

◆ ఎసి ఉష్ణోగ్రత 24 డిగ్రీల నుంచి 26 మధ్యలోనే ఉండేట్లు చూసుకోవాలి. ఇదే పిల్లలకు ఆరోగ్య, సురక్షితం కూడా. ఇంతకు మించి చల్లదనం ఎక్కువైతే... ఊపిరి తీసుకోవడంలో సమస్యలు ఎదురయ్యే అవకాశాలు ఎక్కువ.

◆. ఎయిర్ కూలర్ నుంచి వచ్చే గాలి... నేరుగా పిల్లలపై పడకూడదు. ఎసి వాడాలనుకున్నప్పుడు... ముందుగానే ఆన్ చేసి, గది వాతావరణం చల్లబడిన తర్వాతే పిల్లల్ని అక్కడికి తీసుకెళ్లాలి. ఒక్కసారిగా వాతావరణంలో వచ్చిన మార్పుల్ని తట్టుకోలేరు.

◆ ఎసిని ఎక్కువసేపు ఉపయోగిస్తే... గదిలో తేమ తగ్గిపోతుంది. దానివల్ల శ్వాసకోశ సమస్యలు వస్తాయి. హ్యుమిడిఫయర్‌ను వాడటం ద్వారా గాలిలో తేమను నియంత్రించవచ్చు.

◆ ఎసి ఫిల్టర్లను ఎప్పటికప్పుడు శుభ్రం చేస్తూ ఉండాలి. లేదంటే దుమ్ము, శస్త్ర చికిత్స చేరి... పిల్లల్లో అలజడి, ఇన్ఫెక్షన్లకు కారణమవుతుంది.

# బరువు తగ్గాలంటే మ్యూజ్లీనా ఓట్స్

**అధిక బరువుతో బాధపడుతున్న మహిళలు, యువతుల డైట్‌లో ఓట్స్ తప్పకుండా ఉండాల్సిందే.. కాలక్రమేణా ఈ జాబితాలోకి మ్యూజ్లీ చేరింది. చిరుతిండిగానూ దీన్ని తింటున్నారు. అయితే బరువు తగ్గాలంటే ఈ రెండింటిలో ఏదీ తింటే మంచిది అంటే..**



ప్రోటీన్, ఫైబర్, కార్బోహైడ్రేట్లు వంటి పోషకాలను అందించడంలో ఓట్స్, మ్యూజ్లీ రెండే దేనికవే సాటి కానీ బరువుతగ్గాలనుకునేవాళ్లు మాత్రం ఓట్స్‌ను అల్పాహారంలో తీసుకుంటే ఎక్కువ ప్రయోజనాలు ఉంటాయంటున్నారు నిపుణులు.

✦ తృణధాన్యాల్లో గ్లూటెన్ లేనివి ఓట్స్ మాత్రమే. విటమిన్లు, ఖనిజాలు, ఫైబర్, యాంటీ ఆక్సిడెంట్లు దీనిలో పుష్కలంగా ఉన్నాయి. మ్యూజ్లీలో పాల, పండ్లు, డ్రైఫ్రూట్స్, గింజలు అధికంగా ఉంటాయి. అందువల్ల దీనిలో కెలోరీలు ఎక్కువ.

✦ ఓట్ మీల్స్ ఎక్కువసేపు కడుపు ను నిండుగా ఉంచుతుంది. అల్పా హారంలో దీన్ని తినడం వల్ల ఆకలినీ నియంత్రిస్తుంది. దీనిలో ఉండే ఫైబర్ జీర్ణ వ్యవస్థను ఆరోగ్యం గా ఉంచడానికి సహాయపడు తుంది. మ్యూజ్లీ జీర్ణం కావడానికి చాలా సమయం పడుతుంది.

✦ రోజూ ఒకే రకమైన అల్పాహారం తిని విసుగనిపించే వాళ్లు మిల్క్, వెజిటబుల్ ఓట్స్ మాత్రమే కాకుండా ఇడ్లీ, దోవ, వడ లాంటివీ దీంతో చేసుకుని తినొచ్చు. మ్యూజ్లీతో అది సాధ్యం కాదు. పైగా చాలామంది దీన్ని చక్కెరతో కలిపి తినడానికి ఇష్టపడతారు.

✦. ఓట్స్ రక్తంలో చెడు కొలెస్ట్రాల్‌ను నియంత్రిస్తుంది. గుండె సమస్యల నుంచి ఉపశమనం కలిగిస్తుంది. కాబట్టి బరువు తగ్గాలంటే రెండింటిలో ఓట్స్ బెటరన్నమాట.

# ఈ కాలంలో మేకప్ చెదిరి పోకుండా..



**చెమట, ఉక్కపోత, వీటిని తట్టుకుంటూ అందాన్ని సంరక్షించుకోవడం అంత ఈజీ కాదు. ఇక మేకప్ వేసుకునే వారికి ఇది మరింత సవాలు! అయితే కొన్ని చిట్కాలు పాటించడం వల్ల ఈ కాలంలోనూ మేకప్ చెదిరిపోకుండా, ఎక్కువ సమయం నిలిచి ఉండేలా కాపాడుకోవచ్చంటున్నారు నిపుణులు. అవేంటంటే..**

*. వేసవిలో ఎంత లైట్‌గా మేకప్ వేసుకుంటే అంత మంచిది. అది కూడా జెల్ లేదా నీటి ఆధారిత మేకప్ ఉత్పత్తులు ఉపయోగించడం వల్ల ఎంత వేడికి కరిగిపోకుండా జాగ్రత్తపడచ్చు.

* మేకప్ వేసుకోవడానికి అరగంట ముందు ఐస్‌క్యూబ్‌తో మర్దన చేసుకోవడం మంచిది. ఈ క్రమంలో ఒక మస్లిన్ క్లాత్‌లో ఐస్‌క్యూబ్‌ను చుట్టి.. ముఖంపై నెమ్మదిగా రుద్దుకోవాలి. ఇది అధిక చెమటను తగ్గించి మేకప్ చెదిరిపోకుండా చేస్తుంది.



* ఎండ వేడికి ఫౌండేషన్ త్వరగా కరిగి పోతుంది. కాబట్టి దీనికి బదులు సిసి క్రీమ్ ఉపయోగించడం మేలు.

*. ప్రైమర్ కూడా వేడికి మేకప్ కరిగి పోకుండా కాపాడుతుంది. అయితే వీటిలోనూ నీటి ఆధారిత ఉత్పత్తుల్ని ఎంచుకోవడం మంచిది. ప్రస్తుతం ఇవి స్ప్రే రూపంలో కూడా లభిస్తున్నాయి.

*. ఈ కాలంలో కంటి మేకప్ విషయంలోనూ ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలి. కాటుకకు బదులు వాటర్‌ప్రూఫ్ లిక్విడ్ లైనర్, మ్యాట్ తరహా ఐషాడో ప్రైమర్.. వంటివి ఎంచుకుంటే వేడికి కరిగిపోకుండా జాగ్రత్త పడచ్చు.

*.మేకప్ వేసుకున్నా వేసుకోకపోయినా ఈ కాలంలో సన్‌స్క్రీన్ మాత్రం తప్పనిసరి. అయితే మేకప్ వేసుకునే వారు దీన్ని అప్లై చేసుకోవాలనుకుంటే స్ప్రే తరహాది ఎంచుకోవడం మంచిది. ఈ క్రమంలో మేకప్ పూర్తయ్యాక సన్‌స్క్రీన్‌ను స్ప్రే చేసుకోవాలి. * వేసవిలో టి-జోన్ (నుదురు, ముక్కును కలిపే ప్రాంతం) ఎక్కువ జిడ్డుగా కనిపిస్తుంటుంది. కాబట్టి మేకప్ పూర్తయ్యాక ఈ భాగంలో మరోసారి పౌడర్‌తో టచప్ ఇవ్వడం మర్చిపోవద్దు. * ఈ కాలంలో షిమ్మర్ (మెరుపు ఆధారిత) మేకప్ ఉత్పత్తులకు దూరంగా ఉంటేనే సహజసిద్ధమైన లుక్‌ని సొంతం చేసుకోవచ్చు. * ఇక మేకప్ పూర్తయ్యాక సెట్టింగ్ స్ప్రేను ఉపయోగిస్తే.. మేకప్ ఎక్కువ సమయం నిలిచి ఉండడంతో పాటు తాజా లుక్ మీ సొంతమవుతుంది.

# వారు గుర్తుపెట్టుకోవడం కొంచెం కష్టం

**పెళ్లి, పుట్టినరోజుల్ని మరచిపోని మగవాళుట్లు ఉంటారా? మనం మాత్రం సమయంతో సహా అన్నీ గుర్తు పెట్టుకుంటాం. అయితే వాళ్లు అలా కావాలని చేయరట..** దానికి హార్మోన్లే కారణమంటున్నారు నిపుణులు.



◆ మన మెదడులో జ్ఞాపకాలన్నీ నిక్షిప్తం చేసే హిప్పోకాంపస్ అనే భాగం ఎప్పుడూ చురుకుగా ఉంటుంది. ముఖ్యంగా భావోద్వేగాలకు సంబంధించినవన్నీ మనకు బాగా గుర్తుంటాయట. అందులో తేదీలు, మొదటి బహుమతి, మొదటిసారి కలిసిన స్థలం వంటివన్నీ ఉంటాయన్నమాట. అబ్బాయిల విషయానికొస్తే.. వాళ్లలో హిప్పోకాంపస్ పనితీరు ఈ విషయంలో కాస్త తక్కువ. అందుకే వాళ్లకు ఇవేవీ గుర్తుండవు.

◆ పైగా అమ్మాయిల్లో ఈస్ట్రోజన్ స్థాయులు ఎక్కువగా ఉంటాయి. ఇవి భావోద్వేగాలు, బంధాలకు సంబంధించిన విషయాల్ని గుర్తుపెట్టుకునేందుకూ సహకరిస్తాయి.

◆ సైకాలజీ పరంగా చెప్పాలంటే అమ్మాయిలు ఏకకాలంలో ఎక్కువ పనులు చేయగలరు. వాటిని గుర్తుపెట్టుకోగలరు కూడా. కానీ అబ్బాయిలకు ఒకే పని మీద ధ్యాస ఉంటుందట. అందుకే వాళ్లు ఇలాంటి విషయాల్ని ఎక్కువగా గుర్తు పెట్టుకోలేదు.

# హ్యాండిచ్చేది ఎవరు?

## అసలు వస్తారా.. లేదా?

### ఐపిఎల్ ఫ్రాంచైజీల మైండ్ బ్లాక్



**న్యూఢిల్లీ:** అర్థంతరంగా వాయిదా తర్వాత ఐపీఎల్-2025 సీజన్ 18 టోర్నమెంట్ తిరిగి మరో 36 గంటల్లో ట్రాక్‌లోకి వస్తోంది. కానీ తదుపరి పరిణామాలతో ఫ్రాంచైజీలకు సవాళ్లు కూడా పెరిగాయి. ఐపీఎల్‌ను వారం పాటు నిలిపివేయడం వల్ల దాదాపు అందరు విదేశీ ఆటగాళ్ళు తమతమ దేశాలకు వెళ్లిపోయారు. కొంత మంది ఆటగాళ్ళు మాత్రం భారత్‌లోనే ఉన్నారు.భారత్‌వర్సెస్ పాకిస్తాన్ మధ్య ఉద్రిక్తత ప్రస్తుతానికి తగ్గింది. దీంతో ఐపీఎల్ తిరిగి ఈ నెల 17 నుండి స్టాట్ కానుంది. తమ స్వస్థలాలకు వెళ్లిన విదేశీ ప్లేయర్లలో కొందరు తిరిగి వస్తున్నారు. కొందరు తిరిగి రావడం లేదు. మరికొందరు ప్లేఆఫ్స్‌లో ఆడేందుకు సుముఖత కనపరచడం లేదు.ఈ నేపథ్యంలో ఏం చేయడానికి ఫ్రాంచైజీలకు తోచడం లేదు. ప్రధానంగా ఆస్ట్రేలియా వచ్చే నెలలో ప్రపంచ టెస్ట్ ఛాంపియన్‌షిప్ ఫైనల్ ఆడాల్సి ఉంది. దీని కారణంగా మిచెల్ స్టార్క్ (ఢిల్లీ), జోష్ హాజిల్‌వుడ్ (బెంగళూరు) తిరిగి రావడం లేదు. కానీ, కెప్టెన్ పాట్ కమ్మిన్స్, ట్రావిస్ హెడ్ ఇద్దరూ సన్ రైజర్స్ హైదరాబాద్‌లో చేరుతున్నారు. జోష్ ఇంగ్లిస్, మార్కస్ స్టోయినిస్, ఆరోన్ హార్డీ విషయంలో పరిస్థితి స్పష్టంగా లేదు. జేవియర్ బార్ట్‌లెట్, మిచ్ ఓవెన్ రానున్నారు. టిమ్ డేవిడ్ (బెంగళూరు) కూడా తిరిగి వస్తాడని భావిస్తున్నారు. ఇక ఐపీఎల్ ప్లేఆఫ్ మ్యాచ్ లు 29 నుంచి మొదలవుతుండగా, అదే రోజు నుండి ఇంగ్లాండ్- వెస్టిండీస్ మధ్య వన్డే సిరీస్ ప్రారంభం కానుంది. జోస్ బట్లర్ (గుజరాత్), జాకబ్ బెథెల్ (బెంగుళూరు), విల్ జాక్స్ (ముంబై) భారత్‌కు తిరిగి వస్తున్నారు. కానీ, ప్లేఆఫ్‌లకు ముందు వన్డే సిరీస్ కోసం తిరిగి రానున్నారు. లియామ్ లివింగ్‌స్టోన్ (బెంగుళూరు) జట్టులో చేరినా, అదే టీమ్‌లో ఉన్న ఫిల్ సాల్ట్ రాకపై స్పష్టత లేదు. కాగా వరల్డ్ టెస్ట్ ఛాంపియన్‌షిప్ ఫైనల్‌లో ఉన్న దక్షిణాఫ్రికా నుంచి ఐపీఎల్‌లో ఆడుతున్న 8 మందిని 25 లోగా తిరిగి రావాలని కోరారు.కగిసోరబాడ (గుజరాత్)ఇప్పటికే అహ్మదా బాద్‌లో ఉన్నాడు. మార్కో జాన్సెన్ (పంజాబ్), లుంగి న్గిడి (బెంగు ళూరు) వారి వారి జట్లకు తిరిగి వస్తున్నప్పటికీ, వారు ప్లేఆఫ్‌లు ఆడతారో లేదో తెలియదు. ఐడెన్ మార్క్రామ్ (లక్నో), ర్యాన్ రికెల్టన్, కార్బిన్ బాష్ (ముంబై), వియాన్ ముల్డర్ (హైదరాబాద్), ట్రిస్టన్ స్టబ్స్ (ఢిల్లీ క్యాపిటల్) విషయంలో గందరగోళం ఏర్పడింది. క్వింటన్ డి కాక్ (కోల్‌కతా నైట్ రైడర్స్) తిరిగి వస్తున్నప్పటికీ, డేవిడ్ మిల్లర్, మాథ్యూ బ్రీట్జ్కే (లక్నో) అనుమానమే. వెస్టిండీస్‌కు సంబంధించి ఇంగ్లాండ్‌తో వన్డే సిరీస్ ఆడాలి. రొమారియో షెపర్డ్ తిరిగి ఆర్‌సీబీకి వచ్చినా ప్లేఆఫ్‌లకు స్పష్టత లేదు. వీరితో పాటు, జట్టులో ఎంపికైన షర్ఫాన్ రూథర్‌ఫోర్డ్ (గుజరాత్), షమర్ జోసెఫ్ (లక్నో) కూడా జట్టులో చేరవచ్చు. శ్రీలంకకు చెందిన మహీష్ తీక్షణ (రాజస్థాన్) గాయంతో ఆడటం కష్టం.

## సూపర్-500 బ్యాడ్మింటన్‌లో..
# ప్రిక్వార్టర్ ఫైనల్లోకి గాయత్రి-ట్రెసా



**న్యూఢిల్లీ:** సూపర్-500 బ్యాడ్మింటన్ టోర్నమెంట్ మహిళల డబుల్స్‌లో భారత్‌కు చెందిన పుల్లెల గాయత్రి-ట్రెసా జాలీ జోడీ ప్రిక్వార్టర్ ఫైనల్లోకి ప్రవేశించింది. అయితే రష్మీ-సానియా సికిందర్, సెల్వం కవిప్రియ-సిమ్రమన్ సింఘి జంటలు తొలి రౌండ్‌లో నిష్క్రమించాయి. గాయత్రి-ట్రెసా ద్వయం 21-15, 21-13తో మలేషియా జంట జిన్‌యె-కార్మెన్ టింగ్‌ను ఓడించింది. అలాగే రష్మీ-సానియా 11-21, 5-21తో మలేషియాకు చెందిన టాన్ పియర్లీ-థీనా చేతిలో ఓటిపోయింది. ఇక కవిప్రియ-స్మిన్ 17-21, 17-21తో థాయ్‌లాండ్‌కు చెందిన బెన్ యాపా-నుంతాకర్న్ చేతిలో పరాజయం పాలయింది. పురుషుల డబుల్స్ తొలి రౌండ్‌లో భారత్ జంట పృథ్వీ కృష్ణమూర్తి రాయ్-సాయి ప్రతీక్ 20-22, 21-17, 18-21తో మలేషియాకు చెందిన ఆరిఫ్ జునైది-రాయ్ కింగ్ జోడీ చేతిలో ఓటమిపాలైంది. కాగా మహిళల సింగిల్స్ విభాగంలో భారత్ క్రీడాకారిణులకు మిశ్రమ ఫలితాలు ఎదురయ్యాయి. ఉన్నతి హుడా, ఆకర్షి కశ్యప్, మాళవిక బన్సోత్ ప్రిక్వార్టర్ ఫైనల్లోకి అడుగుపెట్టగా, రక్షిత శ్రీ, అనుపమ తొలి రౌండ్‌లో ఓడిపోయారు. ఉన్నతి 21-14, 18-21, 23-21తో థాయ్‌లాండ్‌కు చెందిన థమోన్‌వన్‌పై, ఆకర్షి 21-16, 20-22, 22-20తో జపాన్‌కు చెందిన కవోరు నుగియామపై, మళవిక 21-12, 13-21, 21-17తో తుర్కియేకు చెందిన నెస్లిహాన్ అరిన్‌పై విజయం సాధించారు. ఇక రక్షిత శ్రీ 18-21, 7-21తో ఇండోనేషియాకు చెందిన యో జియా మిన్ చేతిలో, అనుపమ 11-21, 9-21తో థాయ్‌లాండ్‌కు చెందిన ఇంతనోన్ రచనోక్ చేతిలో ఓటమి చవిచూశారు.



## ఖేలో ఇండియా యూత్ గేమ్స్‌లో..
# తెలంగాణ ప్లేయర్ల హవా

### రిశిత, నిశికకు రెండు స్వర్ణాలు

**న్యూఢిల్లీ:** ప్రతిష్టాత్మక ఖేలో ఇండియా యూత్ గేమ్స్‌లో తెలంగాణ ప్లేయర్ల హవా దిగ్విజయంగా కొనసాగుతున్నది. బీహార్‌లోని గయలో జరుగుతున్న వేర్వేరు ఈవెంట్లలో మన రాష్ట్ర ప్లేయర్లు సత్తాచాటారు. మహిళల సింగిల్స్ ఫైనల్లో రిశితారెడ్డి 6-1, 2-6, 6-3తో ఐశ్వర్య జాదవ్ (మహారాష్ట్ర)పై విజయంతో పసిడి దక్కించుకుంది. డబుల్స్ తుది పోరులో రిశిత, లక్ష్మి ౹ సిరితో కలిసి రజతం కైవసం చేసుకుంది. ఈ మధ్య నిలకడగా రాణిస్తున్న రిశిత ప్రస్తుతం జూనియర్ ఐటీఎఫ్ విభాగంలో తెలంగాణలో నంబర్‌వన్ ప్లేయర్‌గా కొనసాగుతున్నది. దేశ వ్యాప్త ర్యాంకింగ్స్‌లో ప్రస్తుతం 3వ ర్యాంక్‌లో ఉన్న రిశిత..అంతర్జాతీయంగా 177వ ర్యాంక్‌లో ఉంది. అలాగు మహిళల జిమ్నాస్టిక్స్‌లో నిశిక అగర్వాల్ స్వర్ణం సహా రెండు కాంస్య పతకాలతో అదరగొట్టింది. టెన్నిస్‌లో బసిరెడ్డి రిశితారెడ్డి స్వర్ణం, రజతం ఖాతాలో వేసుకోగా, లక్ష్మి ౹ సిరికి కాంస్యం దక్కింది. మహిళల ఫెన్సింగ్‌లో హురెన్ అదీబా కాంస్యం సొంతం చేసుకుంది. జిమ్నాస్టిక్స్ వాల్టింగ్ టేబుల్ ఈవెంట్‌లో నిశిక 12.33 పాయింట్లతో పసిడి పతకంతో మెరిసింది. అద్భుతమైన ప్రదర్శన కనబరుస్తూ అగ్రస్థానంలో నిలిచింది. ఇదే విభాగంలో అనౌష్క పాటిల్ (12.10), సారా రవూల్ (11.70) వరుసగా రజత, కాంస్య పతకాలు దక్కించుకున్నారు. అదే జోరు కొనసాగిస్తూ అన్‌ఈవెన్ బార్స్‌లో నిశిక 9.700 స్కోరుతో కాంస్యం ఖాతాలో వేసుకోగా, బాలెన్సింగ్ బీమ్‌లో మరో కాంస్యం లభించింది.



## థాయ్‌లాండ్ ఓపెన్ వరల్డ్ టోర్నీలో..
# తెలంగాణ ప్లేయర్ తరుణ్ సంచలనం

**న్యూఢిల్లీ:** థాయ్‌లాండ్ ఓపెన్ వరల్డ్ టూర్ సూపర్-500 బ్యాడ్మింటన్ టోర్నీలో భారత్‌కు ప్రాతినిధ్యం వహిస్తున్న తెలంగాణ ప్లేయర్ మన్నేపల్లి తరుణ్ సంచలనం సృష్టించాడు. క్వాలిఫయర్ హోదాలో మెయిన్ డ్రాలో అడుగు పెట్టిన తరుణ్ తొలి రౌండ్‌లోనే ప్రపంచ 45వ ర్యాంకర్, మలేషియాకు చెందిన జస్టిన్ హోపై గెలుపొంది



ప్రిక్వార్టర్ ఫైనల్లోకి అడుగుపెట్టాడు. 48 నిముషాల పాటు జరిగిన ఈ మ్యాచ్‌లో వరల్డ్ 53వ ర్యాంకర్ తరుణ్ 21-16, 21-19తో హో ఆట కట్టించాడు. క్వాలిఫయింగ్ ఫైనల్ రౌండ్‌లో ప్రపంచ మాజీ నంబర్ వన్, భారత్‌కు చెందిన కిడాంబి శ్రీకాంత్‌ను బోల్తా కొట్టించిన తరుణ్ అదే జోరును మెయిన్ డ్రాలోనూ కొనసాగించాడు. తొలి గేమ్‌లో ఒక దశలో 8-11తో వెనుకబడిన అతడు ఆ తర్వాత ఒక్కసారిగా చెలరేగి వరుసగా 7 పాయింట్లు గెలిచి 15-11తో ఆధిక్యంలోకి వెళ్లాడు. అదే దూకుడుతో తొలి గేమ్‌ను దక్కించుకున్నాడు. వరుసగా 3 పాయింట్లు నెగ్గి రెండో గేమ్‌ను ఆరంభించాడు. ఒక దశలో హో 15-16 ఆధిక్యాన్ని ఒక పాయింట్‌కు తగ్గించాడు. ఇదే సమయంలో 2 పాయింట్లు గెలిచి 18-15తో ముందంజ వేసిన తరుణ్ మ్యాచ్‌ను సొంతం చేసుకున్నాడు. కాగా పురుషుల సింగిల్స్ మెయిన్ డ్రాలో నేరుగా పోటీపడ్డ భారత్ ప్లేయర్లు లక్ష్యసేన్, ప్రియాన్షు రజావత్ తొలి రౌండ్‌ను దాటలేకపోయారు. లక్ష్యసేన్ 18-21, 21-9. 17-21తో ఇంగ్లండ్‌కు చెందిన ఎన్‌హాట్ నుగుయెన్ చేతిలో, ప్రియాన్షు 13-21, 21-17, 16-21తో ఇండోనేషియా ప్లేయర్ అల్వీ ఫర్హాన్ చేతిలో పోరాడి ఓటమి చెందారు.

## ఆసియా కప్ హాకీ టోర్నమెంట్‌లో..
# పాకిస్థాన్‌కు నో ఛాన్స్!

### దానిస్థానంలో మలేసియా

**న్యూఢిల్లీ:** దాయాది దేశాల మధ్య నెలకొన్న ఉద్రిక్తతలతో ఆ దేశంతో క్రమంగా సంబంధాలు తెంపుకుంటున్న భారత్ క్రీడల్లోనూ అదే వైఖరిని కొనసాగిస్తోంది. ఇప్పటికే ఇరు దేశాల మధ్య క్రికెట్ సంబంధాలు దెబ్బతినగా, ఈ ఏడాది ఆగస్టు నుంచి బీహార్ (రాజ్‌గిర్) వేదికగా జరగాల్సి ఉన్న పురుషుల ఆసియా కప్ హాకీలో పాక్ పాల్గొనడంపై సందిగ్ధత నెలకొంది. భారత్‌లో జరిగే ఈ హాకీ టోర్నమెంట్ ఆగస్టు 27 నుండి సెప్టెంబర్ 07 వరకూ 12వ ఎడిషన్‌గా జరగనుంది. ఈ టోర్నీలో ఆతిథ్య భారత్‌తో పాటు జపాన్, కొరియా, చైనా, మలేషియా, ఒమన్, చైనీస్ తైపీ, పాకిస్థాన్ పాల్గొనాల్సి ఉంది. వచ్చే ఏడాది నెదర్లాండ్స్, బెల్జియంలో జరిగే హాకీ ప్రపంచకప్‌నకు ఆసియా కప్ క్వాలిఫయింగ్ టోర్నీ కావడం గమనార్హం. ఈ నేపథ్యంలో పాక్‌ను ఆసియా కప్ ఆడేందుకు అనుమతిస్తారా? లేదా? అన్న దానిపై అనిశ్చితి నెలకొంది. ప్రస్తు పరిస్థితుల్లో పాకిస్థాన్ హాకీ జట్టును కేంద్ర ప్రభుత్వం అనుమతించే అవకాశాలు లేవు. దీనిపై హాకీ ఇండియా కేంద్రాన్ని సలహా కోరగా, అక్కడ నుండి ఎటువంటి స్పందన రాలేదు. భారత్‌లో జరిగే ఈ టోర్నీ కోసం పాకిస్థాన్‌ను అనుమతించకపోవడం గతంలోనూ జరిగింది. 2016లో పఠాన్‌కోట్‌లో భారత్ ఎయిర్‌బేస్‌పై ఉగ్రదాడి జరగడంతో ఆ ఏడాది జరిగిన జూనియర్ ప్రపంచ కప్ హాకీలో పాక్‌కు అనుమతి లభించ లేదు. ఆసియా టోర్నీలో పాక్ స్థానంలో మలేషియాను ఆడించే అవకాశం ఉంది. ఈ టోర్నీలో ఐదుసార్లు విజేత అయిన దక్షిణ కొరియా డిఫెండింగ్ ఛాంపియన్ హోదాతో బరిలోకి దిగుతుంది. కొరియా తర్వాత దాయాది దేశాలు చెరో నాలుగుసార్లు ఆసియా కప్‌ను గెలిచాయి.



# యుఎస్ వస్తువులపై జీరో టారిఫ్‌కు ఇండియా ఓకే!: ట్రంప్

**న్యూఢిల్లీ, మే 15:** అమెరికాతో కొత్త వాణిజ్య ఒప్పం దాన్ని కుదుర్చుకునే ప్రయత్నాల్లో భాగంగా అమెరికా వస్తువులపై సుంకాలను సున్నాకి తగ్గించడానికి భారతదేశం ముందు కొచ్చిందని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రకటించారు. అయితే, దీనిపై భారత ప్రభుత్వం ఇంకా ఎలాంటి ప్రకటన చేయ లేదు. ట్రంప్ తన మిడ్‌ఈస్ట్ పర్యటనలో ఖతార్‌లోని దోహాలో జరిగిన వ్యాపార రౌండ్ టేబుల్ సమావేశంలో ఈ వ్యాఖ్యలు చేశారు. మొదట ఆపిల్ తన ఐఫోన్ కోసం తయారీ ప్లాంట్లను ఎక్కడ నిర్మించాలనే ప్రణాళికలను చర్చించారు. కాగా కొన్ని వారాల క్రితం అమెరికా అధ్యక్షుడు ట్రంప్, ఇండియా నుండి దిగుమతి చేసుకునే అన్ని వస్తువులపై 26 శాతం పరస్పర సుంకాన్ని ప్రకటించారు. ఉక్కు, అల్యూమినియంపై అమెరికా సుంకాలకు



ప్రతిస్పందనగా కొన్ని అమెరికన్ ఉత్పత్తులపై ప్రతీకార దిగుమతి సుంకాన్ని విధించాలని భారత ప్రభుత్వం ప్రతిపాదించింది. అయితే ఈ చర్య రెండు దేశాల మధ్య వాణిజ్య ఒప్పందం కోసం జరుగుతున్న చర్చలపై నీలినీడలు పడే అవకాశం ఉందని గ్లోబల్ ట్రేడ్ రీసెర్చ్ ఇనిషియే టివ్ భావిస్తోంది. ఈ విషయంపై అమెరికా భారత్‌తో సంప్రదింపులు జరిపినా లేదా సుంకాలను ఉపసంహరించుకున్నా ఒక తీర్మానం రావచ్చుని గ్లోబల్ ట్రేడ్ రీసెర్చ్ ఇనిషియేటివ్ తెలిపింది. లేకపోతే, ఇండియా ప్రతీకార దిగుమతి సుంకాలు జూన్ ప్రారంభంలో అమల్లోకి రావచ్చు. ఇది అమెరికా ఎగుమతిదారులపై ప్రభావం చూపే అవకాశం ఉంది.

# భారీ లాభాల్లో స్టాక్ సూచీలు

**ముంబై, మే 15:** దేశీయ స్టాక్‌మార్కెట్ సూచీలు భారీ లాభాల్లో ముగిశాయి. అంతర్జాతీయ మార్కెట్ల నుంచి మిశ్రమ సంకేతాల నేప థ్యంలో ఉదయం నష్టాల్లో ట్రేడయిన సూచీలు.. మధ్యాహ్నం తర్వాత ఒక్కసారి గా దూసుకెళ్లాయి. అమెరికా భారత్ మధ్య ట్రేడ్ డీల్‌పై డొనాల్డ్ ట్రంప్ చేసిన వ్యాఖ్యలు పాజిటివ్ సెంటిమెంట్‌కు కారణమయ్యాయి. మిడ్‌క్యాప్, స్మాల్ క్యాప్ సూచీలు స్వల్పంగా లాభపడ్డాయి. ఈ క్రమంలో సెన్సెక్స్ 85వేలు దాటగా, నిఫ్టీ 25వేల మార్కు అందుకుంది. అంతర్జాతీయ మార్కెట్ల నుంచి సంకేతాలతో సెన్సెక్స్ ఉదయం 81,354.43 పాయింట్ల వద్ద స్వల్ప లాభాల్లో ప్రారంభమైంది. కాసేపటికే నష్టాల్లోకి జారుకుంది. ఇంట్రాడేలో 82,718.14 పాయింట్లవద్ద గరిష్ఠాన్ని తాకింది. చివరికి 1200 పాయింట్ల లాభంతో 82,530.74 వద్ద స్థిరపడిం ది. నిఫ్టీ 394 పాయింట్లు లాభంతో 25061 వద్ద ముగిసింది. డాలరుతో రూపాయి మారకం విలువ 85.52గా ఉంది. ఇండస్ ఇండ్ బ్యాంక్ మినహా అన్ని షేర్లూ లాభాల్లో ముగిశాయి. టాటా మోటార్స్, హెచ్‌సీఎల్ టెక్నాలజీస్, అదానీ పోర్ట్స్, ఎటర్నల్, మారుతీ సుజుకీ షేర్లు ప్రధానంగా లాభపడ్డాయి. అంతర్జాతీయ మార్కెట్‌లో బ్రెంట్ క్రూడ్ బ్యారెల్ 63 డాలర్ల వద్ద ట్రేడవగా, బంగారం ఔన్సు 3177 డాలర్ల వద్ద కొనసాగింది.

## బ్యాంకు నామినీ వివరాల్లో ఇ-మెయిల్, ఫోన్ నంబర్!

**ముంబై, మే 15:** బ్యాంకు డిపాజిటర్ల ప్రయోజనాలను కాపా డేందుకు మరో కీలక నిర్ణయం తీసుకునేందుకు రిజర్వ్‌బ్యాంక్ ఆఫ్ ఇండియా సిద్ధమవు తోంది. నామినీ ఫారాల్లో నామినీల పేర్లతో పాటు ఇమెయిల్, వారి ఫోన్ నంబర్ వంటి వివరాలనూ జోడించాలని భావి స్తోంది. దీనిపై బ్యాంకులు, ప్రభుత్వం నుంచి అభిప్రాయా లను కోరుతోంది. అన్‌క్లెయిమ్డ్ డిపాజిట్ల సంఖ్యను తగ్గించే ఉద్దేశంతో ఆ దిశగా అడుగులు వేస్తున్నట్లు సంబంధిత వర్గాలు పేర్కొన్నాయి. బ్యాంకు ఖాతా దారులు ఒక్కో ఖాతాకు నలుగురిని నామినీలుగా నియమించుకునే అవకాశం కల్పించే బ్యాంకింగ్ చట్టాల సవరణ బిల్లు 2024కు ఇటీవల పార్లమెంట్ ఆమోదం తెలిపింది. దీని ప్రకారం నగదు డిపాజిట్లు, ఫిక్స్‌డ్ డిపాజిట్ల సమయంలో నామినేషన్ వివరాలను తెలియ జేయాల్సి ఉంటుంది. ఇలా నామినీ వివరాల సేకరణ సమయంలో వారి ఫోన్ నంబర్, ఇమెయిల్ వివరాలు కూడా సేకరిం చాలని ఆర్‌బీఐభావిస్తోంది. ఇందుకోసం బ్యాంకింగ్ కంపెనీస్ (నామినేషన్) రూల్స్, 1985ను అప్‌డేట్ చేయాల్సి ఉంటుంది. ఆర్థికరంగంలో ముఖ్యం గా బ్యాంకుల్లో అన్‌క్లెయిమ్డ్ డిపాజిట్లను తగ్గించే ఉద్దేశంతో ఆర్‌బీఐ ఆ దిశగా వివరాలు సేకరించాలని భావిస్తోందని ఈ వ్యవహారంతో సంబంధం ఉన్న ఓ వ్యక్తి ఎకనమిక్ టైమ్స్‌కు వెల్లడించారు. నామినీ చిరునామా, అకౌంట్ హోల్డర్ వివరాలు మారినా నామినీలవివరాలు సేకరించడం ద్వారా సమాచారం చేరవేయడం సాధ్యమవు తుందని తెలిపారు.

# వాణిజ్యం

## ట్రంప్‌తో ముఖేష్ అంబానీ భేటీ

**దోహా, మే 15:** అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌తో ఆసియా అపర కుబేరుడు, రిలయన్స్ ఇండస్ట్రీస్ అధినేత ముకేశ్ అంబానీ భేటీ అయ్యారు. అరబ్ దేశాల పర్యటనలో ఉన్న ట్రంప్.. ఖతార్ చేరుకున్నారు. అగ్రరాజ్యాధినేత కోసం ఎమిర్ ఆఫ్ ఖతార్ దోహాలో ప్రభుత్వ విందు ఏర్పాటుచేశారు. ఈ విందుకు ముకేశ్ అంబానీ కూడా హాజరయ్యారు. ఈసందర్భంగా ట్రంప్‌తో ఆయన సమావేశమయ్యారు. విందుకు హాజరైన అంబానీని ట్రంప్, ఖతార్ ఎమిర్ సాదరంగా ఆహ్వానించారు. ఇక, రెండోసారి అధ్యక్ష బాధ్యతలు స్వీకరించిన అనంతరం ట్రంప్‌ను అంబానీ కలవడం ఇది రెండోసారి. ఈ ఏడాది జనవరిలో ట్రంప్ అధ్యక్ష బాధ్యతలు చేపట్టిన సమయంలో 100 మందికి ఇచ్చిన ప్రత్యేకవిందులో నీతాముకేశ్ అంబానీ పాల్గొన్న సంగతి తెలిసిందే. కాగా అమెరికా అధ్యక్షుడి నిర్ణయాలతో రిలయన్స్ వ్యాపారాలకు కనెక్షన్ ఉంది. గతేడాది వెనెజువెలా నుంచి ముడి చమురు దిగుమతిని పునః ప్రారంభించడానికి



అమెరికా నుంచి రిలయన్స్ మినహాయింపులు పొందింది. అయితే వెనెజువెలా చమురు కొనుగోలు చేస్తున్న దేశాలపై 25 టారిఫ్‌ను ట్రంప్ విధించడంతో ఆదిగుమతి ఆగిపోయింది. రష్యా నుంచి ముడిచమురును రిలయన్స్ దిగుమతి చేసుకొని, పెట్రోలు వంటి ఇంధనాలు తయారు చేసివాటిని అమెరికాకు విక్రయిస్తోంది. గూగుల్, మెటా వంటి అమెరికా దిగ్గజాలకు రిలయన్స్ జియోలో వాటాలున్నాయి. ఖతార్‌తోనూ రిలయన్స్‌కు వ్యాపార సంబంధాలున్నాయి. ఈ పరిణామాల నేపథ్యంలో ట్రంప్అంబానీ భేటీ ప్రాధాన్యం సంతరించుకుంది. ఈ విందుకు టెస్లా అధినేత ఎలాన్ మస్క్ కూడా హాజరయ్యారు. అయితే, ఆయన 30 నిమిషాలు ఆలస్యంగా వచ్చినట్లు తెలుస్తోంది. ఇక, న్యూస్‌మ్యాక్స్ వ్యవస్థాపకుడు క్రిస్ రూడీ, బ్లాక్‌స్టోన్ సీఈఓ స్టీఫెన్ తదితర వ్యాపార ప్రముఖులు ఈ విందులో పాల్గొన్నారు.




Printed and Published by GireeshSanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *DamerlaSai Baba, *responsible for selection of news under the PRB Act. Regd.: No.HSD/337/21-22 Air Surcharge: Delhi : 40 Ps.